# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 242, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -31 - డిసెంబర్ - 2024

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## పూజారులకు నెలకు రూ.18 వేల జీతం..
## ఎన్నికల హామీ ప్రకటించిన అరవింద్ కేజ్రీవాల్



గురుద్వారాల గ్రంథిలకు కూడా నెలకు రూ.18,000 వేతనం

పూజారులు నిస్వార్థంగా సమాజానికి సేవ చేస్తున్నారు వారి ఆర్థిక శ్రేయస్సును ఎవరూ పట్టించుకోవడం లేదు

## విషాదం మిగిల్చిన విమాన ప్రమాదాలు..
## గాల్లో కలిసిన 400 మంది ప్రాణాలు..!




నేషనల్ డెస్క్: 2024 ముగింపు దశకు చేరింది. 2025 ఏడాదికి స్వాగతం పలికేందుకు యావత్తు ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. కొత్త ఆశలతో నూతన ఏడాదిని ఆహ్వానించేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. అదే సమయంలో ఈ ఏడాది మిగిల్చిన చేదు జ్ఞపకాలను కూడా నెమరువేసుకుంటున్నారు. ముఖ్యంగా 2024 ఏడాది ఎన్నో విషాదాలను మిగిల్చింది. అత్యాచార ఘటనలు, రోడ్డుప్రమాదాలు, మిగతా 2లో..

## సీఎం ఆదిత్యనాథ్ నివాసం కింద శివలింగం ఉంది



కొన్ని రోజుల కిందట సంభాల్‌లో మొఘల్ కాలం నాటి మసీదు సర్వే నేపథ్యంలో అల్లర్లు

అమాయకుల ఇళ్లను బుల్డోజర్లతో అక్రమంగా కూల్చివేస్తున్నారని ఆరోన

లక్నో: ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ అధికార నివాసం కింద శివలింగం ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ కూడా తవ్వకాలు జరుపాలని ఆయన డిమాండ్ చేశారు. కొన్ని రోజుల కిందట సంభాల్‌లో మొఘల్ మిగతా 2లో..

# 'తెలుగుతల్లికి జలహారతి'...
## భారీ ప్రాజెక్టు పేరు ప్రకటించిన సీఎం చంద్రబాబు

ఏపీ ప్రభుత్వం భారీ ఎత్తున తీసుకువస్తున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు

ఏపీకి గేమ్ చేంజర్ అవుతుందన్న చంద్రబాబు

నదుల అనుసంధానంతో ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తామని వెల్లడి



వివరాలు 2లో..



**అమరావతి,:** ఏపీ ప్రభుత్వం భారీ ఎత్తున తీసుకువస్తున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాజెక్టు పేరును ప్రకటించారు. 'తెలుగుతల్లికి జలహారతి' అని ప్రాజెక్టు పేరు వెల్లడించారు. ప్రాజెక్టు గురించి చెబుతూ, రాయలసీమకు నీళ్లు ఇవ్వగలిగితే రతనాల సీమ అవుతుందని అన్నారు. రాయలసీమ జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో తరచుగా కరవు బారినపడుతున్నాయని వివరించారు. పరీవాహక ప్రాంతాల్లోని రాష్ట్రాల నీటి వినియోగం కారణంగా... కృష్ణా నదిలో తగినంత నీటి లభ్యత ఉండడం లేదని వివరించారు. ఒక్క గోదావరి నదిలో మాత్రమే ఆశించిన మేర జలాలు అందుబాటులో ఉంటున్నాయని చంద్రబాబు తెలిపారు.

## తిరుమల దర్శనం... తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు చంద్రబాబు అంగీకారం



చంద్రబాబుతో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సమావేశం

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై చర్చ

వారానికి నాలుగు సిఫార్సు లేఖలకు ఏపీ సీఎం అంగీకారం

**అమరావతి,:** తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబుతో తిరుమల తిరుపతి దేవస్థానంచైర్మన్ (టీటీడీ) బీఆర్ నాయుడు సమావేశమయ్యారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులను కూడా మిగతా 2లో..

## గోటితో పోయే దాన్ని గోడ్డలి వరకు తెచ్చారు...
### బన్నీ అరెస్ట్ వివాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



మంగళగిరిలో మీడియాతో మాట్లాడిన జనసేనాని

బన్నీ విషయంలో తెర ముందు, వెనుక ఏం జరిగిందో తనకు తెలియదన్న పవన్

అల్లు అర్జున్ తరఫున బాధిత కుటుంబం వద్దకు ముందే వెళ్లి ఉండాల్సిందని వ్యాఖ్య

ఇలాంటి ఘటనల్లో పోలీసులను తప్పుపట్టలేనన్న డిప్యూటీ సీఎం

**అమరావతి,:** ఈ నెల 4న 'పుష్ప2' ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన, నటుడు అల్లు అర్జున్ అరెస్ట్ వివాదంపై తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఈరోజు మంగళగిరిలో జనసేనాని మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గోటితో పోయే దాన్ని గోడ్డలి వరకు తెచ్చారని పవన్ పేర్కొన్నారు. "బన్నీ విషయంలో తెర ముందు, వెనుక మిగతా 2లో..

## రేవంత్ రెడ్డిని పవన్ కల్యాణ్ ప్రశంసించడంపై బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు



రేవంత్ రెడ్డిని పవన్ కల్యాణ్ ప్రశంసించడాన్ని తప్పుబట్టిన సంజయ్

ఎందులో గొప్పనో నాకైతే తెలియదని ఎద్దేవా

హామీలు అమలు చేయనందుకు గొప్పగా కనిపించాడేమోనని పవన్‌కు చురక

# మన్మోహన్ సింగ్..
## సైలెంట్ ఆర్కిటెక్ట్ ఆఫ్ మోడ్రన్ ఇండియా

- మన్మోహన్ సింగ్ గొప్పతనం, సామర్థ్యం, జ్ఞానాన్ని ముందుగా గుర్తించిన వ్యక్తి తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు
- గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదు
- మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలనే ప్రతిపాదనతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాం



హైదరాబాద్: మన్మోహన్ సింగ్ గొప్పతనం, సామర్థ్యం, జ్ఞానాన్ని ముందుగా గుర్తించిన వ్యక్తి తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదని చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. కేంద్రంలో ఓబీసీ శాఖను ఏర్పాటు చేయాలని మన్మోహన్ సింగ్‌ను కేసీఆర్ కోరారని గుర్తుచేశారు. అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అయింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సభ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'దివంగత మాజీ ప్రధాని మాన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి బీఆర్ఎస్ తరఫున పూర్తిగా మద్దతిస్తున్నాం. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలనే ప్రతిపాదనతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాం.

## కాసులకు కక్కుర్తిపడి ఆ ప్రచారం చేయకండి
## సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు సజ్జనార్ సూచన



- ప్రాణాలు తీస్తున్న బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయవద్దని సూచన
- అమాయకులు బెట్టింగ్‌లకు వ్యసనపరులుగా మారిపోతున్నారని ఆందోళన
- సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల మాటలు నమ్మి బెట్టింగ్ మాయలో పడవద్దని ప్రజలకు సూచన

**హైదరాబాద్, :** సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఓ సూచన చేశారు. డబ్బులకు కక్కుర్తిపడి ప్రాణాలు తీస్తున్న బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయద్దని సూచించారు. ఈ మేరకు ఓ వీడియోను తన ఖాతాలో ట్వీట్ చేస్తూ... ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. "సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లారా!! కాసులకి కక్కుర్తి పడి ఎంతోమంది ప్రాణాలను బలి తీసుకుంటున్న బెట్టింగ్ యాప్‌లను ప్రచారం చేయకండి. రాత్రికి రాత్రే కోటీశ్వరులు కావొచ్చని... మీరు సోషల్ మీడియాలో వదిలే ఇలాంటి వీడియోల వల్ల అమాయకులు ఆన్‌లైన్ బెట్టింగ్ మహమ్మారికి వ్యసనపరులు

## పేర్ని నాని భార్య జయసుధకు మరోసారి నోటీసులు



### గోడౌన్ నుంచి బియ్యం మాయం అయినట్టు గుర్తింపు

**అమరావతి,:** గోడౌన్ నుంచి రేషన్ బియ్యం మాయమైన వ్యవహారంలో మాజీ మంత్రి పేర్ని నాని అర్ధాంగి జయసుధకు మరోసారి నోటీసులు జారీ అయ్యాయి. తొలుత 185 మెట్రిక్ టన్నుల బియ్యం మాయం అయ్యాయంటూ రూ.1.68 కోట్ల జరిమానా విధించారు. ఆ తర్వాత మరిన్ని బస్తాల బియ్యం మాయమైనట్టు గుర్తించారు. మొత్తమ్మీద గోడౌన్ నుంచి 378 మెట్రిక్ టన్నుల బియ్యం మాయమైనట్టు తేల్చారు. ఈ క్రమంలో, పెరిగిన షార్టేజికి కూడా జరిమానా చెల్లించాలంటూ జయసుధకు కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ నోటీసులు జారీ చేశారు. అదనంగా మరో రూ.1.67 కోట్లు చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై గుంటూరులో అభిప్రాయ సేకరణ జరిపిన ఏకసభ్య కమిషన్



వివరాలు 2లో..

ఎస్సీ వర్గీకరణపై అభిప్రాయ సేకరణ

గుంటూరు కలెక్టరేట్ లో కార్యక్రమం

హాజరైన వివిధ సామాజిక వర్గాల నేతలు

అభిప్రాయాలు తెలిపిన పిల్లి మాణిక్యాలరావు, డొక్కా మాణిక్యవరప్రసాద్, మంద కృష్ణ

**అమరావతి,:** ఎస్సీ వర్గీకరణపై నియమించిన ఏకసభ్య కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా నేడు గుంటూరు కలెక్టరేట్ లో అభిప్రాయ సేకరణ జరిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన వివిధ సామాజిక వర్గాలకు చెందిన నేతలు రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతిపత్రాలు అందించారు. లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు మాట్లాడుతూ, గత పాలకులు కొన్ని కులాలను భుజాన వేసుకున్నారని, తద్వారా మిగిలిన కులాల వారికి రిజర్వేషన్ల ఫలాలను దూరం చేశారని విమర్శించారు. ఆయా కులాలకు ఎస్సీ వర్గీకరణ ద్వారా మేలు చేసేందుకు చంద్రబాబు ముందుకొచ్చారని తెలిపారు. రిజర్వేషన్ల ఫలాలు అందరికీ అందితేనే అంబేద్కర్ కల నిజమవుతుందని అన్నారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ స్పందిస్తూ... మాదిగలు రిజర్వేషన్ ఫలాలను తక్కువగా

# మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి...
# అసెంబ్లీలో రేవంత్ సర్కార్ తీర్మానం

- మద్దతు తెలిపిన విపక్ష బీఆర్ఎస్ పార్టీ
- దేశానికి ఎనలేని సేవలు అందించారంటూ కొనియాడిన సీఎం రేవంత్ రెడ్డి
- భారతరత్న అవార్డుకు పూర్తి అర్హులన్న మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, :** వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ ఇటీవల కన్నుమూసిన భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారత రత్న' ప్రకటించాలంటూ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది. ఈ తీర్మానానికి విపక్ష బీఆర్ఎస్ మద్దతు తెలిపింది. మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలియజేసేందుకు తెలంగాణ అసెంబ్లీ సోమవారం ప్రత్యేకంగా సమావేశమైంది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ఊపిరిలూదారని ప్రశంసించారు. 1991-96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధిబాట పట్టించారని కొనియాడారు. దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి

ఆయన చేసిన సేవలు గుర్తుండేలా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. సభ్యుల సూచన మేరకు అవసరమైతే మరో చోటకు మారుస్తామంటూ పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టం, ఆర్‌టిఐ చట్టం మన్మోహన్ సింగ్ ఘనత అని ప్రశంసించారు. అందరికి ఆధార్ మన్మోహన్ హయాంలోనే మొదలైందన్నారు.

## పూజారులకు నెలకు రూ.18 వేల జీతం..
## ఎన్నికల హామీ ప్రకటించిన అరవింద్ కేజ్రీవాల్

మొదటి పేజి తరువాయి

న్యూఢిల్లీ,: త్వరలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ తిరిగి విజయం సాధిస్తే దేవాలయాల పూజారులు, గురుద్వారాల గ్రంథి లకు నెలకు రూ.18 వేల వేత్తనాన్ని చెల్లిస్తామని ఆ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. ఈమేరకు సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన మరో ఎన్నికల హామీని ఆయన వెల్లడించారు. "పురోహితులు, గ్రంథిలు మన మతపరమైన ఆచారాలకు సంరక్షకులుగా కొనసాగుతున్నారు. సమాజానికి నిస్వార్థంగా సేవ చేస్తున్నారు. దురదృష్టవశాత్తు వారి ఆర్థిక శ్రేయస్సును ఎవరూ పట్టించుకోలేదు. అందుకే మేము మళ్లీ అధికారంలోకి వస్తే నెలనెలా రూ.18,000 జీతం చెల్లిస్తాం. ఈ పథకానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ రేపటి (మంగళవారం) నుంచి ప్రారంభమవుతుంది. హనుమాన్ ఆలయంలో నేనే స్వయంగా ఈ ప్రక్రియను ప్రారంభిస్తాను" అని కేజ్రీవాల్ తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి అడ్డంకులు సృష్టించవద్దని బీజేపీని తాను అభ్యర్థిస్తున్నానని, ఈ ప్రక్రియను అడ్డగిస్తే పాపం చేసినట్లే అవుతుందని కేజ్రీవాల్ హెచ్చరించారు. పూజారులు, గ్రంథిలు మన దేవుళ్లకు వారధిగా ఉంటున్నారని కొనియాడారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో ఆప్ పార్టీ వరుసగా ఎన్నికల హామీలను ప్రకటిస్తోంది. ముందుగా సీనియర్ సిటిజన్ల కోసం 'సంజీవని' పథకం, ఆ తర్వాత 'మహిళా సమ్మాన్ యోజన', తాజాగా అర్చకులకు నెలవారీ వేతన పథకాన్ని మాజీ ముఖ్యమంత్రి ప్రకటించారు. సంజీవని యోజన కింద 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఉచిత ఆరోగ్య సంరక్షణ ఉంటుంది. మహిళా సమ్మాన్ యోజన పథకం కింద మహిళలకు నెలకు రూ.2,100 ఆర్థిక సాయం అందజేస్తామని ఆప్ పార్టీ ప్రకటించింది.

## సీఎం ఆదిత్యనాథ్ నివాసం కింద శివలింగం ఉంది

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో అక్కడ కూడా తవ్వకాలు జరుపాలని ఆయన డిమాండ్ చేశారు. కొన్ని రోజుల కిందట సంభాల్‌లో మొఘల్ కాలం నాటి మసీదు సర్వే నేపథ్యంలో అల్లర్లు జరిగాయి. ఈ ఘర్షణలో పలువురు మరణించగా పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ సంఘటన తర్వాత సంభాల్‌లో పలు చోట్ల తవ్వకాలతోపాటు ఇళ్ల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కాగా, అఖిలేష్ యాదవ్ సోమవారం దీని గురించి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం తన వైఫల్యాలు కప్పిపుచ్చడానికి, ప్రజా సమస్యల నుంచి దృష్టిని మరల్చడానికి పలు ప్రాంతాల్లో తవ్వకాలు జరుపుతోందని ఆయన విమర్శించారు. అమాయకుల ఇళ్లను బుల్డోజర్లతో అక్రమంగా కూల్చివేస్తున్నారని ఆరోపించారు. 'సీఎం అధికార నివాసం కింద కూడా శివుడి రూపాన్ని సూచించే స్థూపాకార శివలింగం ఉందని మేం భావిస్తున్నాం. అక్కడ కూడా తవ్వకాలు జరుపాలి' అని అన్నారు. మరోవైపు అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యలను బీజేపీ ఖండించింది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం శివలింగం గురించి ఇలా మాట్లాడటం సిగ్గుచేటని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా విమర్శించారు.

## రేవంత్ రెడ్డిని పవన్ కల్యాణ్ ప్రశంసించడంపై
## బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

**హైదరాబాద్, :** సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్ట్ వ్యవహారంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశంసించడాన్ని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ తప్పుబట్టారు. పవన్ కల్యాణ్‌కు రేవంత్ రెడ్డిలో ఏం మంచి కనిపించిందోనని ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీని అమలు చేయనందుకు ఆయనకు నచ్చారేమోనని విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి గొప్ప నాయకుడని పవన్ కల్యాణ్ అన్నారని, దీనిపై మీరేం చెబుతారని ఓ మీడియా ప్రతినిధి... బండి సంజయ్‌ని ప్రశ్నించారు. మీడియా ప్రతినిధి ప్రశ్నపై బండి సంజయ్ స్పందించారు. రేవంత్ రెడ్డి ఎందుకు గొప్ప నాయకుడిగా కనిపించాడో పవన్ కల్యాణ్‌కు తెలియాలన్నారు. ఎందులో గొప్పనో, ఏ యాంగిల్ లో గొప్పనో తనకైతే తెలియదన్నారు. రైతు భరోసా, తులం బంగారం, 2 లక్షల ఉద్యోగాలు, రూ.4 వేల నిరుద్యోగ భృతి, రూ.4 వేల ఆసరా పెన్షన్ ఇస్తున్నామని చెవిలో చెబితే గొప్పవాడిగా కనిపించాడేమోనని ఎద్దేవా చేశారు.

## కాసులకు కక్కుర్తిపడి ఆ ప్రచారం చేయకండి
## సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు సజ్జనార్ సూచన

మొదటి పేజి తరువాయి


మీరు సోషల్ మీడియాలో వదిలే ఇలాంటి వీడియోల వల్ల అమాయకులు ఆన్‌లైన్ బెట్టింగ్ మహమ్మారికి వ్యసనపరులు అవుతున్నారు. బంగారు జీవితాలను ఛిద్రం చేసుకుంటున్నారు" అని ఎక్స్ వేదికగా సూచించారు. మీ స్వలాభం కోసం ప్రజాశ్రేయస్సును విస్మరించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సమాజ క్షేమం పట్టని మీ పెడధోరణులు క్షమించరానివన్నారు. కష్టపడకుండానే కాసులు పోగేసుకోవాలన్న ఆలోచన అనర్థదాయకమైనదని యువత గుర్తించాలన్నారు. "స్వార్థ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల మాటలు నమ్మి... చాపకింద నీరులా సామాజిక సంక్షోభాన్ని సృష్టిస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్ మాయలో పడకండి. ఇలాంటి సంఘవిద్రోహ శక్తులకు దూరంగా ఉండండి" అని రాసుకొచ్చారు.

## ఎస్సీ వర్గీకరణపై గుంటూరులో
## అభిప్రాయ సేకరణ జరిపిన ఏకసభ్య కమిషన్

మొదటి పేజి తరువాయి

మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ స్పందిస్తూ... మాదిగలు రిజర్వేషన్ ఫలాలను తక్కువగా పొందుతున్నారని వివరించారు. ఎస్సీ వర్గీకరణ చేయడమే న్యాయబద్ధం అని స్పష్టం చేశారు. దీనిపై మాలలు, మాదిగలు ఏకాభిప్రాయం కలిగి ఉన్నారని అనుకుంటున్నట్టు తెలిపారు. మాదిగలకు అన్యాయం జరిగిందని మాలలు కూడా చెప్పడం గమనార్హం అని డొక్కా మాణిక్య వరప్రసాద్ వ్యాఖ్యానించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. వెనుకబడిన అన్ని వర్గాలకు న్యాయం జరగాలని కోరుతున్నామని స్పష్టం చేశారు. త్వరితగతిన వర్గీకరణ చేసి అన్ని వర్గాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ఇచ్చిన నేపథ్యంలో, ఏపీ ప్రభుత్వం ఇటీవల రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా సభ్యుడిగా ఏకసభ్య కమిషన్ ను ఏర్పాటు చేసింది. గత కొన్ని రోజులుగా రాజీవ్ రంజన్ మిశ్రా వివిధ జిల్లా కేంద్రాల్లో అభిప్రాయసేకరణ జరుపుతున్నారు.

## 'తెలుగుతల్లికి జలహారతి'...



మొదటి పేజి తరువాయి

ఒక్క గోదావరి నదిలో మాత్రమే ఆశించిన మేర జలాలు అందుబాటులో ఉంటున్నాయని చంద్రబాబు తెలిపారు. గోదావరి నీటిని మళ్లించగలిగితే రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరు అందించవచ్చని పేర్కొన్నారు. నదులు అనుసంధానం చేయగలిగితే రాష్ట్ర వ్యవసాయ రంగానికి నీటి కొరత అనే మాట వినిపించదని స్పష్టం చేశారు. గోదావరి నుంచి కనీసం 300 టీఎంసీల నీటిని కృష్ణా నదికి తీసుకురావడం... కృష్ణా పశ్చిమ, తూర్పు డెల్టాలకు నీళ్లు ఇచ్చిన తర్వాత ఇక్కడ్నుంచి బనకచర్లకు నీటిని తీసుకువెళ్లడం ఈ ప్రాజెక్టులో ప్రధానమైన అంశం. ఇది మూడు దశల్లో ఉంటుంది. దీనిద్వారా వెలుగొండ ఆయకట్టు కూడా కవర్ అవుతుంది. నాగార్జునసాగర్ కుడి కాలువపై బొల్లాపల్లి ప్రాజెక్టు వస్తుంది... ఆ తర్వాత వెలుగొండ ప్రాజెక్టు... అక్కడ్నుంచి బనకచర్ల ప్రాజెక్టుకు నీళ్లు వెళతాయి. నల్లమల అడవులను కొంతమేర నరికి టన్నెల్ ఏర్పాటు చేసిన బనకచర్లకు నీళ్లు తీసుకువెళతాం. ఇదంతా జరిగితే నదుల అనుసంధానం పూర్తవుతుంది. ఈ నదుల అనుసంధానం ప్రక్రియలో ఇవే కాకుండా మరికొన్ని ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే శ్రీకాకుళ, విజయనగరం, విశాఖ, ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, కర్నూలు జిల్లా కొన్ని భాగాలు, నెల్లూరు, కడప, అనంతపురం... ఇలా రాష్ట్రమంతా అనుసంధానమై అదనపు ఆయకట్టు కూడా వస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ ప్రాజెక్టు ఏపీకి ఒక గేమ్ చేంజర్. అందుకే దీనిపేరు కూడా తెలుగుతల్లికి జలహారతి అని నామకరణం చేశాం. అంటే మనం సమర్పించుకోవడం. కన్నతల్లికి రుణం తీర్చుకోవడం అనే అర్థంలో ఈ పేరు పెట్టాం. ప్రధాని మోదీకి ఈ ప్రాజెక్టు నివేదికను పంపిస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు.

## తిరుమల దర్శనం... తెలంగాణ ప్రజాప్రతినిధుల
## సిఫార్సు లేఖలకు చంద్రబాబు అంగీకారం

మొదటి పేజి తరువాయి

**అమరావతి,:** తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబుతో తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ (టీటీడీ) బీఆర్ నాయుడు సమావేశమయ్యారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులను కూడా అంగీకరించాలని ఇటీవల తెలంగాణకు చెందిన పలువురు నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టీటీడీ ఛైర్మన్... ఏపీ సీఎంతో సమావేశమయ్యారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖపై చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. వారానికి నాలుగు సిఫార్సు లేఖలకు చంద్రబాబు అంగీకారం తెలిపారు. రెండు బ్రేక్ దర్శనం, రెండు రూ.300 దర్శనానికి సంబంధించిన లేఖలను అనుమతించేందుకు సీఎం అంగీకరించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సిఫార్సు లేఖలను అంగీకరించాలని నిర్ణయించారు. ఈ మేరకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు.

## విషాదం మిగిల్చిన విమాన ప్రమాదాలు.. గాల్లో కలిసిన 400 మంది ప్రాణాలు..!

మొదటి పేజి తరువాయి




ముఖ్యంగా 2024 ఏడాది ఎన్నో విషాదాలను మిగిల్చింది. అత్యాచార ఘటనలు, రోడ్డుప్రమాదాలు, ఉగ్రదాడులు, ప్రకృతి విపత్తులు ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేశాయి. వాటిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది విమాన ప్రమాదాలే. ఏడాది ఆరంభం నుంచి ఇప్పటి వరకూ పదుల సంఖ్యలో విమాన ప్రమాదాలు చోటుచేసుకోగా.. ఆయా ప్రమాదాల్లో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ముఖ్యంగా డిసెంబర్‌లో ఏడు విమాన ప్రమాదాలు చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ఒక్కనెలలోనే విమానాల ప్రమాదాల కారణంగా 240 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఏడాది ముగింపు వేళ చివరి నెల డిసెంబర్ విమానయాన చరిత్రలో 'చీకటి నెల'గా నిలిచింది. మొత్తంగా ఈ ఏడాది విమాన ప్రమాదాల్లోనే 430 మందికిపైగా మరణించారు. ఈ ఏడాది ఆరంభం నుంచి జరిగిన విమాన ప్రమాదాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

కోస్టు గార్డు ప్లేన్‌ను ఢీ కొట్టిన విమానం..

ఈ ఏడాది ఆరంభంలోనే జపాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం ప్రమాదానికి గురైంది. జపాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన జేఏల్ 516 విమానం టోక్యో విమానాశ్రయంలో ఆగి ఉన్న కోస్టు గార్డు ప్లేన్‌ను ఢీకొట్టింది. ఆ సమయంలో భారీ స్థాయిలో మంటలు వ్యాపించాయి. మండుతున్న విమానం నుంచి కొందరు ప్రయాణికులు ప్రాణాలను కాపాడుకునేందుకు పరుగులు తీశారు. హనెడా విమానాశ్రయంలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదం నుంచి ప్రయాణికులు బయటపడగా.. కోస్ట్ గార్డ్ విమానంలోని ఆరుగురు సభ్యుల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.

ఖైదీలతో వెళ్తున్న విమానం కూలి..

అదే నెల 24న (జనవరి) ఉక్రెయిన్ సరిహద్దుల్లో ఖైదీలతో వెళు_న్న రష్యా విమానం కుప్పకూలి 74 మంది దుర్మరణం చెందారు. అందులో 65 మంది ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలు కాగా.. తొమ్మిది మంది సిబ్బంది. ఉక్రెయిన్ సమీపంలోని బెల్గోరాడ్‌లో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది.

సైనిక విమానం కూలి 15 మంది మృతి

మార్చి 12న రష్యాలో సైనిక విమానం కుప్పకూలిపోయింది. రష్యా సైన్యానికి చెందిన ఐఎల్-76 రవాణా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే రష్యా రాజధాని మాస్కోకు 125 మైళ్ల దూరంలోగల ఇవనోవోలో కూలిపోయింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 15 మంది దుర్మరణం పాలయ్యారు. మృతుల్లో 8 మంది విమాన సిబ్బంది కాగా, మరో ఏడుగురు ప్రయాణికులు.

విమాన ప్రమాదంలో రైసీ మృతి

ఈ ఏడాది మేలో జరిగిన ఓ విమాన ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు దుర్మరణం చెందారు. మే 19న ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ (63) ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. అజర్‌బైజాన్ సరిహద్దులో ఇరు దేశాలు సంయుక్తంగా నిర్మించిన డ్యామ్ ప్రారంభోత్సవానికి వెళ్లిన అధ్యక్షుడు, తిరుగు ప్రయాణంలో తబ్రిజ్ నగరానికి వెళ్తుండగా ఆయన వెళ్తున్న హెలికాప్టర్ కూలిపోయింది. ఈ దుర్ఘటనలో రైసీ సహా మొత్తం 8 మంది దుర్మరణం పాలయ్యారు.

మలావీ ఉపాధ్యక్షుడు సహా 10 మంది దుర్మరణం

జూన్‌లో ఆఫ్రికా దేశమైన మలావీలో జరిగిన విమాన ప్రమాదంలో ఆ దేశ ఉపాధ్యక్షుడు సౌలస్ షిలిమా సహా 10 మంది దుర్మరణం చెందారు. మలావీ ఉపాధ్యక్షుడు, మరో తొమ్మిది మందిని తీసుకెళ్తున్న సైనిక విమానం జూన్ 10న అదృశ్యమైంది. రాజధాని లిలోంగ్వే నుంచి బయలుదేరిన విమానం 370 కిలోమీటర్ల దూరంలోని జుజు అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగాల్సి ఉంది. అయితే ప్రతికూల వాతావరణం కారణంగా విమానం ల్యాండింగ్‌కు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అనుమతి నిరాకరించింది. తిరిగి వెళ్లిపోవాలని సూచించింది. ఈ క్రమంలో కొద్దిసేపటికే రాడార్‌తో ఆ విమానానికి సంబంధాలు తెగిపోయాయి. జూన్ 11న ఆ విమానం కూలిపోయినట్లు అధికారులు గుర్తించారు. ఉపాధ్యక్షుడు సహా అందులోని వారంతా మరణించినట్లు ధృవీకరించారు.

నేపాల్ దుర్ఘటన..

జులై 24న నేపాల్‌లో ఘోర విమాన ప్రమాదం సంభవించింది. రాజధాని కాఠ్‌మాండూ లోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో శౌర్య ఎయిర్‌లైన్స్ కు చెందిన విమానం టేకాఫ్ అవుతున్న సమయంలో అదుపుతప్పి కూలిపోయింది . ఈ ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

బ్రెజిల్ ప్రమాదంలో 62 మంది మృతి

బ్రెజిల్‌లో ఆగస్టు 10వ తేదీన బ్రెజిల్‌లో జరిగిన విమాన ప్రమాదంలో 62 మంది మరణించారు. వోపాస్ లిన్హాస్ ఏరియాస్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం పరన రాష్ట్రంలోని కాస్కవెల్ నుంచి సావో పౌలోలోని గువారుల్హోస్ వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. అప్పట్లో ఈ ఘటన బ్రెజిల్‌లో జరిగిన అత్యంత ఘోరమైన విమాన ప్రమాదాల్లో ఒకటిగా నిలిచింది.

'చీకటి నెల' డిసెంబర్..

ఇక చివరి నెల అయిన డిసెంబర్‌ను వరుస విమాన ప్రమాదాలు పలకరించాయి. ఏకంగా ఏడు ఘటనలు చోటు చేసుకోగా అందులో 240 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఏడాది ముగింపు వేళ చివరి నెల డిసెంబర్ విమానయాన చరిత్రలో 'చీకటి నెల'గా నిలిచింది. దక్షిణ కొరియాలో ఆదివారం ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. దాదాపు 179 మంది ప్రయాణికులు సజీవంగా దహనమయ్యారు. ల్యాండింగ్ అవుతున్న సమయంలో గేర్ పనిచేయకపోవడంతో విమానం వేగంగా రన్‌వేపై దూసుకువెళ్లి ఫెన్సింగ్ గోడను ఢీకొంది. వెంటనే విమానంలో మంటలు చెలరేగి అందులోని ఇద్దరు సిబ్బంది మినహా మొత్తం 179 మంది సజీవదహనం చెందారు. దక్షిణ కొరియా విమానయాన చరిత్రలోనే ఇది అత్యంత ఘోర ప్రమాదంగా భావిస్తున్నారు. డిసెంబర్ 25న అజర్‌బైజాన్ విమానం కూలిన ప్రమాదంలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు. అజర్‌బైజాన్ రాజధాని బాకు నుంచి రష్యాలోని గ్రోజ్నీకి బయల్దేరిన విమానాన్ని పొగమంచు కారణంగా కజకిస్థాన్‌లోని అక్టౌ విమానాశ్రయానికి మరలించారు. విమానం దానికి దగ్గర్లో ల్యాండ్ అవుతున్నప్పుడు పక్షి ఢీకొనడంతో కుప్ప కూలి మంటలు చెలరేగాయి. ఆ సమయంలో విమానంలో 37 మంది అజర్‌బైజాన్ వాసులు, 16 మంది రష్యన్లు, ఆరుగురు కజకిస్థానీలు, ముగ్గురు కిర్గిస్థానీ పౌరులు ఉన్నారు. ఈ ఘటనలో 38 మంది దుర్మరణం పాలయ్యారు. 27 మంది గాయపడ్డారు.

డిసెంబర్ 22న మూడు ప్రమాదాలు.. 19 మంది మృతి

డిసెంబర్ 22న బ్రెజిల్‌లో సంభవించిన విమాన ప్రమాదంలో పది మంది ప్రాణాలు కోల్పోయారు. విదేశీ ప్రయాణికులతో వెళుతున్న ఓ బుల్లి విమానం ఆదివారం దక్షిణ బ్రెజిల్ టూరిస్ట్ సిటీ గ్రామాడోలోని దుకాణాల్లోకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో విమానంలో పది మంది ఉండగా.. వారంతా ప్రాణాలు కోల్పోయారు. క్రిస్మస్ పండుగకు కొద్ది రోజుల ముందు ఈ ఘటన జరిగింది. అందరూ పండుగ కోసం ముస్తాబవుతున్న నేపథ్యంలో ఈ ఘటన జరగడం స్థానికుల్లో విషాదాన్ని నింపింది. ఇక అదే రోజుటర్కీలో కూడా ఇలాంటి ప్రమాదమే సంభవించింది. వైద్యులతో బయల్దేరిన అంబులెన్స్ హెలికాప్టర్ ఘోర ప్రమాదానికి గురైంది. రోగిని తీసుకొచ్చేందుకు టేకాఫ్ అయిన హెలికాప్టర్ హాస్పిటల్ భవనాన్ని ఢీకొట్టి, కుప్పకూలింది. అందులో ఉన్న ఇద్దరు పైలట్లు, ఒక డాక్టర్, ఒక ఆరోగ్య సంరక్షకుడు చనిపోయారు. టర్కీ ఆగ్నేయప్రాంతంలోని ముగ్లా నగరంలో డిసెంబర్ 22 ఆదివారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. డిసెంబర్ 22న పాపువా న్యూ గునియాలో నార్త్ కోస్ట్ ఏవియేషన్ నిర్వహిస్తున్న చిన్న విమానం కూలి అందులో ఉన్న 5 మంది ప్రాణాలు కోల్పోయారు. డిసెంబర్ 24న అర్జెంటీనాలో బార్డియర్ ఛాలెంజర్ 300 విమానం కూలిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు పైలట్లు మరణించారు. డిసెంబర్ 17న హవాయిలోని హొనోలులులోని ఇనౌయే అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ఓ విమానం ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఇద్దరు పైలట్లు మరణించారు. విమానం లిఫ్ట్ఆఫ్ అయిన వెంటనే నియంత్రణ కోల్పోయి భవనాన్ని ఢీట్టింది.

## మన్మోహన్ సింగ్.. సైలెంట్ ఆర్కిటెక్ట్ ఆఫ్ మోడ్రన్ ఇండియా

మొదటి పేజి తరువాయి




'దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి బీఆర్ఎస్ తరపున పూర్తిగా మద్దతిస్తున్నాం. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలనే ప్రతిపాదనతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాం. మన్మోహన్ సింగ్ గొప్పదనాన్ని, సామర్థ్యాన్ని మొదటిసారిగా గుర్తించింది మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహా రావు అనేది నిర్వివాదాంశం. పీవీ నరసింహా రావు దేశ ప్రధానిగా ఎన్నికైన తర్వాత లాటరీ ఎంట్రీ ద్వారా రాజకీయాలతో సంబంధ లేని ఒక ఆర్థిక వేత్తను ఫైనాన్స్ మినిస్టర్‌గా నియమించారు. 1991లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 'ప్రపంచం మొత్తం వినాల్సిన సమయం వచ్చింది. నా దేశం మేల్కొని ఉంది..' అంటూ ఆర్థిక వేత్తగా సంస్కరణలను ప్రవేశపెట్టే సందర్భంగా మాట్లాడారు. ఆ మాటలు.. ఆయన సిద్ధాంతం, పీవీ నరసింహారావు నాయకత్వం నేడు దేశంలో సమూల మార్పులు తీసుకొచ్చింది. కేవలం 15 రోజులు ఫారెక్స్ నిల్వలు ఉన్న నాటి రోజు నుంచి ప్రపంచమంతా ఆశ్యపడే స్థాయికి దేశాన్ని పరుగెత్తించిన ఆర్థిక సంస్కరణల శీలి డాక్టర్ మన్మోహన్ సింగ్. అనవసరపు డాంభికాలు, ఆర్భాటాలు, హడావుడి లేకుండా సింపుల్ లివింగ్.. హై థింకింగ్ అనే మాటకు పర్యాయపదంగా మన్మోహన్ సింగ్‌ను మనం చెప్పుకోవచ్చు. విశ్వాసం అనే నేటి రాజకీయాల్లో అరుదైన పదం. తనకు అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం సేవలందించిన మహానుభావుడు. ఆర్థికమంత్రిగా, తర్వాత ప్రధానిగా పనిచేసి, ఆ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా పూర్తి స్థాయిలో పార్టీ కోసం పనిచేసిన అభ్యుదయ వాది, నిరాడంబర మనిషి మన్మోహన్ సింగ్.

అనివార్య పరిస్థితుల్లో..

ఆయన ప్రధానిగా ఉన్న కాలంలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఏడాదిన్నరపాటు కేంద్ర మంత్రిగా పనిచేశారు. నాటి కాంగ్రెస్ పార్టీతో పొత్తుపెట్టుకుని గెలుపొందిన తర్వాత భాగస్వామ్య పక్షాలను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కేసీఆర్‌కు షిప్పింగ్ మంత్రి పదవి ఇస్తే.. డీఎంకేతో చిక్కుముడి ఏర్పడింది. దీంతో మన్మోహన్ సింగ్ వద్దకు వెళ్లి తాను వచ్చింది పదవుల కోసమో, పోర్టుఫోలియోల కోసమో కాదు.. తెలంగాణ కోసమని చెప్పిన కేసీఆర్.. ఆ మంత్రిత్వ శాఖను డీఎంకేకి ఇచ్చారు. ఈ సందర్భంగా ఏ నిబద్ధతతో వచ్చారో అది ఫలించాలని కోరుకుంటున్నానని కేసీఆర్‌తో మన్మోహన్ అన్నారు. మీరు తీసుకున్న నిర్ణయంతో గుర్తింపు వస్తుందని, కర్మయోగిగా గుర్తించబడతారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తర్వాత.. ఒక గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదు. అలాగే మన్మోహన్ సింగ్ నమ్మారు కాబట్టే.. తెలంగాణ ఉద్యమంలో ఉన్న నిబద్ధత, ఉద్యమానికి ఉన్న బలం, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తి.. అన్నీ ఆయనకు అర్థమయ్యాయి కాబట్టే అనివార్య పరిస్థితుల్లో మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పడింది. దానిని తాము మర్చిపోం. మన్మోహన్ సింగ్ నిబద్ధతను గుర్తుచేసే సందర్భంలో సరిగ్గా ప్రధానిగా వారు ఎన్నికైన తర్వాత ఆరు నెలలకు కేసీఆర్.. క్యాబినెట్ సహచరుడిగా డిసెంబర్ ముఖ్యమైన డెలిగేషన్ తీసుకొస్తున్నానని, తమకు సమయం ఇవ్వాలని కోరారు. బలహీన వర్గాలకు చెందిన నాయకులను తీసుకొస్తున్నానని, తమకు ఐదు నిమిషాలు సరిపోదని 30 నిమిషాలకు కావాలని కోరారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న నాటి ప్రధాని 45 నిమిషాలు సమయమిచ్చారు. ఆయన గొప్పతనమేంటంటే.. కేంద్రంలో ఓబీసీలకు ఒక మంత్రిత్వ శాఖ ఉండాలని ప్రధాని వద్దకు 2004, డిసెంబర్ 18న ఒక బృందాన్ని తీసుకెళ్తే, 45 నిమిషాలు సమయమిచ్చిన మన్మోహన్ సింగ్ గంటన్నరపాటు వారితో గడిపారు.

విప్లవాత్మక సంస్కరణలు..

ఎన్నో అడ్డంకులు, ఎన్నో అభ్యంతరాలున్నా మన్మోహన్ సింగ్ ప్రజా ఉద్యమాలకు అండగా నిలబడ్డారు. ఎన్నడూ కూడా, ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా సంస్కరణల బాట నుంచి వెనక్కి తగ్గలేదు. ఆయన్ని మనం సైలెంట్ ఆర్కిటెక్ట్ ఆఫ్ మోడ్రన్ ఇండియా అని పిలువవచ్చు. మన్మోహన్ కాదు ఈయన మౌన మోహన్ సింగ్ అని, మౌన ముని అని పేర్లు పెట్టారు. అయితే అవేవీ పట్టించుకోకుండా ఆయన పని ఆయన చేసుకుంటూ పోయారు. విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొచ్చారు. అవమానం చేస్తే ఆకాశం స్థాయి తగ్గదు. ఎన్ని నిందలు వేసిన మహోన్నతులు వణకరు, బెనకరు. అలాంటి స్థితప్రజ్ఞతను మనం మన్మోహన్ సింగ్‌లో చూశాం.

పీవీకి ఢిల్లీలో స్మారకం నిర్మించాలి..

మన్మోహన్ సింగ్ గురించి మాట్లాడుకునేటప్పుడు మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు గురించి కూడా గుర్తుచేసుకోవాలి. కేసీఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీకి వెళ్లి మన్మోహన్ సింగ్‌కు నివాళులు అర్పించాం. అంత్యక్రియల్లో పాల్గొన్నాం. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించాం. అక్కడికి వెళ్లినప్పుడు మన్మోహన్ సింగ్‌కు జరిగిన గౌరవ ప్రదమైన వీడ్కోలు మన పీవీకి జరుగలేదనే బాధ అనిపించింది. మనవాడైన పీవీ నరసింహా రావుకు కూడా ఢిల్లీలో స్మారకం ఏర్పాటు చేయాలని తెలంగాణ శాసన సభ తీర్మానం చేయాలని, తెలంగాణ బిడ్డకు సముచిత గౌరవం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలనే ప్రతిపాదన సభ నుంచి వెళ్తే బాగుంటుంది. ఢిల్లీలో అందరు ప్రధానులకు స్మారకం ఉంది. మన పీవీ నరసింహా రావుకు లేదు. అది మనకు అవమానం, తీరని లోటు. ఈ తీర్మానంతోపాటు దానిని కూడా జతపరిచి పంపించనట్లయితే మన గౌరవం కూడా పెరుగుతుంది. సీఎం ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానానికి సంపూర్ణ తెలుపుతున్నాం. ఆ కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతిని తెలుపుతున్నాం' అని కేటీఆర్ అన్నారు.

## మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి.. అసెంబ్లీలో రేవంత్ సర్కార్ తీర్మానం

మొదటి పేజి తరువాయి



1991-96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధిబాట పట్టించారని కొనియాడారు. దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని, వరుసగా రెండు పర్యాయాలు ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, ఆర్బీఐ గవర్నర్‌గా ఎనలేని సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా పనిచేశారని చెప్పారు. దేశానికి విశిష్ట సేవలు అందించారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. విపక్షనేత, మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలంటూ ప్రవేశపెట్టిన తీర్మానానికి బీఆర్ఎస్ మద్దతు ఇస్తోందని ప్రకటించారు. దేశ అత్యున్నత పౌరపురస్కారానికి మన్మోహన్ సింగ్ పూర్తి అర్హులు అని పేర్కొన్నారు.

భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ అసెంబ్లీ ఘన నివాళులు అర్పించారు.. ఈనెల 26న కన్నుమూసిన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు నివాళులు అర్పించేందుకు తెలంగాణ అసెంబ్లీ సోమవారం ప్రత్యేకంగా సమావేశమైంది.. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను సభ గుర్తు చేసుకుంది. మన్మోహన్ తీసుకువచ్చిన కొన్ని చట్టాల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడంతోపాటు.. నీతి, నిజాయితీ గల నాయకుడు అంటూ ప్రశంసించింది.. తెలంగాణ అసెంబ్లీ ప్రతేక సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.. మాజీ ప్రధాని మన్మోహన్‌కు తెలంగాణ ప్రజలు ఎప్పుడూ రుణపడి ఉంటారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.. ఆయనకు సంతాపం తెలుపుతూ అసెంబ్లీలో తీర్మానం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్‌కు భారత రత్న ఇవ్వాలని తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తీర్మానానికి బీఆర్ఎస్ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాన్ని ప్రపంచంతో పోటీపడేలా చేసిన గొప్ప ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ అంటూ కొనియాడారు సీఎం రేవంత్ రెడ్డి.. మాజీ ప్రధాని మన్మోహన్‌తో తెలంగాణకు ఉన్న బంధం ఎప్పటికీ మరిచిపోలేనిదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలు గుర్తుండేలా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. సభ్యుల సూచన మేరకు అవసరమైతే మరో చోటకు మారుస్తామంటూ పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టం, ఆర్‌టిఐ చట్టం మన్మోహన్ సింగ్ ఘనత అని ప్రశంసించారు. అందరికి ఆధార్ మన్మోహన్ హయాంలోనే మొదలైందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ఆయన హయాంలో ఆమోదం పొందిందన్న సీఎం.. తెలంగాణ ప్రజలు మన్మోహన్‌కు రుణపడి ఉంటారని అన్నారు.

ఆ ఘనత మన్మోహన్‌కే దక్కుతుంది.. భట్టి విక్రమార్క

అందరికి ఆహార భద్రత చట్టం తీసుకువచ్చిన ఘనత మాజీ ప్రధాని మన్మోహన్‌కే దక్కుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం దేశంలో ఎంతో మార్పు తీసుకువచ్చిందన్న భట్టి.. కరోనా సమయంలో ఉపాధి హామీ గ్రామీణులను ఆదుకుందని అన్నారు. భూమి లేని వారికి అటవీ హక్కుల చట్టం భరోసానిచ్చిందని భట్టి విక్రమార్క తెలిపారు.

బీఆర్ఎస్ మద్దతు.. కేటీఆర్ కీలక వ్యాఖ్యలు..

తెలంగాణ అసెంబ్లీలో మన్మోహన్‌కు సంతాపం తెలుపుతూ సీఎం రేవంత్ ప్రవేశపెట్టిన తీర్మానానికి బీఆర్ఎస్ మద్దతు ప్రకటించింది. మన్మోహన్‌కు భారత రత్న ఇవ్వాలన్న తీర్మానానికి మద్దతు ఇస్తూనే ఢిల్లీలో పీవీ నరసింహా రావు మెమోరియల్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాలన్నారు కేటీఆర్. భారతరత్న పురస్కారానికి మన్మోహన్ పూర్తిగా అర్హులని.. నీతి, నిజాయితీ గల నాయకుడు మన్మోహన్‌సింగ్ అంటూ పేర్కొన్నారు. డా.మన్మోహన్ సింగ్ నిరాడంబర మనిషి అని.. మన్మోహన్ సింగ్ ప్రతిభను గుర్తించింది తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావే అంటూ పేర్కొన్నారు. మన్మోహన్ కేబినెట్‌లో ఏడాదిన్నరపాటు మంత్రిగా కేసీఆర్ పనిచేశారని.. మన్మోహన్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. మన్మోహన్‌కు కడసారి నివాళి అర్పించేందుకు ఢిల్లీ వెళ్లిన తమను ఓ అంశం కలిచివేసిందన్నారు కేటీఆర్. మాజీ ప్రధానులు అందరికి మెమోరియల్ ఉన్నా.. పీవీ ఎందుకు ఉండదు అంటూ అసెంబ్లీ వేదికగా ప్రశ్నించారు.

## గోటితో పోయే దాన్ని గొడ్డలి వరకు తెచ్చారు...



ఈ సందర్భంగా గోటితో పోయే దాన్ని గొడ్డలి వరకు తెచ్చారని పవన్ పేర్కొన్నారు. "బన్నీ విషయంలో తెర ముందు, వెనుక ఏం జరిగిందో నాకు తెలియదు. ఇలాంటి ఘటనల్లో పోలీసులను తప్పుపట్టను. చట్టం అందరికీ సమానమే. పోలీసులు తప్పకుండా భద్రత గురించి ఆలోచిస్తారు. థియేటర్ స్టాఫ్ అల్లు అర్జున్‌కు ముందు చెప్పి ఉండాల్సింది. ఆయన కూర్చున్నాక చెప్పి తీసుకెళ్లాల్సింది. చెప్పినా ఆయనకు ఆ అరుపుల్లో సరిగా వినిపించకపోవచ్చు. అల్లు అర్జున్ తరపున బాధిత కుటుంబం వద్దకు ముందే వెళ్లి ఉండాల్సింది. చిరంజీవి కూడా గతంలో ఫ్యాన్స్‌తో కలిసి థియేటర్‌లో సినిమాలు చూసేవారు. కానీ, ఆయన ముసుగు వేసుకుని ఒక్కరే థియేటర్‌కు వెళ్లేవారు. ఇక తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కింది స్థాయి నుంచి వచ్చిన గొప్ప నాయకుడు. వైసీపీ విధానాల తరహాలో అక్కడ ఆయన వ్యవహరించలేదు. ఆ రాష్ట్రంలో బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపునకు అవకాశం ఇచ్చారు" అని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.

## నవాబుపేట మండల పరిధిలోని రైతు ప్రజల అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు..!!

### నవాబు పేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీతా సింగ్..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 30 ( జనం రిపోర్టర్ ): నవాబుపేట మండల పరిధిలోని రైతులందరికీ నూతన శుభాకాంక్షలు తో రైతులందరూ 2025 సంవత్సరం లోపల ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మండల కమిటీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్ అన్నారు. వారి అభిప్రాయాల మేరకు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా హాని కలగకుండా రైతులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇచ్చిన ఆదేశాలను ఇప్పటివరకు రెండు ఆదేశాలు జారీ చేసిన సుఖ సందర్భంగా కొత్త సంవత్సరం లోపల 4 హామీలను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేస్తే రైతులు అందరికీ మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట మండల జనంలోని మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో 2025సంవత్సరం లోపల రైతులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అని చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నామని ఆయన అన్నారు. దానిని దృష్టిలో ఉంచుకొని రైతులు అందరూ నూతన సంవత్సర శుభాకాంక్షలు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అని కలగకుండా అందరూ ఆరోగ్యంగా ఉండాలని నవాబుపేట మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ వైస్ చైర్మన్ మాలిష్ బలవంత్ రెడ్డి,డైరెక్టర్లు. కందడ నరసింహారెడ్డి, మహమ్మద్ ఖదీర్, చిట్టి చెప్పు రాజశేఖర్ రెడ్డి, జాతోదు సాయిరాం, కకుంట్ల వెంకటేష్, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ నెంబర్ రూమ్ పాల్గొన్నారు.

## తిమ్మారెడ్డిపల్లి గ్రామ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు..!!

### నవాబుపేట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కందాడ నరసింహారెడ్డి, మహమ్మద్ ఖదీర్ ..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 30 (జనం రిపోర్టర్): నవాబుపేట మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామ ప్రజలందరికీ నూతన శుభాకాంక్షలు తెలుపుతున్నారు. నరసింహారెడ్డి మాట్లాడుతూ తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో రైతులందరూ ఏకతాటిపై ఉన్న శుభ సందర్భంగా ఎలాంటి గొడవలు హానికరం లేకుండా అందరమూ కలిసి అన్నదమ్ముల్లా మరియు కుల మతాలకు అతీతంగా ఏకతాటిపై ఉన్న సందర్భంగా ఇలాగే జీవితాంతము మన గ్రామంలోనే కాకుండా మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు అందరూ ఇలాగే కొనసాగించాలని నా యొక్క అభిప్రాయం అన్నారు. నవాబుపేట మండల వివిధ గ్రామ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ. మండల ప్రజలందరికీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా మన మండల పరిధిలోని ఉన్నటువంటి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో మన రైతులకు ఉన్న సమస్యలు తీసే విధంగా మన మండల కమిటీ చైర్మన్ రాథోత్సంగ్ అద్వనంలో. మన సమస్యలన్నీ తీర్చి ఇదే విధంగా ప్రయత్నం చేస్తామని ఆయన అన్నారు. గత పది సంవత్సరంలో రైతులకు మేలు జరగలేని సమస్యను దృష్టిలో ఉంచుకొని ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులందరినీ ఆదర్శంగా చేసే ప్రయత్నం చేస్తామని అన్నారు. రైతులు లేనిదే రాజ్యము లేదు రైతులు పండించే పంటను ప్రతి ఒక్కరికి అవసరమున్నదని దానిని వారు అన్నారు. అందుకు ముందుగా వచ్చే



నిజాంతో రైతే రాజు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రంలోని ఇచ్చిన సముదాలకు రైతే రాజు అంటూ రైతులకు కావలసిన అన్ని కార్యక్రమాలను నిర్వహిస్తే రైతులు ఆదర్శంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మాలిష్ బలవంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,మహమ్మద్ ఖదీర్,చెట్టు రాజశేఖర్ రెడ్డి, నవాబుపేట మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అధికారులు పాల్గొన్నారు

## మిత్రుల కుటుంబాలకు ఆర్థిక చేయూత..



నార్పల /డిసెంబర్ 30(జనం రిపోర్టర్): అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మిత్రుల కుటుంబాలకు స్నేహితులు అండగా నిలిచారు. నార్పల మండల కేంద్రం



ఉయ్యలకుంట కాలనీ చెందిన తలారి పుల్లయ్య రెండు కిడ్నీలు ఫెయిల్యూర్ కావడంతో డయాలసిస్ చేయించుకుంటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న 2002- 2003 పదవ తరగతి పూర్వ విద్యార్థులు వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఒక వాట్సాప్ గ్రూపు ద్వారా ఒకరినొకరు చర్చించుకున్నారు. సోమవారం బాధిత కుటుంబ సభ్యులను కలుసుకొని పుల్లయ్యకు రూ. 1,00,000 అందజేశారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన మరో మిత్రుడు సుబ్రహ్మణ్యం ను పరామర్శించి రూ. 20,000 వైద్య ఖర్చులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టసుఖాల్లో స్నేహితులకు అండగా నిలవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు బిజెపి మండల అధ్యక్షుని నియామకం



ప్రత్తిపాడు, డిసెంబర్30, జనం రిపోర్టర్: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం. ప్రతిపాడు మండలం మండల అధ్యక్షుని నియామకం జరిగింది. అధ్యక్ష ఎన్నికలు భాగంగా ముగ్గురు అభ్యర్థులు అధ్యక్ష స్థానానికి నిలబడడం జరిగింది. ఈ ఇద్దరు అభ్యర్థులలో వూట వీరబాబు. కర్రి ధర్మరాజు గోన గాని గోపాల్ స్వామి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ ముగ్గురు నామినేషన్ దాఖలు చేయగా ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరించుకున్నారు. అంతిమంగా వూట వీరబాబు ను ప్రత్తిపాడు మండలం అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. యొక్క ప్రత్తిపాడు మండలం రిటర్నింగ్ ఆఫీసర్ పత్తివాడ వెంకటేశ్వరరావు మరియు జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ కామినేని. జయశ్రీ ప్రత్తిపాడు మండలం



ఎన్నికల అబ్జర్వేర్ బొల్లి శెట్టి రామకృష్ణ ప్రత్తిపాడు నియోజవర్గ ఇంచార్జ్ మట్ట మంగరాజు కాకినాడ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు ఏలేశ్వరం నియోజవర్గం బిజెపి నాయకులు పైల సుభాష్ చంద్రబోస్ ప్రత్తిపాడు మండలం పూర్వ అధ్యక్షులు కంద వీరస్వామి కార్యక్రమంలో పాల్గొని ఎన్నికైన అభ్యర్థికి ధ్రువీకరణ పత్రం పతివాడ వెంకటేశ్వరరావు ఇచ్చి అధ్యక్షునిగా వూట వీరబాబు ని ధ్రువీకరించడం జరిగింది ఈ సందర్భంగా వూట వీరబాబు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లోని బూతు స్థాయిలో పార్టీని బలోపేతానికి కృషి చేస్తానని అలాగే భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువయ్య లాగా అన్ని విధాల నేను ప్రయత్నం చేస్తానని మా విజయానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ కి ప్రతిపాడు నియోజకవర్గ సీనియర్ నాయకులు సింగిల్ దేవ్ సత్తి రాజు కి కర్రి ధర్మరాజు కి కృతజ్ఞతలు అందరి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు జరిగింది .కార్యక్రమంలో ప్రత్తిపాడు మండల భారతీయ జనతా పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొనసాగుతున్న న్యాయపోరాటం

### తాసిల్దార్ కార్యాలయం వద్ద జీడిపిక్కలు కార్మికుల బైఠాయింపు. పోలీసులు కార్మికుల మధ్య వాగ్వివాదం.



ఏలేశ్వరం, డిసెంబర్ 30, జనం రిపోర్టర్: ఏలేశ్వరం మండలంలోని చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీని యాజమాన్యం 45 రోజుల క్రితం అర్ధాంతరంగా మూసివేసి కార్మికులను రోడ్డున పడేసిన నేపథ్యంలో కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో అనేక విధాల ఆందోళన నిర్వహిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని గేటు ముందు బైఠాయించి తాసిల్దార్ ఆర్ వి వెంకటేశ్వరరావు తో సహా సిబ్బందిని కార్యాలయంలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. అధికారులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై ఎన్ రామలింగేశ్వరరావు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని అధికారులకు దారి ఇవ్వాలని కార్మికులతో వాగ్వివాదానికి దిగారు. అయినా కార్మికులు కాతర్ చేయకపోవడంతో రొంగల ఈశ్వరరావు తో సహా పలువురు కార్మికులను పక్కకు లాగే ప్రయత్నం చేశారు. ఎట్టకేలకు తాసిల్దార్ వెంకటేశ్వరరావు జోనల్ కార్మిక శాఖ అధికారినణి రాణి దృష్టికి సమస్యను ఫోను ద్వారా తీసుకొచ్చారు. జే ఎల్ ఓ ఈ నెల 6 వ తేదీన ఫ్యాక్టరీ యాజమాన్యానికి కార్మికులకు మధ్య చర్చలు జరిపి కార్మికులకు న్యాయం



చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు కొంత శాంతించి ఆరో తేదీన సమావేశం జరిపి తమకు న్యాయం చేయకపోతే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఆందోళనకు అంగన్వాడీ కార్యకర్తల సంఘం సెక్టార్ అధ్యక్షులు కాకరపల్లి సునీత మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు, కార్మిక నాయకులు ఏ వీరబాబు కె చక్రధర్ గోవింద్ ధర్మాజీ లోవరాజు అన్నపూర్ణ వరలక్ష్మి సత్య చంటి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళ కార్మికులు ఉన్నారు.

## మద్యం,మాంసంతో 2024 ముగింపు వద్దు కుటుంబ సభ్యులతో 2025 ప్రణాళిక ముద్దు

### పాటంశెట్టి సూర్య చంద్ర ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి



ఏలేశ్వరం, డిసెంబర్ 30,జనం రిపోర్టర్: సంతోషం వచ్చినా ఆనందంతో మద్యం సేవిస్తున్నారు,కష్టం వచ్చినా బాధతో మద్యం సేవిస్తున్నారు. కష్ట,సుఖాలు నిత్యజీవితంలో పగలు,రాత్రి లాంటివి కష్టాలు,సుఖాలు వస్తూ వెళ్తూ ఉంటాయి. కష్టాలు,సుఖాలు అంటూ అప్పుడప్పుడు అలవాటైన మద్యపానం కొంతకాలానికి పూర్తిగా మద్యం మహమ్మారికి బానిసలై నడి వయసులోనే అనేక రకాల అనారోగ్యాలతో తల్లిదండ్రులను,భార్య,పిల్లలను అనాధలను చేసి మరణించిన వారిని నిత్యజీవితంలో మనం ఎందరినో చూస్తున్నాము. డిసెంబర్ 31వ తేదీ మద్యం,మాంసాహారాలతో పార్టీలు వద్దని కుటుంబ సభ్యులందరూ ఇంటి దగ్గరే కలిసి భోజనం చేసి ఈ సంవత్సరం జరిగిన పొరపాట్లు, కష్టసుఖాలు, ఆర్థికఅభివృద్ధి, ఆరోగ్యఅభివృద్ధి మొదలగు అనేక దినదినాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించుకుని మనలో ఉన్న చెడు అలవాట్లను ఈరోజుతో వదులుకునేలాగా నూతన సంవత్సరంలో మనం మరింత మంచి మనిషిగా, మరింత ఆరోగ్యంగా, మరింత మంచి కుటుంబంగా, మరింత ఆరోగ్యకరమైన,ఆనందకరమైన మంచి సమాజం కోసం మంచి ప్రణాళికలు వేసుకునే విధంగా డిసెంబర్ 31 శుభప్రదంగా జరుపుకోవాలని పాటంశెట్టి సూర్యచంద్ర అందరినీ విజ్ఞప్తి చేశారులి

## న్యాయవాది పై పోలీసులు దాడి..

### ఆందోళన చేపట్టిన న్యాయవాదులు. పోలీసులను అరెస్ట్ చేయాలని డిమాండ్..



పొన్నూరు డిసెంబర్ 30. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో ఈనెల 26వ తేదీన జరిగిన చిన్న ఘటనకు పొన్నూరు అర్బన్ ఎస్సై రాజకుమార్, సిబ్బంది కలిసి స్థానిక న్యాయవాది బేతాళ ప్రకాశరావును అకారణంగా బంధించి లాఠీ చార్జ్ చేసిన ఘటన పై సోమవారం పొన్నూరు బార్ అసోసియేషన్ సభ్యులు అంబేద్కర్ సెంటర్ వద్ద విధులను బహిష్కరించి నల్ల బ్యాడ్జీలతో ఆందోళన చేపట్టారు.న్యాయవాది జివిస్ రాయల్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన చిన్న ఘర్షణ నేపథ్యంలో నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న బాధితుడ్ని పరామర్శించేందుకు న్యాయవాది బేతాళ ప్రకాష్ రావు వెళ్లాడని తెలిపారు. ఈ నేపథ్యంలో వైద్యుల ఫిర్యాదు మేరకు అర్బన్ ఎస్ఐ రాజకుమార్, సిబ్బంది గోపి న్యాయవాది బేతాళ ప్రకాశరావు ను అకారణంగా స్టేషన్ కు తరలించి నిర్బంధించి లాఠీచార్జి చేశారని ఆరోపించారు. ఈ ఘటనపై తెనాలి డిఎస్ పి జనార్ధనరావుకు బార్ అసోసియేషన్ సంఘ సభ్యులు ఫిర్యాదు చేయగా విచారించి న్యాయం చేస్తానని నాలుగు రోజులు గడువు ఇవ్వాలని డిఎస్పీ కోరినట్లు వివరించారు. నాలుగు రోజులు గడిచిన డీఎస్పీ సమాధానం ఇవ్వలేదని అందుకు నిరసనగా న్యాయవాది వృత్తిని అవమానించటమే కాకుండా బేతాళ ప్రకాశరావు పైలాఠీచార్జి చేసిన ఎస్ఐ, సిబ్బంది, స్టేషన్ సిఐ కిరణ్ కుమార్ ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్లో సివిల్ కేసులకు సెటిల్మెంట్ చేయడమే కాకుండా బాధితుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఫిర్యాదుదారులపైనే తిరిగి కేసులు పెట్టడం పొన్నూరు పోలీస్ స్టేషన్లో ఆనవాయితీగా మారిందని ఆరోపించారు. అకారణంగా న్యాయవాదిని చిత్రహింసలు చేసిన పోలీస్ సిబ్బందిపై కేసు నమోదు చేసి చర్యలు చేపట్టాలని అన్నారు. న్యాయవాది ప్రకాశరావుకు న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పోలీసు దౌర్జన్యాన్ని నిరసిస్తూ పెద్దపెట్టున వ్యతిరేక నినాదాలు చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పొందుగుల జయరాజ్ ,సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా న్యాయవాదులందరూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


## నూతన సంవత్సర వేడుకలకై కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాట్లు

### జిల్లా ఎస్పి కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 30 (జనం రిపోర్టర్): నూతన సంవత్సర వేడుకలకు సంబందించి పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున కొన్ని సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుంది.వాటిని కచ్చితంగా పాటించాలని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్ తెలియజేయడం జరుగుతుంది. డిజె మరియు సౌండ్ బాక్స్ లకు, పెద్ద పెద్ద శబ్దాలకు ఎలాంటి అనుమతులు లేవు. రిసార్ట్ మరియు ఫామ్ హౌస్ లపై ప్రత్యేకమైన నిఘా వుంటుంది.రిసార్ట్ మరియు ఫార్మ్ హౌస్ లలో ఎలాంటి అశ్లీలత కార్యక్రమాలు జరపకూడదు. మద్యం త్రాగి, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, చేసిన వాహన నియామ నిబందలను పాటించకుండా వాహనాలు నడిపిన వారిపై వాహనాలు సీజ్ చేసి చట్ట ప్రకారమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. 31 డిసెంబర్ అర్ధరాత్రి సమయం లో నూతన సంవత్సరం వచ్చిన సంధార్భంగా ఎవ్వరూ కూడా రేసింగ్ లు , బైక్ ర్యాలీలు ఎలాంటి అనుమతి లేదు. 31 డిసెంబర్ సాయంత్రం నుండి నూతన సంవత్సరం ఉదయం సమయం వరకు జిల్లా లో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నాకాబందీ, వాహన తనికీలు మరియు డ్రంక్ %d% డ్రైవ్ టెస్ట్ లు వం నిర్వహించడం జరుగుతుంది. కావున వాహనదారులు ఖచ్చితంగా వాహనాలకు సంబందించిన పత్రాలు కల్గి ఉండాలి. నూతన సంవత్సరం సంధార్భంగా జిల్లా వ్యాప్తంగా పకడ్బందీగా పెట్రోలింగ్ మరియు బందో బస్త్ లు ఏర్పాటు చేయడం జరుగుతుంది. పోలీస్ అధికారులు పై తెలపబడిన విధులు నిర్వహించే సమయం ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే అట్టి సంఘటనలను వీడియో లు చిత్రీకరించి కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ఎవరైనా నూతన సంవత్సర వేడుకలు పెద్ద ఎత్తున్న చేస్తే వారు పోలీస్ డిపార్ట్మెంట్ మరియు ఇతర శాఖల నుండి అనుమతులు తప్పనిసరిగా తీసుకొని, పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారులు తెలిపిన నియమ నిబందనలు కచ్చితంగా పాటించాలి. బహిరంగ ప్రదేశాలలో ఎవరైనా వేడుకల పేరుతో ఇతరులకు ఇబ్బందులు గురిచేసిన యెడల అట్టి వారిపైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పోలీసు శాఖ నుండి వెలువడిన సూచనలు సలహాలను అతిక్రమించిన వారిపై ప్రజా భద్రత రీత్యా చట్టపరమైన చర్యలను తీసుకోవడము జరుగుతుంది. పై సూచనలు పాటించి జిల్లా ప్రజలు పోలీస్ అధికారులకు పూర్తిస్థాయిలో తమ సహాయ సహకారాలు అందించాలని, డిసెంబర్ 31 రాత్రి రోజున మద్యం మత్తులో వాహనాలపై యువకులు రాష్ డ్రైవింగ్ చేసి ప్రమాదలకు లోనూ అయి సంతోష కరమైన రోజుని విషాదకరంగా చేసుకోవద్దు. సంతోషకరంగా, సురక్షితంగా నూతన సంవత్సర వేడుకలను తమ తమ కుటుంబ సభ్యులతో, స్నేహితులతో కలసి జరుపుకోవాలని కోరడం జరుగుతుంది. ప్రజలకు ఏమైనా శాంతిభద్రతల సమస్య ఉంటే డైల్ 100 కి కాల్ చేయాలని తెలపడం జరుగుతుంది.

## ఆర్డీవో కార్యాలయ లో గ్రీవెన్స్ కు 7 ఫిర్యాదులు నమోదు



రేపల్లె డిసెంబర్ 30 జనం రిపోర్టర్: రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం రేపల్లె నందు రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి వారి అధ్యక్షతన ప్రజా సమస్యల ఎక్సపరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమమునకు వచ్చిన ఫిర్యాదు వివరములు ఆర్డీవో తెలియజేస్తూ 1. నిజాంపట్నం మండలం ప్రజ్ఞ గ్రామ కాపరస్తులైన మిరియాల వజ్రమ్మను వారు తనకు పిఎం కిసాన్, రైతు భరోసా మంజూరు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 2. భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామంలో నుండి వాగోల రమేష్ బాబు అనువారు తాను నిరుపేదనని తాను సాగు చేసుకొనుటకు ఏదైనా సాగుభూమి మంజూరు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 3. భట్టిప్రోలు మండలం పెదలంక గ్రామ కాపరిస్తులైన నన్నే పాముల చంద్రశేఖర్ బాబు అనువారు పెదలంక గ్రామం నందు ఇందిరానగర్ కాలనీలో ఆర్ అండ్ బి రోడ్డు ఇరుప్రక్కలా గల ఆక్రమణలు తొలగించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 4. భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామం నుండి గౌడ పాలెం లో రహదారి ఆక్రమణలు గురి కబడి ఉండలేదని కానీ ఆక్రమణకు గురికాబడి ఉన్నదని కొందరు అర్జీ దారులు పలుమార్లు అర్జీలు మాపై పెడుతూ మమ్మల్ని ఇబ్బందికి గురి చేయుచున్నారని కావున సదరు సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 5. రేపల్లె మండలం చోడయపాలెం గ్రామ కాపరస్తులైన సముద్రాల పవన్ బాబు అనువారు తనకు చోడయపాలెంలో చిన్న కోళ్లపాక ఉన్నదని ఆ కోళ్లపాకను తొలగించవలసిందిగా కోరుతూ కొందరు గ్రామస్తులు కోరుతున్నారని మరియు తనను మానసికంగా ఇబ్బందికి గురి చేయుచున్నారని కావున వారి నుంచి రక్షణ కల్పించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 6. రేపల్లె మండలం చోడయపాలెం గ్రామం నుంచి సముద్రాల సన్నీ అనువారు వాళ్ళ ఇంటి చుట్టు ప్రక్కల కోళ్ల ఫారం ఉన్నదని వాటి నుంచి వచ్చే వ్యర్థాల వలన వారు అనారోగ్య సమస్యలకు గురి ఆగుచున్నామని కావున సదరుకోళ్ల ఫారంను తొలగించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 7. కొల్లూరు మండలం అనంతవరం గ్రామం నుండి తాళ్లూరి కోటేశ్వరరావు అనువారు ప్రభుత్వ డొంకను సర్వే చేసి ప్రభుత్వ డొంక ఆక్రమణలను తొలగించవలసిందిగా కోరుతూ ఒక అర్జీమొత్తం ఏడు అర్జీలు వచ్చినవనితెలియపరచినారు. ఈ అర్జీలను సంబంధిత అధికారులు పంపి త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముప్పాల అజయ్ గారి పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు భోజనం పంపిణీ




డిసెంబర్ 30 పొదిలి జనం రిపోర్టర్: పుత్తూరు వాస్తవ్యులు శ్రీ ముప్పాల అజయ్ గారి పుట్టినరోజు సందర్భంగా వారి ధర్మపత్ని శ్రీమతి భార్గవి గారు నిరుపేదలకు కడుపునిండా భోజనం పెట్టాలని మంచి ఉద్దేశంతోటి హెూప్స్ ఫౌండేషన్ ద్వారా భోజనం అందజేయడం జరిగింది. ఈ భోజనాన్ని ఈరోజు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ మరియు హెూప్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పొదిలి కాలేజీ రోడ్డులోని తిరుగుతున్న నిరుపేదలకు భోజనం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహా, ఆంజనేయులు, రాధా, బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## జనవరి 3న అయ్యప్ప మహా పడిపూజకు ముమ్మరంగా ఏర్పాట్లు

### ఆలయ ఆవరణలో లక్ష 50వేల వ్యయంతో ఫ్లోరింగ్, అదనపు గదుల నిర్మాణాన్ని చేపట్టిన కేశం నాగరాజు గౌడ్

### జనవరి 3న అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



అమరచింత వనపర్తి జిల్లా డిసెంబర్ 30 జనం రిపోర్టర్: అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో జనవరి 3న, 32 వ అయ్యప్ప మహా పడిపూజ కోసం గురుస్వాములు స్వాములు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. గత 32 సంవత్సరాలుగా అయ్యప్ప ఆలయంలో మహా పడిపూజ కార్యక్రమాలను అయ్యప్ప స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ వచ్చారు. ఈ క్రమంలో దేవాలయ ప్రాంగణంలో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ తన సొంత ఖర్చుతో ఆలయంలో ఫ్లోరింగ్, అదనపు గది వంటి పనులను చేపట్టారు. ఈ పనుల కోసం ఆయన అయ్యప్ప స్వాములకు ఒక లక్షా 50 వేల రూపాయలను అందజేశారు. ఈ పనులు వేగవంతంగా కొనసాగుతున్నట్లు అయ్యప్ప స్వాములు కమలాకర్ గౌడ్, ముదిరాజ్ రమేష్, అంజి గౌడ్, రవికాంత్ తెలిపారు. కాగా సోమవారం ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఫ్లోరింగ్ పనులు అదనపు గది నిర్మాణం పనులు పూర్తయ్యాయని వారు తెలిపారు. అయ్యప్ప



మహా పడిపూజలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు మహిళా భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కేశం నాగరాజు గౌడ్ కు అయ్యప్ప స్వాములు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చెరువు అలుగు ఆక్రమిస్తే కఠిన చర్యలు

### ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి



(కనిగిరి డిసెంబర్ 30 జనంరిపోర్టర్ ): కనిగిరి పెద్ద చెరువు నుంచి కొత్తూరు వద్దకు గల అలుగు వాగును రెవిన్యూ, మునిసిపల్, ఇరిగేషన్ అధికారులతో కలసి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సోమవారం పరిశీలించారు. అలుగు ఆక్రమణ దృష్ట్యా అధికారులు తో రెవిన్యూ రికార్డ్స్ ను పరిశీలించారు. గత నెలలో భారీ వర్షం నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురైన దృష్ట్యా మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులును ఆదేశించారు.అలుగు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా అవసరమైతే కేసులు పెట్టాలని ఆదేశించారు. అలుగు వాగు సర్వే చేసి రికార్డ్స్ మేరకు సరి చేయాలన్నారు. అప్పటి వరకు నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని అధికారులకు ఆదేశించారు. అనంతరం నిర్మాణం జరుగుతున్న హైవే పనులను కూడా పర్యవేక్షించారు.అక్కడ జరుగుతున్న పనితీరును హైవే ఇంజనీర్ తో మాట్లాడారు త్వరిగతిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఆయనతోపాటు మునిసిపల్ కమీషనర్ డేనియల్ జోసెఫ్, తహసీల్దార్ అశోక్ కుమార్, ఇరిగేషన్ రామకృష్ణ, సర్వేయర్, ఇతర అధికారులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాదంలో గోడ్ల చావిడి దగ్ధం..



పొన్నూరు డిసెంబర్ 30. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలం తాళ్లపాలెం గ్రామంలో సోమవారం తెల్లవారుజామున పోకల శ్రీనివాసరావుకు చెందిన గొడ్ల చావిడి పై ప్రమాదవశాత్తు విద్యుత్తు వైరు తెగి గొడ్ల చావిడి పై పడటంతో పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదాన్ని గమనించిన శ్రీనివాసరావు అప్రమత్తమై గేదెలను బయటికి తీశారు.ఈ ప్రమాదంలో గేదలకు ఎలాంటి ప్రమాదం లేదు. ఆస్తి విలువ ఇంకా తెలియ రాలేదు. పొన్నూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
మంగళవారం - 31 - డిసెంబర్ - 2024

## కేద్ర మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుండి తొలగించాలి




రేపల్లె డిసెంబర్ 30 జనం రిపోర్టర్: రాజ్యాంగ నిర్మాత బిఆర్.అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ,అమిత్ షాను కేంద్రమంత్రివర్గం నుండి తొలగించాలని వామపక్షాలు రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు సిపిఎం రేపల్లె పట్టణకమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద నిరసనలి జరిగింది .ఈ కార్యక్రమంలో సిపిఎం,జై భీమ్ పార్టీ నేతలు పాల్గొన్నారు..సిపిఎం రేపల్లె పట్టణకార్యదర్శి సిహెచ్. మణిలాల్ మాట్లాడుతూలి పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సాక్షాత్తూ రాజ్యసభలో అంబేద్కర్ పేరును ఉచ్ఛరిస్తూ చేసిన అహంకారపూరిత,అవమాన పూరిత వ్యాఖ్యలు చేయటం భారత రాజ్యాంగాన్ని తక్కువ చేయటానికి విస్మరించటానికి కుట్ర పూర్తవ్యాఖ్యలని వెంటనే కేంద్రం మంత్రివర్గం నుండి అమిత్ షాను తొలగించాలని డిమాండ్ చేశారు,75ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలోనే రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణం.ఇది అంబేద్కర్ గారిని అవమాననించడం కాదని మన దేశంలోని ప్రజాస్వామ్యాన్ని, లౌకికత్వాన్ని యావత్తు ప్రజలందరిని అవమానించడమే,అందుకు ఆయన తక్షణం క్షమాపణ చెప్పటంతో పాటు తన పదవి నుంచి వైదొలగాలి.ప్రజలందరినీ కూడగట్టాలి.అంబేద్కర్,అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అనటం ఫ్యాషనై పోయింది, దేవుడి పేరు స్మరిస్తే స్వర్గానికి వెళతారంటూ అంటు అంబేద్కర్ కి దేవుడికి లింకు పెట్టి ప్రజలను రెచ్చగొట్టేలా అమిత్ షా మాట్లాడటం తన మనువాద మతోన్మాద ధోరణిని బయటపెట్టుకున్నారనీ,అంబేద్కర్ పేరు ఉచ్ఛరించటమే నేరమన్నట్టుగా అసహనం ప్రదర్శించి,బిజెపి అసలు బుద్ధిని చూపించుకున్నారు.ప్రతిపక్షాలు అభ్యంతరం చెప్పినా ఆయన క్షమాపణ చెప్పాల్సింది పోయి విపక్షాలపై విరుచుకుపడ్డమే విధానంగా హెూంమంత్రి వ్యవహరించటం సిగ్గుచేటు.ఈ దేశంలో దళిత,గిరిజన ప్రజలపై మరియు మహిళలపై దుర్మార్గమైన దాడులు, అవమానాలు జరుగుతున్న ఏ మాత్రం మాట్లాడని ప్రధాని మోదీ వెనకేసుకురావటం దుర్మార్గం,బిజెపి దబాయింపు ధోరణికి పరాకాష్ట.ఈ తరహా పెత్తందారీ పోకడలు భారత రాజ్యాంగపు స్ఫూర్తికి ప్రమాదకరం. రాజ్యాంగబద్ధంగా ప్రాప్తించిన కేంద్ర హెూం మంత్రి పదవి నుంచి తక్షణమే తప్పుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం,జై భీమ్ పార్టీ,ప్రజాసంఘాల నేతలు కే.ఆశీర్వాదం,కే.రమేష్, జె.ధర్మరాజు, జి.కృష్ణప్రసాద్,కర్ర.బాబురావు, వెంకట్రావు,సుబ్బారావు,వై.నవీన్, యు.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు...

## జనవరి 3న అయ్యప్ప మహా పడిపూజకు ముమ్మరంగా ఏర్పాట్లు

### ఆలయ ఆవరణలో లక్ష 50వేల వ్యయంతో ఫ్లోరింగ్, అదనపు గదుల నిర్మాణాన్ని చేపట్టిన కేశం నాగరాజు గౌడ్

### జనవరి 3న అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

అమరచింత వనపర్తి జిల్లా డిసెంబర్ 30 జనం రిపోర్టర్: అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో జనవరి 3న, 32 వ అయ్యప్ప మహా పడిపూజ కోసం గురుస్వాములు స్వాములు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. గత 32 సంవత్సరాలుగా అయ్యప్ప ఆలయంలో మహా పడిపూజ కార్యక్రమాలను అయ్యప్ప స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ వచ్చారు. ఈ క్రమంలో దేవాలయ ప్రాంగణంలో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ తన సొంత ఖర్చుతో ఆలయంలో ఫ్లోరింగ్, అదనపు గది వంటి పనులను చేపట్టారు. ఈ పనుల కోసం ఆయన అయ్యప్ప స్వాములకు ఒక లక్షా 50 వేల రూపాయలను అందజేశారు. ఈ పనులు వేగవంతంగా కొనసాగుతున్నట్లు అయ్యప్ప స్వాములు కమలాకర్ గౌడ్, ముదిరాజ్ రమేష్, అంజి గౌడ్, రవికాంత్ తెలిపారు. కాగా సోమవారం ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఫ్లోరింగ్ పనులు అదనపు గది నిర్మాణం పనులు పూర్తయ్యాయని వారు తెలిపారు. అయ్యప్ప మహా పడిపూజలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు మహిళా భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కేశం నాగరాజు గౌడ్ కు అయ్యప్ప స్వాములు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఐ పార్టీ వందేళ్ళ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేద్దాం: కె.విజయ రాములు



/డిసెంబర్ 30(జనం రిపోర్టర్): సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం నల్లగొండ జిల్లాలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కె. విజయరాములు పిలుపునిచ్చారు. అమరచింత మునిసిపాలిటీ కేంద్రం నుండి సిపిఐ నాయకులు పెద్ద ఎత్తున నల్గొండ జిల్లాకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నల్లగొండలో బహిరంగ సభ ఏర్పాటు తో పాటు ప్రారంభ ఆవిర్భా వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. వంద సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీ పేదల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయ పోరాటాలు చేసి సమాజంలో అనేక మార్పులకు కారణ మైందన్నారు. వంద సంవత్సరాల క్రితం ఏ సిద్ధాంతంతో ప్రారంభమైందో అదే సిద్ధాంతాలకు కట్టుబడి నేటికీ నిలబడిన పార్టీ ఏదైనా ఉందంటే అది సిపిఐ మాత్రమే అని అన్నారు. నల్గొండ జిల్లాలో జరిగే బహిరంగ సభకు జిల్లా నుండి పెద్ద ఎత్తున సిపిఐ శ్రేణులు బయలుదేరి వెళుతున్నట్లు ఆయన. ఈనెల 26 నుండి 2025 డిసెంబర్ 26 వరకు ఈ ఉత్సవాలు దేశ రాష్ట్ర జిల్లా వ్యాప్తంగా జరుగుతాయని ఆయన తెలిపారూ. నల్గొండకు బయలుదేరిన వారిలో సిపిఐ నాయకులు అబ్రహం భాస్కర్ శంకర్ కుతుబ్ రఘు కథలప్ప శ్యాంసుందర్ తో పాటు పలువురు ఉన్నారు.

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజీనామా కోరుతూ ఆందోళన..




పొన్నూరు డిసెంబర్ 30. జనం రిపోర్టర్: జాతీయ వామపక్షాల పిలుపుమేరకు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని కోరుతూ సోమవారం పొన్నూరు అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి ఆరేటి రామారావు అధ్యక్షత వహించగా నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ బుజ్జి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండ లక్ష్మీనారాయణ. మాల మహాసభ నాయకులు చైతన్య , బీఎస్పీ నాయకులు కిషోర్ బాబు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అవమానకరమైన అప్రతిష్టాకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై దేశ వ్యాపితంగా ఆగ్రహావేశాలు పెల్లుబికినా నిరసనలు వెల్లువెత్తినా ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షా ను వెనకేసుకురావడం సిగ్గుచేటన్నారు. రాజ్యాంగం పెట్టిన బిక్షతోని తుక్కు ఐరన్ అమ్ముకొనే అమిత్ షా ఈరోజు మన దేశానికి హెూం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి పదవిని అనుభవించడం జరుగుతుందన్నారు. హెూం మంత్రిగా అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలు తప్పని ఒప్పుకొని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంపై పెద్ద పెట్టున వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్, సిపిఎం శాఖ కార్యదర్శి ప్రభుదాసు, సిపిఎం నాయకులు రమేష్ . సతీష్ గోవిందరాజులు, బాజీ, నాగరాజు, వీర రాఘవులు ,ప్రసాదు , వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూంశాఖమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

### డిమాండ్ చేసిన ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలు

### అమిత్ షా వ్యాఖ్యలను ఖండించిన ఉభయకమ్యూనిస్ట్ పార్టీలు

### డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు




(కనిగిరి డిసెంబర్ 30 జనంరిపోర్టర్ ): అంబేద్కర్ పట్ల అవమానకర పద్ధతిలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు క్షమాపణ చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవి కొండారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ డి మౌలాలి లు డిమాండ్ చేశారు. అమిత్ షా వాక్యాలను వ్యతిరేకిస్తూ సోమవారం కనిగిరి పట్టణంలో పీసీ కేశవరావు, జిపి రామారావు అధ్యక్షతన నిరసన ర్యాలీ చేపట్టగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ డి హనీఫ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ ప్రజలందరూ అత్యంత గౌరవంగా పిలవబడే వ్యక్తి, ప్రపంచ మేధావి అంబేద్కర్ పట్ల మత ఉన్మాద వైఖరిని ప్రదర్శిస్తూ అమిత్ షా మాట్లాడడం అత్యంత హేయమన్నారు. రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని ప్రవేశపెట్టడం కొరకు రాజ్యాంగ రచన కమిటీ కన్వీనర్ ని రాజ్యాంగాన్ని హేళనగా వ్యంగంగా తూలనాడటం క్షమించరాని నేరం అన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూసా వెంకటేశ్వర్లు, సిపిఐ సయ్యద్ యాసిన్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్ మాలకొండయ్య, బడుగు వెంకటేశ్వర్లు, కే మాల్యాద్రి, ఎస్కే బషీర, ఆర్ శివ, ఎన్ శ్రీను, కె.వి పిచ్చయ్య, పాండు, ఎన్ రవణమ్మ, ఏడుకొండలు, పి నరేంద్ర, రమణమ్మ, సిపిఐ నాయకులు సుబ్బారావు, జి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధనుర్మాసం సందర్భంగా16 వ పాశురం



రేపల్లె డిసెంబర్ 30 జనం రిపోర్టర్: ధనుర్మాసం సందర్భంగా స్థానిక ఉప్పుడిరోడ్డులో ఏం చేసినా శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తెల్లవారుజామున నాలుగు గంటల నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రధాన అర్చకులు తెలియజేశారు. భక్తులు తెల్లవారుజాము నుండి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అన్నారు ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు శ్లోకం చెబుతూ

నాయగనాయ్ నిన్టనన్దగోపనుడైయ
కోయిల్ కాప్పానే! కొడిత్తోన్టుమ్ తోరణ
వాశల్ కాప్పానే! మణిక్కదవమ్ తాళ్ తిఱవాయ్,
ఆయర్ శిఱుమియరో ముక్కుఱై అఱైపఱై
మాయన్ మణివణ్ణన్ నెన్నలే వాయ్ నేర్ న్దాన్‌బీ
తూయోమాయ్ వన్దోమ్, తుయలెళ పాడువాన్,
వాయాల్ మున్న మున్నమ్ మాత్తాదే, అమ్మా! నీ,
నేశ నిలైక్కదవమ్ నీక్కేలో రెమ్బావాయ్.

అనంతరం శ్లోకం యొక్క భావాన్ని భక్తులకు వివరించారు. - మాకందరకును ప్రభుడైన నందగోపుని యొక్క తిరుమాళిగను రక్షించువాడా! మమ్ము లోనికి పోనిమ్ము. మేము వ్రేపల్లెలో నుండు గొల్లపిల్లలము. స్వామిని దర్శింపవచ్చాము. పరిశుద్ధులమయి వచ్చాము. మణులతో కూడిన గడియను తెరువుము. మేము స్వామికి శరణాగతి చేసినవారము. గొల్లకులమయిన పుట్టిన అజ్ఞానులమైననూ స్వామి యందత్యధిక ప్రేమానురాగములు కలవారము. స్వామికి సుప్రభాతము పాడి మేలుకొలుప వచ్చినాము. గొల్లవంశంలో పుట్టిన మాకు ఆశ్చర్య గుణ చేష్ఠితుడును. ఇంద్రనీల మణివర్ణముగల శరీరము కలవాడును అగు శ్రీకృష్ణుడు మాకు 'పఱై' అను ధ్వనించెడు వాద్యము నిత్తునని నిన్ననే వాగ్దానము చేసినాడు. ఇప్పుడనన్య ప్రయోజనులమై స్వామి నిద్రలేచునట్లుగ సుప్రభాతమును పాడగా వచ్చాము. స్వామీ! నీ నోటితో వద్దని చెప్పకుము. మమ్ములను అడ్డుకొనక ధృడముగా బంధించిన తలుపు గడియను వెంటనే తెరిచి లోనికి పోనీయమని కావలి వానిని వేడుకొంటున్నారు.

అవతారిక:-ధనుర్మాస వ్రతంలోని రెండవ దశ పూర్తియై యీ 16వ మాలికతో మూడవ దశ ప్రారంభమౌతుంది. నిద్రిస్తున్న గోపికలనందరను మేల్కొలిపి, అందరను వ్రతగోష్ఠిలోనికి ఆహ్వానించి, వారందరితో కూడి నందగోపుని భవనానికి పోయి, అచట రాజభవనాన్ని రక్షిస్తున్న కావలివానిని లేపుచున్నారు. పెద్దలు చేయని పనిని చేయమని' కదా ప్రతిజ్ఞ. దానినాచరించుతూ ద్వారపాలకుని లోనికి పోనిమ్మని వేడుకున్నారు. భాగవతుల పురస్కరించుకొని కార్యములను చేయనిచో అనగా క్రమమును తప్పినచో, శూర్పణఖవలె పరాభవము నొందవలసిందేకదా! అనగా పురుషకారమును పురస్కరించుకొనకుండ పెరుమాళ్లను ఆశ్రయింపరాదని తెలియవలెను కదా! భగవంతుని చేరటానికి ముందు ఆచార్యు నాశ్రయించవలెను కదా! నిరహంకారులై ఆచార్యునాశ్రయించినవారికి పరమాత్మ తానే స్వయంగా జ్ఞానాన్ని కలిగిస్తాడు. కనుక గోపికలు ముందు ద్వారపాలకుని వేడుకొన్నారు. అటుపై నందగోపుని ఆశ్రయించి అతనిద్వారా శ్రీకృష్ణపరమాత్మను పొందే క్రమాన్ని పాటిస్తున్నారు. దేవాలయానికి వెళ్ళి స్వామిని తిన్నగా దర్శించరాదని పెద్దల సూక్తి, మొదట క్షేత్రపాలకుని దర్శించాలి. పిదప ద్వారపాలకులను ఆ తర్వాత అమ్మవారినీ సేవించి అటు తర్వాతనే స్వామి దర్శనం చేసుకోవాలనే నియమం వుంది. మనస్సునదుపులో వుంచుకొని ఆత్మస్వరూపుడైన ఆ పరమాత్మను ఉపాసించాలని ఆండాళ్ తల్లి మనకు చెప్తున్నది (పాశు రంలో)

# కలెక్టరేట్ ఉండి నియోజకవర్గం తరలిపోనుందా..?

### స్పందించిన శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు...

### కలెక్టరేట్ తరలిస్తే తప్పదు పోరుబాట...

### హెచ్చరించిన మండలి చైర్మన్ మోషేన్ రాజు..



భీమవరం డిసెంబర్ 30 జనం రిపోర్టర్: రాష్ట్రంలోని జిల్లాల పునర్విభజనలో భాగంగా గత వైసిపి ప్రభుత్వం 13 జిల్లాలను 26 జిల్లాలుగా మారుస్తూ గెజిట్ చేసింది. ఇందులో భాగంగానే నూతన పశ్చిమగోదావరి జిల్లా ఏడు నియోజకవర్గాలతో ఏర్పడింది. అయితే పశ్చిమగోదావరి జిల్లా కేంద్రంగా నరసాపురం లో కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ముందుగా ఆనాటి వైసిపి ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్న గ్రంధి శ్రీనివాస్, మండలి చైర్మన్ మోషేన్ రాజులు అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై ఒత్తిడి తీసుకువచ్చి ఏడు నియోజకవర్గాలకు అందుబాటులో ఉండే విధంగా భీమవరంలో కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలతో పాటుగా మిగిలిన కార్యాలయాలను కూడా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకున్నారు. అయితే నేడు కలెక్టరేట్ ఉండి నియోజకవర్గం పరిధిలోని కాళ్ల మండలం పెదఅమిరంకు తరలి వెళ్లే విధంగా అధికార పార్టీ ప్రజాప్రతినిధుల ఒత్తిడితో అధికారులు వేగవంతంగా చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం భీమవరంలో తన కార్యాలయంలో శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు మీడియా సమావేశం నిర్వహించి కలెక్టరేట్ ను ఉండి నియోజకవర్గానికి తరలిస్తే ప్రజలతో పాటు తాను కూడా ఉద్యమిస్తానని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత పాత పశ్చిమగోదావరి ఉమ్మడి జిల్లాను విడగొట్టి నూతనంగా పశ్చిమగోదావరి జిల్లాను ఏర్పాటు చేసినప్పుడు 19 మండలాలతో నాలుగు సబ్ డివిజన్లతో జిల్లాకు అన్ని వైపుల నుండి భౌగోళికంగా మధ్య ఉండే పెద్ద పట్టణం భీమవరం ను జిల్లా కేంద్రంగా నిర్ణయిస్తూ 2022 ఏప్రిల్ 22న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జీవోను విడుదల చేసిందన్నారు. ఆనాడు పక్కా భవనాలు లేవు కాబట్టి గతంలో చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్ ఉన్న భవనం అద్దెకు తీసుకుని కలెక్టరేట్ గా అక్కడి నుండి ప్రభుత్వం పనిచేయడం ప్రారంభించిందన్నారు. తర్వాత 2023 మార్చి 20వ తేదీన జీవో ఎంఎస్ 124 ద్వారా గునుపూడిలోని 15 ఎకరాల భూమిలో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ తో కలెక్టరేట్ నిర్మాణం చేయాలని నిర్ణయించినట్లు మోషేన్ రాజు తెలిపారు. అయితే నేడు భవనాలు నిర్మాణం ప్రారంభిస్తారు అక్కడ నుండి పరిపాలన చేస్తారు అని భావిస్తున్న తరుణంలో కాళ్ళ మండలంలో మూడు నాలుగు ఎకరాల్లో జిల్లా అధికారులు కలెక్టరేట్ భవనాలు నిర్మించడానికి సర్వే చేశారని వస్తున్న వార్తలు భీమవరం నియోజకవర్గ ప్రజలను విస్మయమునకు గురి చేసా యన్నారు . భీమవరం కేంద్రంగా అన్ని సౌకర్యాలతో పాలన జరుగుతుండగా నేడు కొత్తగా ఉండి నియోజకవర్గంలోకి కలెక్టరేట్ పరిపాలన భవనాలను తీసుకెళ్లాలని ప్రభుత్వానికి చెందినవారు ఆలోచన చేస్తున్నారని తెలియడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని అన్నారు. దీనిపై నేడు కేంద్ర మంత్రిగా ఉన్న ఎంపీ భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు ఒక స్పష్టతను ఇవ్వవలసిందిగా కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ భీమవరంలోనే కలెక్టరేట్ ఉండాలని జిల్లా కేంద్రంగా ఉండాలని లేదంటే తాము, తమ ప్రజలు ఒప్పుకోరని మోషేన్ రాజు స్పష్టం చేశారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో నరసాపురం పట్నంను జిల్లా కేంద్రంగా చేయాలని ప్రతిపాదనలు వస్తే గతంలో తాను ,ఆనాటి శాసనసభ్యులు భీమవరం ను జిల్లా కేంద్రం చేయాలని విజ్ఞప్తి చేసి గట్టిగా పట్టుబట్టామనని గుర్తు చేశారు.. నేడు పాలకులు కలెక్టరేట్ మార్చాలన్న ఆలోచనలను మానుకోవాలని, లేదంటే జిల్లా కేంద్రంను కాపాడుకోవడానికి భీమవరం నియోజకవర్గ ప్రజలు అన్ని అవకాశాలను చివరి వరకు వినియోగించుకుని ముందుకు వెళతారని ఆయన తెలియజేశారు.


## నవాబుపేట్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో త్రాగడానికి నీళ్లు లేక తల్లడిల్లుతున్న ప్రజలు పట్టించుకోని ఆర్టీసీ అధికారులు..!!

### వేసిన నెల రోజులకే కుప్పకూలిన బోరు

### బోరు వేశామని నామమాత్రంగా చూపుతున్న డిఎం అరుణ..!!

### నామమాత్రంగా బోరులు వేశారు బాత్రూములో నీళ్లు లేక ప్రజల ఇబ్బందులు పట్టించుకోని ఆర్టీసీ అధికారులు..!!







వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ డిసెంబర్ 30( జనం రిపోర్టర్): నవాబుపేట మండల కేంద్రంలోని ఎక్కడలేని బస్టాండ్ ఆవరణ నవాబుపేట మండల కేంద్రంలోని 2.30. రెండు ఎకరాల కుంటలు ఉన్న సందర్భంగా దానిని పట్టించుకునే అధికారులు లేరని ఆయా పేర్కొన్నారువికారాబాద్ జిల్లా లో ఎక్కడి లేని స్థలాన్ని నవాబుపేట మండల కేంద్రంలోని ఆర్టీసీకి స్థలాన్ని నిర్వహించారు. మహిళలకు త్రాగడానికి నీళ్లు లేవు మహిళలు బాత్రూమ్లకు వెళ్లడానికి నీళ్లు అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్న మహిళలు. ఆర్టీసీ డిఎం అరుణకు ఎన్నిసార్లు విన్నవించినా ఈరోజు రేపు చేస్తామని మాటలతో సమయాన్ని పూర్తి జరుపుతున్నారు . నామమాత్రంగా ఉన్న బస్టాండ్ ను సౌకర్యాలను నిర్వహించడానికి ప్రభుత్వం నిధులు కేటాయించిన ఎడల నిధులతో కంటికి కనిపించే విధంగా పనులు చేస్తున్నారు తప్ప ప్రజలకు ఉపయోగపడే విధంగా లేదని ఆయా ప్రజలు చేరుకుంటున్నారు.పనులు జరగక ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గత 3.. నెల క్రితం ప్రభుత్వ ఆదేశాల మేరకు నాలుగు లక్షల రూపాయలను ఆర్టీసీ బస్టాండ్కు కేటాయించారు. సేకరించిన డబ్బులతో నామమాత్రంగా పనులు చేసి చేతులు దులుపుకున్న వైన్యం బోరు వేసిన నెల రోజులకే బోరు బావి కుప్పకూలి నీరు రావడంలేదని ఆయా ప్రజలు పేర్కొంటున్నారు. ఆర్టీసీ డిఎం అరుణకు ఫోన్ చేసి సమాచారం అడిగితే బోరు కుప్పకూలిపోయినది మళ్లీ దానిని బోరు మోటర్ ద్వారా కడిగించినట్లయితే బోరు మంచిగా అవుతుందని ఆమె అన్నారు దానిని వెంటనే వారం రోజు లోపల చేయిస్తామని గత నెల క్రితం ఆమె ఇచ్చారు. ఇచ్చిన ఆమె గడువు దాటిపోయిన వెంటనే మళ్ళీ ఆమెకు ఫోన్ చేసి సమాచారం అడిగితే ఈరోజు రేపు చేయిస్తానని ఏం అరుణ అన్నారు. మళ్లీ గత వారం రోజులు తర్వాత ఫోన్ చేసి మాట్లాడితే నేను బిజీగా ఉన్నాను తర్వాత చేస్తానని కల్లబొల్లి మాటలతో ఫోన్ కట్ చేశారు. ఆ తర్వాత మళ్లీ రెండు రోజుల తర్వాత మళ్లీ కాల్ చేసి మాట్లాడితే గత రెండు రోజులలో పని చేస్తామని అన్నారు.హామీలు ఇస్తున్నారు తప్ప పని చేయించడం లేదని ఆయా రాకపోకల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మహిళలకు బాత్రూంకు వెళ్లడానికి నీళ్లు లేక ఇబ్బందులపాలతో గురవుతున్నామని ఆయా మహిళలు వేడుకుంటున్నారు. ఆర్టీసీ డిఎం అరుణ కూడా మాతోటి మహిళను కదా కనీసం ఆమెకు తోటి మహిళలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆలోచన లేకపోవడం ఏమిటని ఎన్నిసార్లు విన్నవించిన ఆమెకు అర్థం కావడం లేదని అన్నారు. మమ్ములను ఆమె మా తోటి ఆడపిల్లనే కదా ఎందుకు నవాబుపేట బస్టాండ్ లో నామమాత్రంగా బోరు వేశారుత్రాగడానికి నీళ్లు లేక బస్టాండ్ లోకి వచ్చిన వారంతా పడుతున్నారు నామమాత్రంగా నల్లాలు వేశారు కానీ నీళ్లు రాకపోవడంతో ఎవరికి చెప్పారు ఏమి చేయాలో అని ఉన్న బస్టాండ్ మహిళలు బాత్రూంకు వెళ్లడానికి నీళ్లు లేక ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. మా బాధ ఎవరు తీరుస్తారు ఎవరికి చెప్పుకోవాలి అనే ఉద్దేశంతో ఆర్టీసీ అధికారులు కనీసం మాకు బాత్రూంకు వెళ్లడానికి నీళ్లు వచ్చే విధంగా చేయాలని మరియు ఉన్న బోరు రిపేర్ చేసిబోరును సరిచేసి నీళ్లు వచ్చే విధంగా చేయాలని ఆయా ప్రజలు వేడుకుంటున్నారు. వేసిన నల్లాలు పేరుకు మాత్రమే కంటిచూపు కనబడుతున్నాయి. చూడటానికి రెండు నల్లాలు ఉన్నాయి కానీ తిప్పగానే నీళ్లు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి బోరు మోటర్ నూతనంగా వేయించి, విద్యుత్ ద్వారా ట్యూబ్ లైట్లు ఫ్యాన్లు వేయించారు కానీ దాహం వేసి వీళ్ళు త్రాగుదామంటే నీళ్లు లేక ఏమి చేయాలో ఎవరికి చెప్పాలో అర్థం కాక స తమతమవుతున్న ప్రజలు, అందుకు పై అధికారులు స్పందించి మరియుఆర్టీసీ అధికారులు మా పైన దయ ఉంచి ఈ బస్టాండ్ ఆవరణలో ఉన్న సమస్యలు లేకుండా త్రాగడానికి నీళ్లు వెళ్లడానికి బాత్రూంలు సరిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా ప్రజలు వేడుకుంటున్నారూ..

వికారాబాద్ జిల్లా డిపో మేనేజర్ అరుణ

నవాబుపేట బస్టాండ్ ఆవరణలో ఉన్న సమస్యలను త్వరలోనే నెరవేరుస్తాం. వికారాబాద్ డిపో మేనేజర్ అరుణ..!!

నవాబుపేట్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న వాటర్ సమస్యలను వెంటనే తీరుస్తామని వికారాబాద్ ఆర్టీసీ డి ఎం అరుణ అన్నారు. మహిళలకు ఉన్న ఇబ్బందులను బాత్రూంలను రిపేర్ చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా చేస్తామని అన్నారు.

# అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర రక్షణ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయండి

### అంబేద్కర్ విగ్రహం ముందువామపక్షాల పార్టీలఆధ్వర్యంలో నిరసన



అమరచింత వనపర్తి డిసెంబర్ 30 జనం రిపోర్టర్: పార్లమెంటు నిండు సభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించిన హెూం శాఖ మంత్రి అమిత్ షాను పార్లమెంటు సభ్యత్వం నుండి భారతరత్ చేయాలని వామపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలు నిరసిస్తూ సోమవారం అమర్చిత మునిసిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కె రాజన్న, సి రాజు, సిపిఎం మండల కార్యదర్శి జిఎస్ గోపి, జిల్లా నాయకులు బి వెంకటేష్ సిపిఐ మండల నాయకులు శ్యాంసుందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనల సందర్భంగా అమరచింత మండల కేంద్రంలో నిరసన నిండు పార్లమెంటు సమావేశంలో సహెూదర పార్లమెంటు సభ్యులు ప్రశ్నలు అడుగుతే కేంద్ర రక్షణ మంత్రి అమిత్ షా సమాధానం చెప్పలేక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను అవహేళన చేస్తూ మాట్లాడి ఇప్పటికీ చాలా రోజులు అయినప్పటికీ ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఆయన రాజ్యాంగం ప్రకారం పార్లమెంటు సభ్యుడు అయ్యాడు ఆయన ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంలో రాజ్యాంగంపై ప్రమాణం చేసి ఈ భారత దేశ రాజ్యాంగాన్ని కాపాడుతానని ప్రమాణస్వీకారం చేశారు. కానీ రాజ్యాంగంపై అయిన కున్న కక్కుర్తి పార్లమెంటులో బయటపడిందని ఆరోపించారు. భారతదేశంలో న్యాయాన్ని పరిరక్షించాల్సిన మంత్రి ఈ పద్ధతిలో మాట్లాడడం సరికాదు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలని ఉద్దేశంతోనే ఈ పద్ధతిలో మాట్లాడుతున్న పరిస్థితి కొనసాగుతుంది దేశంలో ఎవరైనా రాజ్యాంగంపై అవహేళన చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర రక్షణ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు సామెలు, మస్లమని, కురుమన్న సత్యనారాయణ, సిపిఎం మండల నాయకులు అజయ్, రాఘవేంద్ర, చంటి, సిపిఐ నాయకులు ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలిపారు...!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 30 (జనం రిపోర్టర్): సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ అదనపు కలెక్టర్ (స్తానిక సమస్థలు )సుదీర్, ఆర్డిఓ వాసు చంద్ర గార్లతో కలిసి స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం (79) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో, జిల్లా అధికారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులపై సామాజిక తనిఖీ

రేపల్లె డిసెంబర్ 30 జనం రిపోర్టర్: రేపల్లె మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు 9 కోట్లు విలువైన పనులు జరిగాయని మెటీరియల్ కాంపౌండ్ కింద రెండు కోట్లు జరిగాయని వీటిపై సామాజిక తనిఖీ బృందం తనిఖీ చేశారని దోమ పిడి విజయలక్ష్మి తెలియజేశారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దోమ పిడి మాట్లాడుతూ మొత్తం 11 కోట్ల విలువైన పనులు జరిగాయని దీనిపై సామాజిక తనిఖీ బృందం తనిఖీ చేయగా పదేవేదిక ద్వారా సామాజిక తనిఖీ బృందం యొక్క పనితీరును పరిశీలించడం జరిగింది అన్నారు దీనిలో భాగంగా చిన్నచిన్న అవకతవకలు జరిగినట్టు సామాజిక బృందం నిర్ధారించిందని దీనిపై 62,000 మేర రికవరీకి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆమె తెలియజేశారు. రేపల్లె మండలం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనకి 17వ విడత ప్రజా వేదిక నిర్వహించడం జరిగినది. ఈ ప్రజా వేదికక దోమ పిడి విజయలక్ష్మి , , ఏపీ డి సువార్త , ఎంపీడీవో శోభారాణి గా, డి వివో శోభన్ బాబు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది పాల్గొనడం జరిగినది

## సదర్‌లాండ్ గ్లోబల్ సర్వీసెస్‌కు 103 మంది విద్యార్థులు ఎంపిక



వేటపాలెం డిసెంబర్ 30( జనవరి రిపోర్టర్): సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల ప్రముఖ సదర్‌ల్యాండ్ గ్లోబల్ సర్వీసెస్‌కు 103 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు సంయుక్తముగా సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 2001లో స్థాపించబడి ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, న్యూఢిల్లీ వారి గుర్తింపు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, కాకినాడ వారి శాశ్వత గుర్తింపు, . నేషనల్ బోర్డ్ అఫ్ ఎక్రిడిటేషన్ వారిచే 3 సార్లు గుర్తింపు, నాక్ వారిచే 2 సార్లు 'ఎ' గ్రేడ్ గుర్తింపు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ వారిచే 2 (యఫ్) మరియు 12(బి) ద్వారా గుర్తింపు స్వయం ప్రతిపత్తి కళాశాలగా గుర్%ా

## విద్యుత్ శాఖ ఏడి రఘు తో కలిసి పలు కాలనీలలో సమస్యలను వివరిస్తున్న ఆకుల బాబు



నార్పల /డిసెంబర్ 30(జనం రిపోర్టర్): మండల కేంద్రంలోని ఆకుల సూర్య ప్రకాష్ కాలనీ జంగాల కాలనీ చైతన్య కాలనీ మరియు ఇందిరమ్మ కాలనీ సిపిఐ కాలనీలలోని విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఏడి రఘు తో కలిసి నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు) ఆయా కాలనీలలోకి నేరుగా వెళ్లి విద్యుత్ పోల్స్ లేక విద్యుత్ లైన్స్ కిందకి ఉండి చాలా ప్రమాదకరంగా ఉన్నాయని అలాగే కాలనీలలో విద్యుత్ వీక్ గా ఉందని తెలిపారు. ఆయన స్పందించి వెంటనే మేము మా పై అధికారులకు సమస్య వివరించి తొందరలో ఈ సమస్యలను పరిష్కారించేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## బాధితున్ని పరామర్శించిన వైసిపి ఇన్చార్జ్ డాక్టర్ ఈ ఊరి గణేష్



రేపల్లె డిసెంబర్ 30 జనం రిపోర్టర్ : మండలంలోని మోర్తోట పంచాయతీ శివారు కనగల వారి పాలెం కి చెందిన వైసిపి నాయకులు కోలా వర్ర వైస్ప్రెసిడెంట్ వలన కాలికి గాయంతో బాధపడుతున్నారని తెలుసుకుని రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డా"ఈవూరు గణేష్ పరామర్శించారు ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ అధైర్య పడద్దని నీకు అండగా నేనున్నానంటూ ఆయనకు ధైర్యం చెప్పారు వీరి వెంట వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మేడికొండ అనిల్ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

వెల్గటూర్ /డిసెంబర్ 30(జనం రిపోర్టర్): గౌరవ జగిత్యాల ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈ నూతన సంవత్సర సందర్భంగా ప్రత్యేక బృందాలతో వెల్గటూర్ మరియు ఎండపల్లి మండలాల్లో పెట్రోలింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. డిసెంబర్ 31 న నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికే సమయంలో యువత నిర్దేశించిన సమయపాలన పాటించాలని మద్యం మత్తులో వాహనాలు నడిపిన త్రిబుల్ రైడింగ్ చేసిన ఓవర్‌స్పీడ్, %ఇటీ% పెట్టడం లాంటి కార్యక్రమాలు చేస్తే చట్ట రీత్యా చర్య తీసుకోవడం జరుగును. మైనర్లు బండి డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఈ సందర్భంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుచున్నాం. వైన్ షాపులు కూడా ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి మూసివేయాలి. చదువుకునే విద్యార్థులు నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలను అతిక్రమించి ప్రవర్తిస్తే కేసులు పాలు కాకుండా వారి భవిష్యత్తు ఇబ్బంది అవుతుంది. వెల్గటూర్ మరియు ఎండపల్లి గ్రామస్తులందరికీ ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు.

## కేంద్ర హోంమంత్రి రాజీనామా చేయాలి



నార్పల /డిసెంబర్ 30(జనం రిపోర్టర్): మండల కేంద్రంలో కేంద్ర హోంమంత్రి రాజీనామా చేయాలని సిపిఐ నాయకులు అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ సర్కిల్ వరకు రాస్తారో ఒక చేసి నిరసన తెలియజేయడం జరిగింది నార్పల మండల కార్యదర్శి గంగాధర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ సింగనమల నియోజకవర్గం కార్యదర్శి పి నారాయణస్వామి మాట్లాడుతూ అంబేద్కర్ ఉద్దేశించి కేంద్ర హోం మంత్రి అంబేద్కర్ అని పదేపదే తలుస్తున్నారు దేవుని పేరు తలిస్తే మీకు స్వర్గం లభిస్తుందని అమిత్ షా అనడం హేయమైన చర్యగా మేము భావిస్తున్నామని ఇందుకు వెంటనే కేంద్ర హోమ్ మంత్రి క్షమాపణ చెప్పాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నార్పల మండల కేంద్రంలో గాంధీ సర్కిల్లో పెద్ద ఎత్తున నిరసన తెలియజేయడం జరిగింది కేంద్ర హోం మంత్రి వెంటనే రాజీనామా చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గంగాధర్ సహాయ కార్యదర్శి వాసు రామాంజి పార్టీ సీనియర్ నాయకులు నాగరాజు సుధాకర్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్ద పెద్దయ్య నారాయణప్ప సూరి తిరుపతమ్మ ఐను పార్వతమ్మ జెలిన అల్లాఫ్ మారుతి హక్కుల తదితరులు పాల్గొన్నారు


## నూతన సంవత్సర వేడుకలపై ఆంక్ష - నవాబుపేట్ ఎస్ ఐ అరుణ్ కుమార్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ డిసెంబర్ 30 ( జనం రిపోర్టర్):- నవాబుపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నూతన సంవత్సర శుభ సందర్భంగా సోమవారం నవాబుపేట్ ఎస్సై అరుణ్ కుమార్ మాట్లాడుతూ కొత్త ఏడాది సమీపిస్తోంది... యువత మొత్తం పార్టీలకు సిద్ధమవుతోంది. ఇలాంటి సంబరాల సమయంలో విషాద ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే న్యూ ఇయర్ సందర్భంగా పార్టీలకు సంబంధించి పబ్బులు, క్లబ్బులతో పాటు.. పౌరులకు కీలక సూచనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నవాబు పేట్ పోలీసులు ఆయా గ్రామాల ప్రజలకు , నవాబుపేట్ మండల పరిధిలోని ఫామ్ హౌస్ లలో వెంచర్లలో , నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించే కార్యక్రమ నిర్వాహకులకు మార్గదర్శకాలు జారీ చేశారు. వీటిని కచ్చితంగా అనుసరించాలని...లేకపోతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ డిసెంబర్ 31వ తేదీ రాత్రి నిర్వహించే వేడుకలపై...ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆంక్షలు పెడుతున్నట్లు ఎస్ ఐ కె అరుణ్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ డిసెంబర్ 31వ తేదీన రాత్రి నిర్వహించే వేడుకలపై... ప్రజల భద్రత దృష్టిలో ఉంచుకొని ఆంక్షలు పెడుతున్నట్లు నవాబుపేట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ అరుణ్ కుమార్ వెల్లడించారు. వేడుకలు అందరికీ ఆమోదయ యోగంగా, అల్లాదకరంగా ఆరోగ్యంగా రైతంగా ఉండాలని కోరారు. ప్రజలు ఈ విషయంలో పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పలు నిబంధనలను పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సూచనలు పాటించకపోతే కఠినమనే చర్యలు ఉంటాయని తెలిపారు. సూచనలు పాటించకపోతే కఠినమైన చర్యలు ఉంటాయి.. నవాబుపేట ఎస్సై అరుణ్ కుమార్.. అర్ధరాత్రి రోడ్లపై వేడుకలకు అనుమతులు లేవు వాహనాలు నడిపేవారు నిర్లక్ష్యంగా అతివేగంగా నడపకూడదు ట్రిపుల్ రైడింగ్ పూర్తిగా నిషేధం మద్యం సేవించి వానలు నడపరాదు

గుంపులు గుంపులుగా రొంప చీరకూడదు కేకలు కేకలు వేస్తూ అల్లర్లు చేయరాదు రాత్రివేళల్లో కేకలు వేస్తూ తిరగకూడదు కఠినమైన చర్యలు తప్పవు జిగ్ జాగ్ డ్రైవింగ్ ట్రిపుల్ డ్రైవింగ్ సెల్ ఫోన్ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పెద్ద శబ్దాలతో చేస్తే కేసు నమోదు.. నూతన సంవత్సర శుభాకాంక్షలు పేరుతో మహిళలతో అసభ్యంగా ప్రవర్తించకూడదు. డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు వాహనాలు ఇస్తే యజమానులపై క్రిమినల్ కేసు హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే కేసులు.

## వికారాబాద్ లో ముగ్గురు నకిలీ వైద్యులు ఆర్ఎంపీలు అరెస్ట్..



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30( జనం రిపోర్టర్):- వికారాబాద్ జిల్లాలో గత నెలలో తెలంగాణ వైద్య మండలి అధికారులు తనిఖీలు జరిపిన తరువాత అర్హత కి మించి వైద్యం చేస్తున్న నకిలీ వైద్యులు అయిన ఆర్ఎంపీ లను గుర్తించి ఎన్ ఎం సి చట్టం ప్రకారం ఫిర్యాదు చేయడం జరిగింది. 28-12-2024 న వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో నిందితులు రాయల్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకుడు -జి.నాగేందర్ , శ్రీ విష్ణు క్లినిక్ నిర్వాహకుడు -కె నాగయ్య , దీపిక ఫస్ట్ ఎయిడ్ సెంటర్ - ఎం.దానప్ప లని అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపినట్లు టీజీఎంసీ వైస్ చైర్మన్ డా జి శ్రీనివాస్ తెలియ చేశారు. ఆర్ఎంపి / పీఎంపీ లు అసలు డాక్టర్లు కాదని వారికి వైద్యపరంగా ఎటువంటి అవగాహన ఉండదని ఆశాస్త్రీయంగా వారు ఇచ్చే ఆంటిబయోటిక్, స్టేరోయిడ్స్ వంటి మందులు వాడి ప్రజలు మోసపోవద్దని టీజీఎంసీ పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డా నరేష్ కుమార్ తెలియ చేశారు. నకిలీ వైద్యుల సెంటర్ లని వికారాబాద్ సీఐ భీమా కుమార్, టీజీఎంసి విజిలన్స్ ఆఫీసర్ తో కలిసి సందర్శించి ఆయా ఫస్ట్ ఎయిడ్ సెంటర్ లని సీజ్ చేశారు.

## అమీత్ షా పై చర్యలు చేపట్టాలని సిపిఎం నిరసన



రాజవొమ్మంగి **/డిసెంబర్ 30(జనం రిపోర్టర్):** అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఇటీవల రాజ్యసభ సమావేశంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లోతా రామారావు హాజరై మాట్లాడారు పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌పై అమిత్ షా అహంకారపూరిత, అవమానకరంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. అంబేద్కర్ కేవలం ఒక సామాజిక వర్గానికే కాదు, యావత్తు భారతదేశానికి మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. 75 ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలో రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా ఎన్నికైన పాలకులు ఆ రాజ్యాంగ రూపకర్తలపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు తక్షణం కేంద్ర ప్రభుత్వం హోం మంత్రి పదవి నుండి తొలగించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిమకు అమీత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొండ్ల సూరిబాబు, పార్టీ మండల నాయకులు పి పాపారావు, టి శ్రీను, రామరాజు, సింగిరెడ్డి అచ్చారావ్, బుడమ బాబురావు, కుంజం జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి వామపక్షాల డిమాండ్...




రామగుండం **/డిసెంబర్ 30(జనం రిపోర్టర్):** గోదావరిఖనిలో వామపక్షాల దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత, నిమ్న కులాల ఆశాజ్యోతి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ, పేదల బతుకులు మారడానికి హక్కులు కల్పించడానికి అనేక ప్రజాస్వామ్య విలువలను ఆత్మ గౌరవాన్ని పెంపొందించే విధంగా భారత దేశ రాజ్యాంగాన్ని నిర్మించి, భారత ప్రజలకి దిక్సూచిలా తన స్వరంతో పేదలకు అండగా ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానిస్తూ, దేవుడికి మొక్కిన పుణ్యముంటది అంబేద్కర్ కి మొక్కటం వల్ల ప్రయోజనం లేదని అనుచిత వ్యాఖ్యానాలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలోసోమవారం రోజున దేశవ్యాప్త పిలుపులో భాగంగా గోదావరిఖని మున్సిపల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, అనంతరం చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వై.యాకయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తో కల రమేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా నాయకులు ఐ క్రిష్ణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గం జిల్లా కార్యదర్శి కె విశ్వనాథ్ పాల్గొని మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ మీద వ్యతిరేకతతో ఆర్ఎస్ఎస్ పనిచేస్తున్నది దాని కుట్రలో భాగంగానే బాబాసాహెబ్ అంబేద్కర్ అవమానపరిచే విధంగా కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడాడు. ఒక్క క్షణం కూడా కేంద్ర మంత్రి పదవిలో ఉండే



అర్హత అమిత్ షా కి లేదు. తక్షణమే బిజెపి ప్రభుత్వం కేంద్ర మంత్రిపై చర్యలు తీసుకొని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వామపక్షాల నేతలు వేల్పుల కుమారస్వామి, మహేశ్వరి, ఈదునూరి నరేష్, తూళ్ళ శంకర్, ఎల్ భీమయ్య, ఏ. మహేశ్వరి, ఇనుగాల రాజేశ్వర్, ఈ.రాజేందర్, దామక లచ్చన్న, బిక్షపతి, నర్సయ్య, శివ, సతీష్, రాజయ్య, సమీర్, శ్రీనివాస్, దీప, సుజాత, మహేశ్వరి, వాణి, అంజలి, కలువల రాయమల్లు, ప్రసాద్, గుండేటి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో 65వ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



డిసెంబర్ 30 పొదిలి జనం రిపోర్టర్: నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి దివ్యాంగులకు మరియు నిరుపేదలకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న విషయం తెలిసిందే డిసెంబర్ 3 ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని భవిత దివ్యాంగుల పాఠశాలలో దివ్యాంగ విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా 65 వ ప్రపంచ దివ్యంగుల దినోత్సవం జరిపారు అనంతరం పిల్లలకు ఉపాధ్యాయులకు మంచి భోజనం పెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు

## ఐటిడిఎ పాలకవర్గ సమావేశం నిర్వహించాలి



రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి, డిసెంబర్ 30 జనం రిపోర్టర్: అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటిడిఎ ఉన్నతాధికారులు పాలకవర్గ సమావేశం నిర్వహించాలని రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మి డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో భాగంగా ఆమె సోమవారం పాత్రికేయులు సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రంపచోడవరం డివిజన్ పరిధిలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలుపై చర్చించి సమస్యలు పరిష్కారదిశగా అడుగులు వేస్తూ ఐటిడిఎ చేస్తున్న కార్యకలాపాలు అందరికీ తెలిసేలా చర్యలు చేపట్టాలని, ప్రతి మూడు నెలలకోసారి ఐటిడిఎ పాలకవర్గం సమావేశం నిర్వహించాలని ఆమె కోరారు

## వీర వనిత ఒనకె ఓబవ్వ తృతీయ జయంతోత్సవం ఘనంగా నిర్వహించిదాం



గుడిబండ డిసెంబర్ 30 జనంరి పోర్టర్: మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో మాల మహానాడు సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి మాల మహానాడు సంఘం అధ్యక్షులు బి.ఆర్ . పాండు రంగమూర్తి అధ్యక్షతన వీరవనిత ఒనకె ఓబవ్వ తృతీయ జయంతోత్సవం 2025 జనవరి 19 తేది నా ఘనంగా నిర్వహించాలని ఐదు మండలాల మాల కులస్థుల కుటుంబ సభ్యులందరూ చర్చించి ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమానికి తాల్లూకా అధ్యక్షులు బి.ఆర్ పాండురంగమూర్తి, కార్యదర్శి కె.సోముకుమార్, సలహాదారులు కె.బసవరాజు, ఐదు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు ఎం.నరసింహామూర్తి, జి.కృష్ణమూర్తి, ఎం.ఆర్.మూర్తి, టీ.గోవిందరాజు, రాళ్లపల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఎం.నాగరాజు, ఎం.గంగాధర, ఎ.చోక్కణ్ణ, హెచ్.రాజు, మంజునాథ్ హనుమంతరాయప్ప ,నరసింహామూర్తి, కె.నాగరాజు, శ్రీనివాస్, రాజశేఖర్, ఆర్. మల్లికార్జునయ్య, తిప్పేస్వామి, ఎం.సోమన్న, రమేష్, హనుమంతరాయప్ప, రంగధామ, బాబు, గోపాలప్ప మున్నగువారు ప్రతి గ్రామం నుండి హాజరైనట్లు, మాల మాహానాడు మండల ప్రధాన కార్యదర్శి .టీ గోవిందరాజు తెలిపారు

## పచ్చదనంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదాం

**బొకేలు, గ్రిటింగ్ లు వద్దు మొక్కలతో రాండి**

**కార్యకర్తలకు పిలుపునిచ్చిన ఇంచార్జి దద్దాల**

**వినూత్న కార్యక్రమానికి నాంది పలికిన దద్దాల నారాయణ యాదవ్**



(కనిగిరి డిసెంబర్ 30 జనంరిపోర్టర్ ): 2025 న్యుఇయర్ వేడుకలు పచ్చదనంతో జరుపుకుందామని కనిగిరినియోజకవర్గం వైసీపీ ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ వైసీపీ కార్యకర్తలకు సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపడాలనే ఉద్దేశ్యంతో వినూత్న నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. జనవరి ఒకటవతేదీ తన దగ్గరకు వచ్చే నాయకులుగాని కార్యకర్తలుగాని బొకేలు, గ్రిటింగ్ కు బదులు మొక్కలు, నాట్ పుస్తకాలు తీసుకరావాలని కోరారు. తద్వారా వచ్చే మొక్కలను పాఠశాలల్లో నాటడం, నోట్ పుస్తకాలు హాస్టల్స్ లో చదువుకునే విద్యార్థులకు పంపిణీచెయ్యడం జరుగుతుందన్నారు. అ ఒక్కరోజే కాకుండ మిగతా రోజుల్లోకూడ వైసీపీ కార్యకర్తలు ప్రతి వ్యక్తి కనీసం వంద చెట్లు నాటి మహావృక్షాలు చేయాలని తెలియజేశారు. పర్యావరణం అంటే శిలావరణం వాయువరణం జలవరణం జీవావరణం ఇవి అంతరించిపోకుండా ఉండాలంటే చెట్లను పెంచి కాపాడుకోవాలని ఆయన అన్నారు. ఈ మంచి సూచనను కనిగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు అందరూ పాటించాలని ఆయన కోరారు

## ఐదు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



వేటపాలెం డిసెంబర్ 30 (జనం రిపోర్టర్) ఇసుక అక్రమ రవాణా నిరోధానికి వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు గట్టి చర్యలు చేపట్టారు. సాధారణ తన్నిఖీల లో భాగంగా దిగమర్రు జాతీయ రహదారిపై వేటపాలెం క్రాస్ వద్ద ఇసుక లోడ్ తో వెళ్తున్న ఐదు ట్రాక్టర్లు సోమవారం వేటపాలెం ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు తన పోలీస్ సిబ్బందితో మెరుపు దాడి చేసి పట్టుకున్నారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేశారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు అని ఎస్.ఐ ఎం వెంకటేశ్వర్లు తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకలపై నార్పల, ఎస్ ఐ సాగర్ , సీఐ కౌలుట్లయ్య




నార్పల **/డిసెంబర్ 30(జనం రిపోర్టర్):** నార్పల మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నూతన సంవత్సర శుభ సందర్భంగా సోమవారం నార్పల ఎస్సై సాగర్ మాట్లాడుతూ కొత్త ఏడాది సమీపిస్తోంది... యువత మొత్తం పార్టీలకు సిద్ధమవుతోంది. ఇలాంటి సంబరాల సమయంలో విషాద ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే న్యూ ఇయర్ సందర్భంగా పార్టీలకు సంబంధించి కీలక సూచనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నార్పల, పోలీసులు ఆయా గ్రామాల ప్రజలకు , మండల పరిధిలోని వెంచర్లలో , నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించే కార్యక్రమ లు , నిర్వహించకూడదు వీటిని కచ్చితంగా అనుసరించాలని...లేకపోతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ డిసెంబర్ 31వ తేదీ రాత్రి నిర్వహించే వేడుకలపై...ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆంక్షలు పెడుతున్నట్లు ఎస్ ఐ , సాగర్, వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ డిసెంబర్ 31వ తేదీన రాత్రి నిర్వహించే వేడుకలపై... ప్రజల భద్రత దృష్టిలో ఉంచుకొని ఆంక్షలు పెడుతున్నట్లు, నార్పల, పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాగర్, వెల్లడించారు. వేడుకలు అందరికీ ఆమోదయ , అల్లాదకరంగా ఆరోగ్యంగా రైతంగా ఉండాలని కోరారు. ప్రజలు ఈ విషయంలో పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పలు నిబంధనలను పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సూచనలు పాటించకపోతే కఠినమనే చర్యలు ఉంటాయని తెలిపారు. ఎస్ఐ సాగర్, సీఐ కౌలుట్లయ్య, అర్ధరాత్రి రోడ్లపై వేడుకలకు అనుమతులు లేవు వాహనాలు నడిపేవారు నిర్లక్ష్యంగా అతివేగంగా నడపకూడదు ట్రిపుల్ రైడింగ్ పూర్తిగా నిషేధం మద్యం సేవించి వానలు నడపరాదు గుంపులు గుంపులు గా ఉండకూడదు కేకలు వేస్తూ అల్లర్లు చేయరాదు రాత్రివేళల్లో కేకలు వేస్తూ తిరగకూడదు కఠినమైన చర్యలు తప్పవు రాసు డ్రైవింగ్ ట్రిపుల్ డ్రైవింగ్ సెల్ ఫోన్ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పెద్ద శబ్దాలతో చేస్తే కేసు నమోదు.. .నూతన సంవత్సర శుభాకాంక్షలు పేరుతో మహిళలతో అసభ్యంగా ప్రవర్తించకూడదు. .డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు వాహనాలు ఇస్తే యజమానులపై క్రిమినల్ కేసు .హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే కేసులు.

## జమ్మికుంట ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద గూడ్స్ ట్రైన్ క్రింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి....



రామగుండం **/డిసెంబర్ 30(జనం రిపోర్టర్):** ఆదివారం రాత్రి ఒక గుర్తు తెలియని పురుషుడు వయస్సు సుమారు 30-35 సంవత్సరాలు జమ్మికుంట ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద, రైలు పట్టాలపై ఎగువ ఇ ఎం యు గూడ్స్ ట్రైన్ క్రింద పడి ఆత్మహత్య చేసుకొని చనిపోయినాడు. మృతుని కుడి చేయి తెగి వేరు అయినది కానీ చేయి నేరస్థలములో కనబడలేదు బహుశా ట్రైన్ భాగాలకు ఇరుక్కొని పోయి ఉండవచ్చును లేదా ఎక్కడైనా పడి ఉండవచ్చును. మృతుడు నలుపు జీన్స్ ప్యాంటు తెలుపు నలుపు గీతల డిజైన్ గల ఫుల్ షర్ట్ ధరించి ఉన్నాడు. మృతుని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేవు. శవాన్ని ప్రభుత్వ హాస్పిటల్ జమ్మికుంట మార్చురీ గదిలో భద్ర పరిచనైనది. ఇట్టి కేసును జి. తిరుపతి ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం పరిశోదనా చేస్తున్నారు. ఏమైనా వివరాలు తెలిసినచో ఫోన్ నెంబర్ 9949304574, 8712658604 కి సమాచారం ఇవ్వగలరని తెలిపారు.

# మంథని పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సీపీ....

## న్యూ ఇయర్ వేడుకలకు నిబంధనలు పాటించాలి




ఎస్. ఐ ఎం వెంకటేశ్వర్లు

వేటపాలెం, డిసెంబర్ 30( జనం రిపోర్టర్) రాబోయే నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు ప్రజానీకానికి కొన్ని నిబంధనలు, సాంస్కృతిక కార్యక్రమ నిర్వాహకులు లౌడ్ స్పీకర్లు/ మ్యూజిక్, సిస్టంలు ఉపయోగించుట కొరకు తప్పనిసరిగా సంబంధిత పోలీసు అధికారి నుంచి ముందస్తు అనుమతి పొందాలని, ప్రజలు పబ్లిక్ ప్రదేశాలలో లిక్కర్ సేవించుట, పేకాట ఆడుట నిషేధం వేడుక కార్యక్రమాలు నిర్వహించే వారు మ్యూజిక్ సిస్టమ్ రాత్రి 10గంటల తరువాత వాడరాదన్నారు. మద్యం తాగి వాహనం నడిపే వారిపై, మితిమీరిన వేగంతో వాహ నాలు నడిపే వారిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడుతుందని, ఇందుకు గాను అన్ని కూడళ్ళలో ఆల్కో మీటర్లు ఉపయోగించి మద్యం తాగి వాహనాలు నడిపిన వారిని తనిఖీ చేయడం జరుగుతుందని, సంఘటనల్లో మద్యం తాగి డ్రైవ్ చేసిన వారి వాహనాన్ని సీజ్ చేయబడుతుందన్నారు. ఆకతాయి మితిమీరి ప్రవర్తించే యువతను, రోడ్డులపై చిందులు తొక్కే మందుబాబులను ఇష్టానుసారంగా వాహనాలను నడిపే వారిని చిత్రీకరించేందుకు వీడియో కెమెరాలు, డిజిటల్ కెమెరాలు ఉపయోగిస్తున్నామన్నారు. ప్రభుత్వ అనుమతి పొందిన బార్లు, క్లబ్లు ఇతర హెూట లలో నిర్ణీత సమయం దాటి తెరిచి ఉంచితే వారిపై కఠిన చర్యలు తప్పవు అని, సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించే నిర్వాహకులు నిబందనలు ప్రకారం సరియైన సమయానికి కార్యక్రమాలు ముగించాలన్నారు. మహిళలు ఒంటరిగా జనావాసాలు లేని ప్రదేశాలకు వెళ్ళవద్దని సూచించారు.

## పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో

## పాత వాహనాల బహిరంగ వేలం....




రామగుండం /డిసెంబర్ 30(జనం రిపోర్టర్): రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు పోలీస్ వాహనాల పాత స్పేర్ పార్ట్స్, టైర్స్, బ్యాటరీస్, ఉపయోగించిన ఇంజన్ ఆయిల్ ను జనవరి 03-2025 రోజున రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో బహిరంగ వేలం వేయనున్నట్లు అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సమాచారం కోసం ఆర్ఐ ఎం టి ఓ సంపత్ ను 8712656616 సంప్రదించాలని సూచించారు.

## ఫిర్యాదులకు పరిష్కారం సత్వరమే చూపాలి

**జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాదారి భోజరాజు**



వనపర్తి జిల్లా డిసెంబర్ 30 జనం రిపోర్టర్: ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కారం చూపాలని జాతీయ మానవ ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు మాదారి భోజరాజు కలెక్టర్ ఆదర్శ్ సురభి కి విజ్ఞప్తి చేశారు. అమ్మ సావిత్రిబాయి పూలే 193 జన్మదిన వేడుకలను ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో పాఠశాలలలో కార్యాలయాల్లో కార్యక్రమాలు జరపాలని కోరారు. ఆమె చేసిన సేవలు బడుగు, బలహీన, పీడిత ఆడబిడ్డలకు తొలి మహిళా గురువుగా ప్రసిద్ధిగాంచారు. భర్త జ్యోతిరావు పూలే ప్రోద్బలంతో ఆమెకు చదువు రాకపోయినా భర్తతో రాత్రుల్లో చదువు చెప్పించుకుని ఆమె ఒక గురువుగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకొని సమాజంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతూ మహిళా అభివృద్ధి కొరకు కృషి చేసిందని తెలిపారు. ఒక ఉద్యమకారిణీ గా పాటుపడ్డారు. అలాంటి మహనీయురాలి కథను చరిత్రను ప్రతి విద్యార్థిని విద్యార్థులకు తెలియపరచాలని కలెక్టర్ వినతి పత్రం అందజేశారు.

## నూతన సంవత్సర వేడుకల సందర్భంగా

## గోదావరిఖని సబ్ డివిజన్ ప్రజలకు సూచనలు....

**మద్యం సేవించి వాహనాలు నడిపిన, మద్యం మత్తులో**

**అల్లర్లకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు.....**

**-గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్....**



రామగుండం /డిసెంబర్ 30(జనం రిపోర్టర్): డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గోదావరిఖని సబ్ డివిజన్ ప్రజలకు సూచనలు, హెచ్చరికలు చేస్తూ, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్ ఒక పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది. గోదావరిఖని సబ్ డివిజన్ ప్రదేశాలలో డి.జె.లు మరియు ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంను వినియోగించరాదు. మద్యం సేవించి రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్, త్రిబుల్ డ్రైవింగ్ చేస్తూ వాహనములు నడుపరాదు, అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకొనబడును. ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి అన్నారు. డిసెంబర్ 31వ తేదీన రాత్రి వేళ కేకలు వేస్తూ వాహనాలపై తిరగుతూ గుంపులు, గుంపులుగా చేరి నడి రోడ్డుపై కేకులు కోసి అల్లర్లు, గొడవలకు, బెదిరింపులకు పాల్పడరాదు.హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు. డిసెంబర్ 31వ తేదీన సబ్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో పెట్రోలింగ్, విసబుల్ పోలిసింగ్, వాహనాల తనిఖీ లు, స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ముమ్మరంగా ఉంటుంది.మద్యం సేవించి అల్లర్లకు పాల్పడడం,ద్విచక్ర వాహనాలకు సైలేన్సర్ తీసేసి అధిక శబ్దాలతో హెూరెత్తించడటం, బాణాసంచా పేల్చడం వంటి వాటి వలన ప్రశాంతతకు భంగం కలిగి ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. కావున ఇలాంటి వాటికి పాల్పడితే తగిన చర్యలు తీసుకొనబడును.మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా. ఈవ్ టీజింగ్ కు పాల్పడినా చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోబడును. తల్లిదండ్రులు ఈవిషయాలను గమనించి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసినదిగా గోదావరిఖని ఏసీపీ హెచ్చరించారు.

## బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని జిల్లాఅదనపు ఎస్పీ టి. వి. హనుమంత రావు హెచ్చరించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి :డిసెంబర్ 30 (జనం రిపోర్టర్): వికారాబాద్ సమావేశ మందిరంలో జనవరి మాసంలో నిర్వహించే ఆపరేషన్ స్మైల్ -%శ×% కార్యక్రమం లో భాగంగా అనుబంధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. జీవితంలో బాల్యం చాలా గొప్పదని, బాల్యం లేకుంటే ఎంతో కోల్పోయిన వారవుతారని అన్నారు. జిల్లాలో జనవరి1 నుండి 31 వరకు అధికారులు, పోలీసు, లేబర్,స్వచ్ఛంద సంస్థలు, పిల్లల సంక్షేమ కమిటీ, చైల్డ్ లైన్ ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి బాల కార్మికులు లేకుండా కృషి చేయాలన్నారు. జిల్లాకు చెడ్డ పేరు లేకుండా, చట్టానికి అనుకూలంగా సవాల్ గా తీసుకొని తలెత్తుకొని పనిచేసేలా ముందుకు రావాలని ఆయన అన్నారు. పిల్లలకు మంచి జీవితాన్ని ఇస్తున్నప్పుడు కొన్ని సందర్భాల్లో కటువుగా



వ్యవహరించవలసి ఉంటుందని, ఏదైనా సమస్యల సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగం తరపున కచ్చితంగా మద్దతు ఉంటుందని అదనపు ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. తప్పిపోయిన పిల్లల విషయంలో చైల్డ్ లైన్ ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పని చేయాలన్నారు. ఈ సమావేశంలో పిల్లల సంక్షేమ కమిటీ చైర్మన్ వెంకటేష్,పోలీస్ ఇన్స్పెక్టర్ లు ఆంజనేయులు, అన్వర్ పాషా , బిఆర్ బి కో ఆర్డినేటర్ కాంతా రావు, డబల్ సి డి మెంబర్స్ చైల్డ్ లైన్ ప్రతినిధులు, ఏ హెచ్ టి యు టీం సభ్యులు, లేబర్ డిపార్ట్మెంట్ సభ్యులు,ఆపరేషన్ స్మైల్ టీం సభ్యులు మరియు ఎన్జీవోతదితరులు పాల్గొన్నారు.

**పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు భరోసా కల్పించాలి.....**

**ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి....**

**పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్...**




రామగుండం /డిసెంబర్ 30(జనం రిపోర్టర్): వార్షిక తనీఖీల్లో భాగంగా మంథని పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ సోమవారం తనీఖీ చేసారు. తనీఖీ లో భాగంగా మంథని పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ లోపల రైటర్ రూమ్, లాక్ అప్ రూమ్ పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును, రికార్డ్స్ పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని, ఆన్లైన్ చేస్తున్నారా అని పోలీస్ కమిషనర్ సిబ్బంది, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి



ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు సమస్యాత్మక గ్రామాల వివరాలు, ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్స్ వివరాలు పోలీస్ కమిషనర్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. పోలీస్ స్టేషన్ లో పని చేస్తూన్న సిబ్బంది తో మాట్లాడి ఎవరికైనా ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది ఏదైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టి కి తీసుకురావాలి అని వ్యక్తిగత, ఇతర సమస్యలతో ఒత్తిడికి లోనై అవాంచనియా ఘటనలకు పాల్పడం చేస్తున్నారని అన్నారు. అధికారుల, సిబ్బంది యొక్క బాగోగులు, సంక్షేమం ఉన్నత అధికారులుగా బాధ్యత అని కావున ఏదైనా సమస్య ఉంటే అధికారులకు తెలపాలిని సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని భరోసా వారిలో కలిగించాలన్నారు . నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని, చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవరమని, బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు. బ్లూ క్లోట్స్, పెట్రో కార్



సిబ్బంది విసబుల్ పోలిసింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖిల్లో పెద్దపల్లి డీసీపీ చేతన ,గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, మంథని సీఐ బి. రాజు మంథని ఎస్ఐ రమేష్, ఉన్నారు.

## పరిష్కార వేదికలో ఒక ఫిర్యాదు

మొగల్తూరు,డిసెంబరు30. జనం రిపోర్టర్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఒక ఫిర్యాదు అందినట్లు తహసీల్దార్ కె.రాజ్ కిషోర్ తెలిపారు. శేరేపాలెం గ్రామానికి చెందిన కత్తుల సత్యనారాయణ తనకు చెందిన స్థలాన్ని సర్వే చేసి న్యాయం చేయాలని కోరుతూ ఫిర్యాదు చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పీడీవో త్రిశూల పాణి, పిఆర్ ఏఈఈ వెంకటేశ్వరరావు, ఏవో రహీమ్, ఎంఈవో శామ్యూల్ జాన్ వివిద శాఖల అధి కారులు పాల్గొన్నారు.

## ఆటోలలో పరిమితికి మించి

## ప్రయాణికులను ఎక్కించరాదు



వేటపాలెం డిసెంబరు 30 ( జనం రిపోర్టర్): మండల పరిధిలోని ఎస్.ఐ ఎం వెంకటేశ్వర్లు ఆటో డ్రైవర్లకు సోమవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. విజుబుల్ పోలీసింగ్ లో భాగంగా జిల్లా ఎస్పీ తుషార్ డుడి ఆదేశా ల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణి కులను ఆటోలలో ఎక్కించ కూడదని ఎస్.ఐ ఎం వెంకటేశ్వర్లు ఆటో డ్రైవర్లకు సూచించారు. ఆటో వాహన దారులు తమ వెంట సరైన వాహన పత్రాలు, యూనిఫామ్ లైసెన్సులు కలిగి ఉండాలని అన్నారు. నూతన సంవత్సరం రాబోతున్న సందర్భంగా తాగి ఆటోలు నడప రాదని డ్రైవర్లకు సూచించారు. నిబంధన ఉల్లంగించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న షాపులను తొలగించొద్దని మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేసిన ఆర్జీకే నాయకులు,చిరు వ్యాపారులు...



కత్బుల్లాపూర్, 30డిసెంబర్(జనం న్యూస్ ప్రతినిధి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్, రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబంధించిన సంక్షేమ సంఘం నాయకుల ఆధ్వర్యంలో చిరు వ్యాపారులు తమ జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిన్న చిన్న వ్యాపార షాపులను తొలగించొద్దని సోమవారం గాజులరామారం సర్కిల్ మున్సిపల్ అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత 13 సంవత్సరాలుగా రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబంధించిన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ కుటుంబాల నిరుపేదలు రాజీవ్ గృహకల్ప స్థలం సర్వేనెంబర్ 348/1 లో వార్డ్ కార్యాలయం పక్కన, మసీదుకు ఎదురుగా గల స్థలంలో తమ జీవనోపాధి కోసం చిన్న చిన్న వ్యాపార షాపులను (డబ్బాలు) ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం




కొనసాగిస్తున్నామన్నారు. కాని ప్రస్తుతం జిహెచ్ఎంసి అధికారులు తమ షాపులను తొలగించి ప్రహరీ గోడ నిర్మించే ప్రయత్నం చేస్తున్నందున అట్టి పనులను వెంటనే నిలిపివేసి అట్టి స్థలాలను తమకే చెందేవిదంగా కేటాయించి తమ చిరు వ్యాపారాలను యెధావిధిగా కొనసాగించుకుని తమ జీవనాన్ని కొనసాగించుకునే విధంగా మునిసిపల్ అధికారులు సహకరించాలని,లేదంటే తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొంటుందని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. అందుకు మున్సిపల్ అధికారులు సానుకూలంగా స్పందించి తప్పకుండా చిరువ్యాపారులకు న్యాయం జరిగేవిదంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్జీకే నాయకులు, సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు గార్లపాటి ప్రభాకర్, ధర్మారపు అంజయ్య, చిరువ్యాపారులు భాన్స్వాడ వెంకటేష్, నాగభూషణం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ సబ్ డివిజన్ పోలీస్ వారి హెచ్చరిక..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 ( జనం రిపోర్టర్ ):- న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా వికారాబాద్ పోలీస్ వారు జారీచేసిన నియమ నిబంధనలు. నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటించాలి. వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు. వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలో పటిష్ట పోలీస్ బందోబస్త్ తో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు. నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలి, ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలి, పోలీసు వారి సూచనలు పాటించాలని ప్రజలకు సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగినది అని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీస్ యంత్రాంగం మొత్తం ముఖ్యంగా పటిష్ఠమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయి అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చట్టరీత్యా మైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.పోలీసుల సూచనలు నిబంధనలు....- నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12:00గంటల వరకు పూర్తి కావాలి. తర్వాత కొనసాగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం0పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలి, మైనర్స్ కు వాహనాలు ఇవ్వవద్దు.- టపాసులు, డీజే లు నిషేధం. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు వేగంగా నడపవద్దు.- రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు చేయవద్దు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవద్దు. -ఇతరులకు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం0. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలోమూసి వే యాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం. మైనర్లు వాహనాలు వాహనాలు ఇవ్వవద్దు.- ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వాహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలి.న్యూ ఇయర్ అఫర్ ల పేరిట సైబర్ నేరగాళ్లు ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నది ?కావున ఆన్లైన్ నందు, అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పిన్ నెంబర్స్ ఇవ్వవద్దు. అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు అని వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలీ.

## సోమవతి అమావాస్య పేద కాశీ పండితులతో ప్రత్యేక పూజలు

## నిర్వహించిన,ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ వారి సతీమణి మనాలి ఠాకూర్....



రామగుండం /డిసెంబర్ 30(జనం రిపోర్టర్): పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం సోమవారం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్, వారి సతీమణి మనాలి ఠాకూర్ సోమవతి అమావాస్య పేద కాశీ వేద పండితుల తో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారి సతీమణి మనాలి ఠాగూర్ మాట్లాడుతూ.. రామగుండం ప్రజలు సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో వేద పండితుల తో పూజలు నిర్వహించడం జరిగింది, ప్రజలు అందరు ఆయురారోగ్యాలతో ఉండాలని, రామగుండం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరుకోవడం జరిగింది.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన కమీషనర్ అభిషేక్ మొహంతి

**తనిఖీలో పాల్గొన్న ట్రైనీ ఐ.పి.ఎస్. యాదవ్ వసుంధర ఫౌరెబి**



చొప్పదండి,జనం రిపోర్టర్,డిసెంబర్ 30: కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చొప్పదండి పోలీస్ స్టేషన్ ను సోమవారం రోజున కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ చేయడం జరిగింది. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు.పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు.ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్. ఓ. ఎస్సై అనూష ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## బస్సు, లారీ ఢీ... తప్పిన పెను ప్రమాదం



నందలూరు /డిసెంబర్ 30(జనం రిపోర్టర్): మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో బస్సు, లారీ ఢీకొన్న సంఘటనలో ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. రాజంపేట నుండి కడప వైపుకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు, కడప నుండి రాజంపేట వైపు వెళ్తున్న వస్తువులను రవాణా చేసే లారీ వెడల్పు కన్నా అందులోని వస్తువులు బయటికి ఉండడంతో ఎదురుగా వస్తున్న వాహనాల వెలుతురు కారణంగా లారీలోని బయటికి వచ్చిన వస్తువులు కనబడకపోవడంతో సోమవారం రాత్రి బస్సు ఢీకొంది. ఈ సంఘటనలో బస్సు అద్దాలు పగిలాయి. బస్సు డ్రైవర్ అప్రమత్తమై బ్రేకులు వేయడంతో ప్రయాణికులు ప్రమాదం బారి నుండి బయటపడ్డారు. ఈ సంఘటన వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో స్థానిక పోలీసులు ట్రాఫిక్ ను పునరుద్ధరించి ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అన్న ప్రసాద వితరణ



నందలూరు /డిసెంబర్ 30(జనం రిపోర్టర్): అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శి పోతురాజు మస్తానయ్య పేర్కొన్నారు. సోమవారం ఆర్ అండ్ బి బంగ్లా వద్ద గొల్లపల్లె కు చెందిన గోపినేని కొండయ్య యాదవ్ 71 వ జయంతి సందర్భంగా అతని జ్ఞాపకార్థం అతని కుమారులు హిమగిరి నాథ్ యాదవ్, కృష్ణ సుమంత్ యాదవ్ సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అల్పాహార వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు ఎస్సై రామ్మోహన్, కుర్ర మణి యాదవ్, వేణు, జుల్ఫికర్, బిజెపి నాయకులు జయ కుమార్ రెడ్డి, నరసింహ, మల్లీ ఇతరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టు పై పడి గీత కార్మికుడీకి తీవ్ర గాయాలు..

### ఆదుకోవాలంటున్న కుటుంబీకులు, తోటి గీతన్నలు



రామడుగు,జనం రిపోర్టర్,డిసెంబర్ 30: రామడుగు మండలం వెలిశాల గ్రామానికి చెందిన నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ 58 తాటిచెట్టు పై నుంచి కిందపడగా తీవ్ర గాయాల పాలయ్యాడు.గ్రామస్తులు కథనం ప్రకారం శ్రీనివాస్ గౌడ్ వృత్తిలో భాగంగా సోమవారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు మోకుజారి కిందపడ్డాడు.దీంతో కాళ్లు చేతులు తలకు తీవ్ర గాయాలు అయ్యాయి.వెంటనే తోటి గీత కార్మికులు 108 లో ప్రభుత్వ కరీంనగర్లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని ప్రభుత్వం ఆయనను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### మెట్‌పల్లి డి.ఎస్.పి ఏ. రాములు



మెట్‌పల్లి, డిసెంబర్ 30 జనం రిపోర్టర్ : ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని మెట్‌పల్లి డి ఎస్ పి ఏ. రాములు ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం డీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మెట్‌పల్లి, కోరుట్ల, ఇబ్రహింపట్నం, మల్లాపూర్, మేడిపల్లి, కథలాపూర్ మండలాల పరదిలోని పోలీస్ యంత్రాంగం ప్రత్యేక బృందాలతో పటిష్ట బందోబస్త్ మధ్య ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యువత మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా అర్ధరాత్రి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేకంగా బృందాలు ఏర్పాటు చేసి నిరంతరంగా గస్తీ నిర్వహిస్తామన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం. రౌడి షిటర్లు, పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టడం జరిగినాది. అత్యవసర సమయంలో దయల్ 100 కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. వేడుకలను రాత్రి 12 : 30 నిమిషాల వరకు పూర్తి చేసుకోవాలని లేకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని, ప్రజలకు, పోలీసు సిబ్బందికి, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఇరు వర్గాల పై కేసు నమోదు

రామడుగు,జనం రిపోర్టర్,డిసెంబర్ 30: సోమవారం రోజున రాత్రి సుమారుగా 9 గంటల ప్రాంతంలో మండల కేంద్రంలోని దేశరాజుపల్లి గ్రామ బస్టాండ్ వద్ద అదే గ్రామానికి చెందిన నిమ్మనవేని సురేష్, పందుగ శ్రీనివాస్, సందీప్,రాణిపూర్ గ్రామానికి చెందిన షో రెడ్డి,రాహుల్ రెడ్డి,ఓరుగంటి అన్వేష్ రెడ్డి, వినయ్ రెడ్డి అనే యువకులు ఒకరితో ఒకరు గొడవ పెట్టుకుని అక్కడున్నటువంటి కర్రలతో రాళ్లతో కొట్టుకున్న సంఘటనపై మంగళవారం రోజున ఇరు వర్గాల నుండి దరఖాస్తులు స్వీకరించి ఇరు వర్గాల పై కేసు నమోదు చేసి ఇట్టి సంఘటనలో బాధ్యులైనటువంటి వారిపై చట్టరీత్య చర్య తీసుకోబడుతుందని ఎస్సై తెలియజేషారు.

## దళిత హెడ్మాస్టర్ రాములు గారిపై మతోన్మాదుల దాడికి వ్యతిరేకంగా సిఐటియు నిరసన,.....

### దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్షించాలి...




రామగుండం /డిసెంబర్ 30(జనం రిపోర్టర్): సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం సిఐటియు ఎన్టీపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో రామగుండం మజీద్ కార్నర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామంలో దళిత హెడ్మాస్టర్ ఎం రాములు పై, భక్తుల ముసుగులో ఆర్ఎస్ఎస్ బిజెపి గుండాలు దాడి చేసి కొట్టి అవమానించడాన్ని ఖండిస్తూ, నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఎన్ బిక్షపతి మాట్లాడుతూ లెక్కల క్లాసులో అయ్యప్ప దుస్తులు వేసుకున్న ఎనిమిదవ తరగతి విద్యార్థి ని ప్రశ్నలు అడిగితే చెప్పనందుకు నిలబెట్టిన దానిని సాకుగా చూపించి అయ్యప్ప డ్రెస్ లో ఉన్న విద్యార్థిని కాలితో తన్నినాడని తప్పుడు ప్రచారం చేసి, అయ్యప్ప భక్తులను రెచ్చగొట్టి సుమారు 50 మందితో వచ్చిన మతోన్మాద గుండాలు రాములు పై దాడి చేసి కొట్టారు. అంతేకాక ఆయనతో విద్యార్థి కాళ్లు మొక్కించడమే కాకుండా అక్కడికి వచ్చిన అయ్యప్పల కాళ్ళు మొక్కించి, అవమాన పరచడం జరిగింది. ఆచార్యదేవోభవ అంటే గురువు దేవుడితో సమానం అని భావించే మన సమాజంలో ఉపాధ్యాయునితో కాళ్ళు మొక్కించడం నీచమైన చర్య. కావున ఈ దాడిలో పాల్గొన్న మతోన్మాదులను పోలీసులు గుర్తించి వారిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం రామాచారి, సిఐటియు ఎన్టిపిసి-రామగుండం ఏరియా కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, కో-కన్వీనర్ తుంగపిండి మల్లేష్, హమాలీ సంఘం నాయకులు ఎల్లయ్య, మార్త పోచం, వెంకటేష్, సతీష్, దాసరి కృష్ణ, మున్సిపల్ సంఘం నాయకులు బానోతు శారద , వి నరసయ్య, కౌసల్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## హుండీ లెక్కిపు



(కాకుమాను డిసెంబర్ 30 జనం రిపోర్టర్): మండల పరిధి కొండపాటూరు గ్రామంలో వేం చేసియున్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు సోమవారం దేవస్థానం ఆవరణలో జరిగిందని ఆలయ కార్యనిర్వణాధికారి బి.సురేష్ బాబు తెలిపారు.మూడున్నర నెలలకు5,18,468 రూపాయల ఆదాయం వచ్చిందని బాపట్ల ఇన్స్పెక్టర్ గోపి, దేవస్థానం ఈ.వో బత్తుల సురేష్ బాబు తెలిపారు. ఈ గ్రామ సర్పంచ్ యర్రకుల దానయ్య, దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ రాగి తీగలు చోరీ



(కాకుమాను డిసెంబర్ 30 జనం రిపోర్టర్): పెదనందిపాడు మండల పరిధిలోని కొప్పర్రు గ్రామం లోని ఎత్తిపోతల పథకం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి రాగి తీగలు చోరీ కాబడ్డాయి.సోమవారం ఎత్తిపోతల పథకం వద్దకు వెళ్లి చూసేసరికి ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి ఉండటం గమనించిన నీటి సంఘాల అధ్యక్షురాలు జెట్టి సీతమ్మ పెదనందిపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.పెదనందిపాడు ఏఎస్ఐ బ్రహ్మనాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విజయనగరం జిల్లా కొత్తవలస గంజాయి రవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడ్డ నలుగురు వ్యక్తులు




/డిసెంబర్ 30(జనం రిపోర్టర్): గంటల సమయంలో ఎస్సై గారికి వచ్చిన ఖచ్చితమైన సమాచారం ప్రకారం కొత్తవలస మండలం కొత్తవలస గ్రామంలో గల సంత మార్కెట్ షెడ్లు వద్ద ఒక నలుగురు వ్యక్తులు గంజాయితో ఉన్నట్లు సమాచారం రాగా ఎస్ఐ గారు తన సిబ్బందితో సదరు సంఘటన స్థలానికి చేరుకోగా పోలీస్ యూనిఫామ్ లో ఉన్న పోలీసు వారిని చూసి సదురు గంజాయి పట్టుకొని నలుగురు వ్యక్తులు పారిపోతుండగా నలుగురు వ్యక్తులను ఎస్ఐ గారు తన సిబ్బంది పట్టుకుని విచారణ చేయగా వారు కొత్తవలస మండలానికి చెందిన కొత్తవలస గ్రామానికి చెందిన 1 సుడిశెట్టి రవితేజ సన్నాఫ్ సదాశివం 2వంక అరుణ్ కుమార్ సన్నాఫ్ ఆదినారాయణ 3కడగల్ల ఆదిత్య బాలాజీ సన్నాఫ్ కుమార్ 4కొసిరెడ్డి రాంబాబు సన్నాఫ్ చిన్నబాబు వారిదికొత్తవలస గ్రామం కొత్తవలస మండలము అని తెలియజేసి వారికి చాలా రోజుల క్రితం గంజాయి తాగడం అలవాటు ఉన్నందున వారు అరకు ఏరియాల్లో గుర్తు తెలియని వ్యక్తులు వద్ద గంజాయి తీసుకుని వచ్చి కొంత త్రాగి మిగిలిన గంజాయిని గంజాయి తాగిన వాళ్లకు అమ్ముతూ ఉన్నట్లు తెలియజేసినారు అలాగే సదురు నలుగురు వ్యక్తులు వద్ద ఉన్న రెండు కేజీల 700 గ్రాముల గంజాయిని స్థానిక తాసిల్దారు గారి సమక్షంలో సి జ్ చేసి నలుగురు వ్యక్తులపై ఎన్ డి పి ఎస్ కేసు కొత్తవలస సిహెచ్ షణ్ముఖరావు గారు సదరు నలుగురు వ్యక్తులపై %చీంజూం%కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి రిమాండ్ నిమిత్తం కొత్తవలస %యటఎఎ% కోర్టులో హాజరు పరిచినారు తదుపరి కొత్తవలస సిఐ సిహెచ్ షణ్ముఖరావు గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి రిమాండ్ నిమిత్తం కొత్తవలస జె ఎఫ్ సి ఎం కోర్టుకు హాజరు పరచడమైనది


## న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి- కొత్తపేట సీఐ వీరయ్య



జనం రిపోర్టర్. డిసెంబర్ 30: గుంటూరు పట్టణం కొత్తపేట సీఐ వీరయ్య గారి ఆదేశాల మేరకు ఈ నూతన సంవత్సర సందర్భంగా ప్రత్యేక బృందాలతో పెట్రోలింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. డిసెంబర్ 31 న నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికే సమయంలో యువత నిర్దేశించిన సమయపాలన పాటించాలని మద్యం మత్తులో వాహనాలు నడిపిన,త్రిబుల్ రైడింగ్ చేసిన టపాసులు పేల్చడం, పెట్టడం లాంటి కార్యక్రమాలు చేస్తే చట్ట రిత్యా చర్య తీసుకోవడం జరుగును. మైనర్లు బండి డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఈ సందర్భంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుచున్నాము. వైన్ షాపులు కూడా ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి మూసివేయాలి. చదువుకునే విద్యార్థులు నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలను అతిక్రమించి ప్రవర్తిస్తే కేసులు పాలు కావడమే కాకుండా వారి భవిష్యత్తు ఇబ్బంది అవుతుంది.డిసెంబర్ 31 రాత్రి ఎక్కడ అయినా గొడవలు జరిగిన, ప్రమాదాలు జరిగిన ప్రజలు వెంటనే గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వవలసిందిగా కోరుకుంటున్నాము.కొత్తపేట స్టేషన్ పరిధిలోని ప్రజలందరికీ ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.


## మన్మోహన్ సింగ్ కి భారత రత్న

### తెలంగాణ అసెంబ్లీలో ప్రతిపాదన



తెలంగాణ : మన్మోహన్ సింగ్ కి భారత రత్న ఇవ్వాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రతిపాదన పెట్టారు. ఈరోజు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ కు నివాళి అర్పించింది. అనంతరం సంతాప తీర్మానాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారు. మన్మోహన్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ఏర్పాటు జరిగిందని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటులో మన్మోహన్ సింగ్ కృషిని కొనియాడారు. ఉపాధి హామీ, సమాచార హక్కు లాంటి చట్టాలు ఆయన యాహంలోనే వచ్చాయని తెలిపారు. సంతాప తీర్మానాన్ని డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రతిపక్ష నేత కెటిఆర్ భారత రత్న ప్రతిపాదనకు మద్దతు తెలిపారు. సింపుల్ లివింగ్, హై థికింగ్ మన్మోహన్ సింగ్ శైలి అని పేర్కొన్నారు. ప్రధానిగా పదవీకాలం ముగిశాక కూడా మన్మోహన్ సింగ్ నిరాడంబరంగా నిరసనల్లో పాల్గొన్నారని తెలిపారు.

## ఫిలిప్పీన్స్‌లో భూకంపం



ఫిలిప్పీన్స్: ఫిలిప్పీన్స్‌లోని లుజోన్‌లో సోమవారం 5.6 తీవ్రతతో భూకంపం సంభ వించిందని జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ (జిఎఫ్‌జెడ్) తెలిపింది. భూకంపం 10 కిలోమీటర్ల లోతులో ఉందని జీఎఫ్‌జెడ్ తెలిపింది. ఇలోకోస్ ప్రావిన్స్‌లోని ఉత్తర పట్టణమైన బంగుయ్‌లో ఈ ప్రకంపనలు సంభవించినట్లు ఫిలిప్పీన్ భూకంప శాస్త్ర ఏజెన్సీ ఫివోల్ఫ్స్ తెలిపింది. ఎటువంటి నష్టం నమోదు కాలేదని, అయితే ప్రకంపనలు సంభవించే అవకాశం ఉందని చెప్పారు. పసిఫిక్ మహాసముద్రం యొక్క “రింగ్ ఆఫ్ ఫైర్”లో ఉన్న ఫిలిప్పీన్స్‌లో భూకంపాలు సర్వసాధారణం. ఇక్కడ అగ్నిపర్వతాలు పేలడం, భూకంపాలు తరచుగా సంభవిస్తాయి.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

### సంపాదకీయం

## చైనా ప్రాజెక్టుతో బ్రహ్మప్రళయమే!

### (విశ్లేషణ)

ఉత్తర హిమాలయాలలో కైలాస పర్వతపాదం వద్ద హిమానీనదంలో పుట్టి, టిబెట్‌లో యార్లంగ్ జంగ్బోగా, అరుణాచల్‌ప్రదేశ్‌లో సియాం గ్‌గా పేరొందిన బ్రహ్మపుత్ర నది ఇప్పుడు వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. పొరుగున ఉన్న చైనా ఈ నదిపై జలవిద్యుత్ కేంద్ర నిర్మాణానికి సన్నాహాలు ప్రారంభించడమే ఇందుకు కారణం. బ్రహ్మపుత్రపై 137 బిలియన్ డాలర్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతి పెద్దదని, దీనికి చైనా ప్రభుత్వం ఆమోదముద్ర వేసిందని జిన్హువా వార్తాసంస్థ నాలుగు రోజుల క్రితం ప్రచురించిన ఓ కథనం భారత్‌లో కలకలం రేకెత్తిస్తోంది. బ్రహ్మపుత్ర నది అరుణాచల్ ప్రదేశ్‌లోకి ప్రవేశించేందుకు మలుపు తిరిగే చోట ఒక విశాలమైన అగాధంలో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి చైనా ఉపక్రమిస్తోంది. ఈ ప్రాంతం భారత సరిహద్దుకు కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉండటం భారత ప్రభుత్వ కలవరపాటుకు కారణం. ఈ భారీ ప్రాజెక్టు నిర్మాణం సాకారమైతే, చైనా- భారత సరిహద్దుల్లో బ్రహ్మపుత్రపై సర్వాధికారాలు చైనాకు అన్యాపదేశంగా సంక్రమిస్తాయనడంలో సందేహం లేదు. వేసవిలో ఈ నదీ జలాలను భారీస్థాయిలో మళ్లించుకునే అవకాశం పొరుగు దేశానికి దక్కడమే కాదు, వర్షాకాలంలో పెద్ద మొత్తంలో నీటిని విడుదల చేస్తే, దిగువన మన దేశంలోని అనేక రాష్ట్రాలు ముంపునకు గురై, ప్రాణనష్టం, ఆస్తి నష్టానికి దారితీస్తుంది. అసలే, మెరుపు వరదలకు బ్రహ్మపుత్ర పెట్టింది పేరు. సముద్రానికి ఆటుపోట్లు వచ్చినట్లుగానే, బ్రహ్మపుత్రకు అలలపోటు ఉంటుంది. వరదల సమయంలో ప్రళయభీకరంగా పారే బ్రహ్మపుత్రను ఆరితేరి చూడటం కూడా భీతిగొల్పుతుందంటే అతిశయోక్తి కాదు. అలాంటిది, చైనా ఒకేసారి దిగువకు నీరు వదిలితే ముంపు ఎంతటి వినాశనానికి దారితీస్తుందో ఊహించుకోవచ్చు. పైగా భూకంప జోన్‌లో ఉన్న టిబెట్ వద్ద ఈ భారీ ప్రాజెక్టును నిర్మించపూనుకోవడం చైనా దుందుడుకుతనానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. అరుణాచల్, అసోం, మేఘాలయ, నాగాలాండ్, పశ్చిమబెంగాల్, సిక్కిం రాష్ట్రాలకు బ్రహ్మపుత్ర, దాని ఉపనదులే ప్రాణాధారం. ఈ నదిపై ఆధారపడి కోట్లాది మంది జీవనం గడుపుతున్నారు. ఈ నదీ పరీవాహక ప్రాంతంలో 40 శాతం జలవిద్యుత్తు, 30 శాతం నీటి అవసరాలకు బ్రహ్మపుత్రే ఆధారం. ఇప్పటికే చైనా నిర్మించిన త్రీ గోర్జెస్ డ్యామ్‌పై ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యాంగ్జీ నదిపై 181 మీటర్ల ఎత్తున 2.33 కిలోమీటర్ల పొడవుతో నిర్మించిన ఈ డ్యామ్ కారణంగా భూ పరిభ్రమణ వేగం 0.06 మైక్రో సెకన్లు తగ్గిపోయిందని, సూర్యుడినుంచి భూమి రెండు సెంటీమీటర్ల దూరం జరగడానికి కూడా ఈ ప్రాజెక్టే కారణమని వారు నెత్తీనోరూ కొట్టుకుంటున్నారు. ఇప్పటివరకూ ప్రపంచంలో ఇదే అతి పెద్ద ప్రాజెక్టు కాగా, దీనిని మించిన స్థాయిలో నిర్మించనున్న బ్రహ్మపుత్ర ప్రాజెక్టు మరెన్ని అనర్థాలకు కారణమవుతుందో చెప్పలేం. ఇరుదేశాల మధ్య బ్రహ్మపుత్ర నదీ జలాలపై 2002లో తొలి ఒప్పందం కుదిరింది. ఈ నదిపై చేపట్టే ప్రాజెక్టులు, జల వినియోగంపై సమాచారం ఇచ్చిపుచ్చుకోవాలన్నది ఆ ఒప్పందం సారాంశం. కానీ కొంతకాలంగా ద్వైపాక్షిక సంబంధాలు బలహీనపడిన కారణంగా చైనా సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునేందుకు ఇచ్చగించడం లేదు. పైగా చివరిసారి కుదిరిన ఒప్పందం కాలపరిమితి గత ఏడాది ముగిసిపోవడంతో ఇప్పుడు చైనా జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధపడుతోంది. గత కొంతకాలంగా చైనా- భారత్‌ల మధ్య సంబంధాలు ఉప్పునిప్పులా మారాయి. నాలుగేళ్ల క్రితం తూర్పు లద్దాఖ్ సరిహద్దుల వద్ద చైనా భారీ స్థాయిలో బలగాలను మోహరించడం, గల్వాన్ లోయలో ఇరుదేశాల సైనికుల మధ్య ఘర్షణ తలెత్తడం వంటి సంఘటనలతో ఉద్రిక్తతలు పెరిగాయి. అయితే నిరంతర దౌత్య ప్రక్రియతో పాటు మోడీ, జీ జిన్‌పింగ్ ఇటీవల రష్యాలోని కజాన్ వేదికగా భేటీ అయిన తర్వాత ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు చల్లారాయని భావిస్తున్న తరుణంలో చైనా జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోవడంతో మళ్లీ పరిస్థితి మొదటికి వచ్చే ప్రమాదం గోచరిస్తోంది. ఆసియాలో శరవేగంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ, ఐదో ఆర్థికశక్తిగా ఎదుగుతున్న భారత్.. చైనాకు కంటగింపుగా మారింది. పైపెచ్చు, అమెరికా -భారత్‌ల మధ్య గత దశాబ్దకాలంగా బలపడిన మైత్రీబంధం కూడా చైనీయులకు కంటినిద్రలేమీద కుండా చేస్తోంది. బ్రహ్మపుత్రపై తాను నిర్మించదలచిన ప్రాజెక్టు వల్ల భారత్, బంగ్లాదేశ్‌లకు ఎలాంటి ప్రమాదమూ ఉండదని చైనా నమ్మబలుకుతున్నా మేకవన్నె పులిలాంటి ఆ దేశం మాటలు విశ్వసించలేనివి. అంతర్జాతీయ మద్దతును కూడగట్టి, ఒత్తిడి పెంచడం ద్వారా చైనా నిర్మించ తలపెట్టిన బ్రహ్మపుత్ర ప్రాజెక్టును నిలువరించాలి.

## బీహార్ ప్రభుత్వ తీరును ఎండగట్టిన పలువురు నేతలు



పాట్నా : బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బిపిఎస్‌సి) అభ్యర్థులపై బీహార్ ప్రభుత్వ తీరును సోమవారం పలువురు నేతలు తీవ్రంగా ఎండగట్టారు. నిరంకుశ చర్యలను ఖండిస్తూ విమర్శలు గుప్పించారు. 70వ బిపిఎస్‌సి ప్రిలిమినరీ పరీక్షను తిరిగి నిర్వహించాలని ఆందోళన చేపడుతున్న అభ్యర్థులపై ఆదివారం పోలీసులు విరుచుకుపడిన సంగతి తెలిసిందే. వారిపై లాఠీచార్జ్ చేయడంతో పాటు వాటర్ కెనాన్‌లను ప్రయోగించారు.తీవ్రమైన చలి పరిస్థితులలో బిపిఎస్‌సి అభ్యర్థులపై లాఠీచార్జ్‌కి దిగడం, వాటర్ కెనాన్‌లు ప్రయోగించడం అమానుషమని కాంగ్రెస్ నేత, వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ మండిపడ్డారు. బీహార్ ప్రభుత్వం విద్యార్థులను హింసించడం మూడు రోజుల్లో ఇది రెండోసారి. అవినీతిని అరికట్టడం, రిగ్గింగ్, పరీక్షా పత్రాల లీకేజీని అరికట్టడం ప్రభుత్వం పని అని ఎక్స్‌లో పేర్కొన్నారు. అవినీతిని అరికట్టడానికి బదులుగా బీహార్ ప్రభుత్వం వారి గొంతుక వినిపించకుండా అణచివేస్తోందని దుయ్యబట్టారు. చలిలో వాటర్ కెనాన్‌లు ప్రయోగించడం అమానుషమని ధ్వజమెత్తారు. బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ యువతపై రెట్టింపు దాడులకు ప్రతీకగా మారిందని అన్నారు. కాగా, అభ్యర్థులపై పోలీసుల చర్య బాధాకరమని బీహార్ మాజీ డిప్యూటీ సిఎం, ఆర్‌జెడి నేత తేజస్వీయాదవ్ పేర్కొన్నారు. పోలీసుల లాఠీచార్జ్‌లో పలువురు అభ్యర్థులకు తీవ్ర గాయాలయ్యాయని, ఈ చర్యను ఖండిస్తున్నామని అన్నారు. సోషల్ మీడియాలో వైరలవుతున్న దృశ్యాలు బాధ కలిగిస్తున్నాయని, ఒక యువకుడిగా వారి పరిస్థితిని తాను అర్థం చేసుకోగలనని అన్నారు. నిరంకుశ ప్రభుత్వ నియంతృత్వానికి ఈ చర్య నిదర్శనమని ఆప్ ఎంపి సంజరు సింగ్ పేర్కొన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నుండి ఈ ప్రవర్తనను ఊహించలేదని అన్నారు. ఈ ఘటనను ఏకలవ్య బొటనవేలుతో పోలుస్తూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. ఏకలవ్యుని బొటనవేలుని నరికివేసినట్లు ప్రశ్నా పత్రాలను లీక్ చేయడం ద్వారా యువత భవిష్యత్తును నరికివేస్తోందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## పురోహితులకు ప్రత్యేక పథకం ప్రకటించిన కేజ్రీవాల్



న్యూఢిల్లీ : ఢిల్లీ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనున్న నేపథ్యంలో మహిళల కోసం 'మహిళా సమ్మాన్ యోజన', వద్ధులకు చికిత్స కోసం 'సంజీవని యోజన' పథకాలను ఆప్ చీఫ్ కేజ్రీవాల్ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దేవాలయాల పూజారులకు 'పూజారి, గ్రంథి సమ్మాన్ యోజన' పథకాన్ని సోమవారం కేజ్రీవాల్ ప్రకటించారు. ఈ పథకం కింద ప్రభుత్వం పూజారులకు గౌరవ వేతనం కింద రూ.18 వేలు ఇవ్వనుంది. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. 'నేను ఈరోజు ఒక పథకానికి సంబంధించి ముఖ్యమైన ప్రకటన చేస్తున్నాను. ఈ పథకం పేరు పూజారి, గ్రంథి సమ్మాన్ యోజన. ఈ పథకం కింద ఆలయాల అర్చకులకు, గురుద్వారాలోని 'గ్రంథీ'లకు గౌరవ వేతనంగా రూ.18 వేలు ఇవ్వనున్నాం. పురోహితుల కోసం ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టడం దేశంలోనే తొలిసారి. పౌరోహిత్యాన్ని, ఆచార వ్యవహారాలను ముందుకు తీసుకెళ్లడమే ఈ పథకం ఉద్దేశం. ఇప్పటి వరకూ పురోహితులపై కానీ, వారి కుటుంబాలకు సంబంధించి కానీ ఎప్పుడూ దృష్టి పెట్టలేదు. వారిని, వారి కుటుంబాలను ఎన్నడూ పట్టించుకోలేదు. వారి పట్ల తగినంత శ్రద్ధ చూపలేదు. అందుకే వారి కోసం, వారి కుటుంబ సభ్యులను దృష్టిపెట్టుకుని మేము ఈ పథకాన్ని ప్రవేశపెట్టనున్నాం. ఇలాంటి పథకం దేశంలోనే తొలిసారి ప్రవేశపెడుతున్నది మా ప్రభుత్వమే. మేము అనేక పనులు చేశాం. అనేక పాఠశాలలను, ఆసుపత్రులను మెరుగుపరిచాం. మహిళలకు ఉచిత బస్సును ప్రకటించాము. మేము ప్రవేశపెట్టిన పథకాలను బిజెపి, కాంగ్రెస్‌లు అనుసరించాయి. ఆ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు ఆ పథకాలను అమలు చేస్తాయని నేను ఆశిస్తున్నా' అని చెప్పారు. కాగా, ఆప్ ప్రకటించిన మహిళా సమ్మాన్ యోజన, సంజీవని యోజన పథకాలపై బిజెపి నేతలు మండిపడుతున్నారు. వీటికి వ్యతిరేకంగా నిరసనలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా ఢిల్లీలోని వక్ఫ్‌బోర్డు ఇమామ్‌లు 17 నెలలుగా జీతాలు చెల్లించలేదని ఆప్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు.

## కేజ్రీవాల్ నివాసం ఎదుట ఢిల్లీ వక్ఫ్‌బోర్డు ఇమామ్‌ల నిరసన



న్యూఢిల్లీ : గడిచిన ఏడాదిన్నరగా ఆప్ ప్రభుత్వం తమకు జీతాలు చెల్లించలేదని.. వెంటనే తమ జీతాల్ని చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఢిల్లీ వక్ఫ్‌బోర్డుకు చెందిన ఇమామ్‌లు ఆప్ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ నివాసం ఎదుట నిరసన చేశారు. ఈ నిరసనల్లో పాల్గొన్న ఆల్ ఇండియా ఇమామ్ అసోసియేషన్ ఛైర్మన్ సాజిద్ రషిది మీడియాతో మాట్లాడుతూ.. '17 నెలలు కావస్తున్నా ఆప్ ప్రభుత్వం మాకు జీతాలు చెల్లించలేదు. మా జీతాల చెల్లింపులకు సంబంధించిన విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి, లెఫ్టినెంట్ గవర్నర్, సీనియర్- జూనియర్ అధికారులతో చర్చించాము. జీతాల చెల్లింపులపై వారు మాకు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. అందుకే కేజ్రీవాల్ నివాసం ఎదుట నిరసన చేపట్టాల్సివచ్చింది. మాకు సరైన సమాధానం ఇచ్చేంతవరకు ఆందోళనలు కొనసాగుతాయి. ఇకపై ఆందోళనలను ఉధృతం చేస్తాము' అని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 'గడచిన ఆరు నెలలుగా మా సమస్యల పరిష్కరించమని కోరుతున్నాం. సిఎం, అధికారులతో సహా కనీసం 50 దఫాలుగా చర్చించాము. అయినా, మా సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. 20 రోజుల కిందట సిఎం అతిషిని కలిశాము. నాలుగైదు రోజుల్లో మా సమస్యల్ని పరిష్కరిస్తామని చెప్పారు. కానీ మా సమస్యలను పరిష్కరించలేదు' అని రషిది ప్రభుత్వంపై మండిపడ్డారు. మాకు రావాల్సిన వేతనాలను వెంటనే చెల్లించాలని అధికారంలో ఉన్న ఆప్ పార్టీని, ఆప్ చీఫ్ కేజ్రీవాల్‌ని కోరుతున్నాం. ఈ వారంలోనే అరవింద్ కేజ్రీవాల్‌ని మూడుసార్లు కలిసినా ఆయన స్పందించలేదని ఢిల్లీలోని పహర్‌గంజ్‌లో మసీదులోని ఇమామ్ మొహమ్మద్ ఇబ్రహీం మీడియాకు వెల్లడించారు.

## సాయుధ దుండగుల నాలుగు బంకర్లు ధ్వంసం



ఇంఫాల్ : గతవారం తాజా కాల్పుల ఘటనల అనంతరం మణిపూర్‌లో నాలుగు సాయుధ దుండగుల బంకర్‌లను ధ్వంసం చేసినట్లు పోలీసులు సోమవారం ప్రకటించాయి. మరో మూడింటిని ఆక్రమించుకున్నామని తెలిపారు. తమ్నాపోక్పీ, సనాసాబి గ్రామాల సరిహద్దుల్లోని అనేక ప్రాంతాల్లో గత రెండు రోజులుగా భారీ ఆపరేషన్లు నిర్వహించి బంకర్లను ధ్వంసం చేశామని పోలీస్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. ఇటీవల కాల్పులకు పాల్పడిన దుండగులను కూడా గుర్తించామని అన్నారు. కొండలు, లోయ ప్రాంతాల్లో ఉన్న మరో మూడింటిని భద్రతాదళాలు ఆక్రమించుకున్నాయని చెప్పారు. కాంగ్‌పోక్పీ జిల్లాలోని ఉయోక్ చింగ్‌లోని ఆధిపత్య ప్రాంతాలను సైన్యం, బిఎస్ఎఫ్, సిఆర్‌పిఎఫ్ సంయుక్త బృందాలు ఆక్రమించాయి. తమ్నాపోక్పీ, సనాసాబి

# ఆత్మావలోకనం



మానవ అస్తిత్వాన్ని గురించిన చర్చ ప్రపంచంలో చిరకాలంగా ఉంది. మానవ దేహం సజీవంగా ఉన్నంత వరకు అందులో చైతన్యం ఉంటుంది. ఆ చైతన్యాన్నే ప్రాణం అంటున్నాం. శరీరాన్ని విడిచి ప్రాణం పోవడమే మరణం. మరణించిన తర్వాత శరీరాన్ని దహనం చేయడమో, పూడ్చిపెట్టడమో చేస్తారు. మరణం తర్వాత ప్రాణం ఏమవుతుందనే దానిపై రకరకాల ఊహలు ఉన్నాయిబీ దీనిపై రకరకాల ఆధ్యాత్మిక సిద్ధాంతాలు ఉన్నాయిబీ రకరకాల మత విశ్వాసాలు ఉన్నాయి. శరీరాన్ని సజీవంగా నిలిపి ఉంచే చైతన్యాన్నే ఆధ్యాత్మికవేత్తలు ఆత్మ అంటారు. 'నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః/ న చైనం క్లేదయంత్యాపో న శోషయతి మారుతః' అని శ్రీకృష్ణ పరమాత్ముడు భగవద్గీతలో చెప్పాడు. ఆత్మను ఆయుధాలు ఖండించలేవు, అగ్ని దహించలేదు, నీరు తడపలేదు, గాలి ఆరబెట్టలేదు. గీతాసారం ప్రకారం ఆత్మ సమస్త ప్రకృతి శక్తుల ప్రభావానికీ అతీతమైనది. జీర్ణవస్త్రాన్ని విడిచి కొత్త వస్త్రాన్ని తొడుక్కున్నట్లే, జీర్ణశరీరాన్ని విడిచిన ఆత్మ తిరిగి కొత్త శరీరాన్ని వెతుక్కుని వెళుతుందనే నమ్మకం కూడా ఉంది. 'పునరపి జననం పునరపి మరణం/ పునరపి జననీ జఠరే శయనం' అని ఆదిశంకరుడు చెప్పాడు. శరీరం మరణించినా, ఆత్మకు మాత్రం జనన మరణ పరిభ్రమణం తప్పదని ఆయన సారాంశం. ఆత్మకు మరణం లేదనే నమ్మకం ప్రపంచంలోని చాలా మతాల్లో ఉంది. ఆత్మ మరణం లేనిదే కాదు, ఆద్యంత రహితమైనది కూడానని జైనుల సిద్ధాంతం. సమస్త సృష్టిలోని సూక్ష్మాతి సూక్ష్మ క్రిమి కీటకాలు మొదలుకొని మనుషుల సహా భారీ జంతువుల వరకు సమస్త జీవుల్లోనూ ఆత్మ ఉంటుందని జైనుల విశ్వాసం. చైనాకు చెందిన తావో మతమైతే- ప్రతి వ్యక్తిలోనూ 'హున్', 'పో' అనే రెండు రకాల ఆత్మ ఉంటుందని, ఈ రెండు రకాలు 'యాంగ్', 'యిన్' అనే సానుకూల, ప్రతికూల శక్తులతో నిండి ఉంటుందని చెబుతుంది. తావో మతం కూడా పునర్జన్మలను నమ్ముతుంది. ఆధునికుల్లో చాలా మంది మతాలకు అతీతంగా ఆత్మ అస్తిత్వాన్ని తెలుసుకోవడానికి, దానిని నిర్వచించడానికి ప్రయత్నించారు. 'నేను' అనే స్పృహ ఆత్మకు మూలమని, అలాగని ఆత్మ అస్తిత్వాన్ని నిరూపించడం గాని, ఖండించడం గాని సాధ్యం కాదని జర్మన్ తత్త్వవేత్త ఇమ్మాన్యుయేల్ కాంట్ చెప్పాడు. ఆత్మ అస్తిత్వాన్ని గురించి ఎన్నో సిద్ధాంతాలు, కల్పనలు, విశ్వాసాలు ఉన్నాయి. ఆత్మ పదార్థమా, కాదా అనే సంగతి ఇంతవరకు ఎవరూ చెప్పలేదు. ఒకవేళ పదార్థమే అయితే, అది ఏ స్థితిలో ఉంటుందో కూడా చెప్పలేదు. అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త డంకన్ మెక్‌డూగల్ ఆత్మకు బరువు ఉంటుందని, ఆ బరువు ఇరవై ఒక్క గ్రాములని ఒక ప్రయోగం చేసి మరీ చెప్పాడు. ఆ తర్వాతి కాలంలో రాబర్ట్ ఎల్ పార్క్, బ్రూస్ హుడ్ వంటి శాస్త్రవేత్తలు మెక్‌డూగల్ ప్రయోగంలో శాస్త్రీయత లేదంటూ కొట్టి పారేశారు. మరణానంతరం ఆత్మ ఏమవుతుందనే దానిపై మత సిద్ధాంతాలు ఎలా ఉన్నా, దీనిపై చాలామందికి తీరని సందేహాలు ఉన్నాయి. మరణంతోనే ఒక జీవి చరిత్ర పరిసమాప్తమైపోతుందని, ఆత్మ అనేది ఏదీ ఉండదని హేతువాదులు అంటారు. ఆధ్యాత్మికవేత్తల్లోనే కాదు, సాహితీవేత్తల్లోనూ ఆత్మ అస్తిత్వానికి సంబంధించిన పరిపరి విధాల అభిప్రాయాలు ఉన్నాయి. 'మరుజన్మ ఉన్నదో లేదో/ ఈ మమతలప్పుడేమవుతాయో' అన్నారు ఆత్రేయ. 'చచ్చిపోయి జీవి ఎచ్చట కేగునో/ ఏమి యగునో ఎవరికెరుగ రాదు/ ఎరుకలేని వారలేమేమొ చెప్పగా/ విని తపించువారు వేన వేలు' అన్నారు అబ్బూరి రామకృష్ణారావు. ఆయన తన జీవిత చరమాంకంలో చెప్పిన పద్యమిది. ఆత్మ గురించి, 'ఆత్మజ్ఞానం' గురించి వివిధ మతాల్లో అనేకానేక సిద్ధాంతాలు ఉన్నాయి. ఆత్మ అస్తిత్వంపై అనేక విశ్వాసాలు ఉన్నాయి. ఆత్మ ఉందనేందుకు శాస్త్ర సాంకేతిక నిరూపణలు లేకున్నా, ఆత్మ అనే భావన సహస్రాబ్దాలుగా మానవాళిపై ప్రభావం చూపుతోంది. ఆత్మ భావన ప్రభావం మత సిద్ధాంతాలతో పాటు తత్త్వశాస్త్రంలోను, సాహిత్యంలోను, ఇతర సృజనాత్మక కళలలోను కనిపిస్తుంది. 'ఆత్మ' భావన చాలావరకు ఆస్తికుల ప్రవర్తనను నియంత్రిస్తూ వస్తోంది. కర్మ సిద్ధాంతానికి, పాప పుణ్యాల విచక్షణకు, పాపభీతికి మూలం 'ఆత్మ' భావనే! ఆత్మ అస్తిత్వాన్నే గుర్తించనివారు ప్రపంచ జనాభాలో అతి తక్కువమంది మాత్రమే ఉంటారు. కృత్రిమ మేధ మనుషుల రోజువారీ జీవితాలను ప్రభావితం చేస్తున్న వర్తమాన కాలంలో కూడా ఆత్మ అస్తిత్వాన్ని నమ్మేవాళ్లే ఎక్కువ. ఇప్పటి వరకు ప్రపంచానికి తెలిసి ఆధునిక శాస్త్రవేత్తలెవరూ ఆత్మ అస్తిత్వాన్ని గురించి పెద్దగా పరిశోధనలు సాగించలేదు. అయితే, అమెరికా రక్షణశాఖ ప్రధాన కేంద్రం 'పెంటగాన్' ఈ అంశంపై 1983లోనే పరిశోధన చేసింది. మనిషి మరణించినా ఆత్మ మరణించదంటూ లెఫ్టినెంట్ కల్నల్ వేయన్ మెక్‌డోనల్ తన పరిశోధన పత్రంలో రాశారు. అమెరికా గూఢచర్య సంస్థ 'సీఐఏ' 2003లో బహిర్గతపరచిన రహస్య పత్రాల్లో ఇది కూడా ఉంది. అయితే, ఇటీవలే ఇది వెలుగులోకి రావడంతో పాశ్చాత్య పత్రికలు, ప్రసార సాధనాల్లో పలు వ్యాఖ్యానాలతో కూడిన కథనాలు వెలువడ్డాయి. ధ్యానస్థితిలో సూక్ష్మశరీరయానం అనుభవాల గురించి ఆధ్యాత్మికవేత్తలు, యోగసాధకులు చెబుతుంటారు. దీనినే 'ఔటాఫ్ బాడీ ఎక్స్‌పీరియెన్స్' అంటున్నారు. గూఢచర్యంలో ఇలాంటి అనుభవాలను ఉపయోగించుకోవడం ఎలా అనేదానిపైనే మెక్‌డోనల్ పరిశోధన చేశారు. దీనిపై శాస్త్రవేత్తలు ఏమేరకు ఆత్మావలోకనం చేసుకుంటారో చూడాలి.

# మిట్టల్‌పై ఎందుకంత ప్రేమ?







నోటితో నవ్వి నొసటితో వెక్కిరించాడన్న సామెత విశాఖ ఉక్కు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరికి సరిగ్గా నప్పుతుంది. దశాబ్దాల పోరాటాల చరిత్ర కలిగిన వైజాగ్ స్టీల్‌ను ప్రైవేటుపరం చేసేందుకు మోడీ ప్రభుత్వం పన్నిన కుట్రలకు వ్యతిరేకంగా ఉద్యోగులు, కార్మికులు 1,400 రోజులకుపైబడి ఆందోళనలను హోరెత్తిస్తున్నారు. ఇప్పుడే బుధవారం ఢిల్లీలో ప్రధాని మోడీతో సమావేశమైన చంద్రబాబు, వైజాగ్ స్టీల్‌కు సమీపంలోనే అనకాపల్లి జిల్లాలో నెలకొల్పదలిచిన ఆర్సెల్లార్ మిట్టల్ ప్రైవేటు స్టీల్ సంస్థకు ముడి ఇనుప ఖనిజం కేటాయించాలని విన్నవించారు. ఆ వెంటనే కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామిని కలుసుకొని విశాఖ స్టీల్‌ను బలోపేతం చేయాలన్నారు. ఈ సంఘటన ప్రధాని వద్ద వైజాగ్ స్టీల్‌ను సిఎం కావాలనే విస్మరించారని అర్థం కావట్లేదా? విశాఖ ఉక్కును సొంత గనులు కేటాయించాలని, సెయిల్‌లో విలీనం చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. కాగా అసలు ఇప్పటికి భూమి కూడా కేటాయించని మిట్టల్ సంస్థకు నిరంతరాయంగా ఇనుప ఖనిజం అందుబాటు, ప్లాంట్ ఏర్పాటుకు అన్ని రకాల అనుమతులు కేంద్రం నుంచి కావాలంటున్న రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వానికి మిట్టల్‌పై ఎందుకంత మమకారం? వైజాగ్ స్టీల్‌పై ఎందుకు శీతకన్ను? ప్రైవేటీకరణను నిరసిస్తూ దాదాపు నాలుగేళ్లుగా నిర్వహిస్తున్న విశాఖ ఉక్కు కార్మికుల ఉద్యమం టిడిపి కూటమి సర్కారుకు తెలియనిది కాదు. ప్రైవేటీకరణను అడ్డుకుంటామని, వైజాగ్ స్టీల్‌ను రక్షిస్తామని ఎన్నికల్లో టిడిపి, మిత్ర పార్టీ జనసేన హామీ ఇవ్వగా, కూటమిలోని బిజెపి నోరు కట్టేసుకుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి ఆర్నెల్లుకాగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను కేంద్రంలోని మోడీ సర్కారు వదిలిపెట్టలేదు సరికదా ఫ్యాక్టరీని దెబ్బతీసేందుకు పలు దుశ్చర్యలకు తెరతీసింది. ఉత్పత్తిని తగ్గించేందుకు ఉద్యోగులను ఇంటికి పంపేందుకు నిరంతరాయంగా కుట్రలు చేస్తూనే ఉంది. పలు విభాగాలను మూసేయడమో, ఖాయిలా పెట్టడమో, ప్రైవేటీకరించడమో చేస్తోంది. మోడీ ప్రభుత్వం, సంస్థ యాజమాన్యం అనుసరిస్తున్న ఈ కుయుక్తులను కార్మికులు ఎదిరించి పోరాడుతున్నారు. కొన్నింటిని తాత్కాలికంగానైనా అడ్డుకోగలిగారు. సుమారు 26 వేల మంది పని చేస్తుండగా, వేలాది మందికి మూడు నెలల నుంచి వేతనాల్లేవు. వారి జీతభత్యాలనే పెట్టుబడిగా పెట్టి ప్లాంట్‌ను నడిపిస్తున్న దుర్మార్గం ప్రతిష్టాత్మక వైజాగ్ స్టీల్‌లో రాజ్యమేలడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సిగ్గుచేటు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రైవేటు పెట్టుబడుల వెంపర్లాటలో ఆర్సెల్లార్ మిట్టల్ పాట పాడుతోంది. ఇండిస్ట్రియల్ డెవలప్‌మెంట్ బోర్డు, కేబినెట్ సమావేశాల్లో మిట్టల్‌కు అధిక ప్రాధాన్యమిస్తోంది. భూముల బదలాయింపు, జిఎస్‌టి మినహాయింపు, విద్యుత్ రాయితీ, ఫీజుల మినహాయింపు, పెట్టుబడిసాయం, మంచినీరు, రోడ్లు, రైల్వే లైన్ల కల్పనకు సిద్ధమైంది. మరో వైపు ఆంధ్రుల హక్కు అయిన ప్రభుత్వరంగంలోని వైజాగ్ స్టీల్‌కు మాత్రం ఎలాంటి పన్నులు, విద్యుత్ రాయితీలు ఇవ్వట్లేదు. కనీసం మంచినీటి బిల్లుల వాయిదాకు సైతం ఇష్టపడట్లేదు. దీన్నిబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎవరి పక్షమో తెలుస్తుంది. ఎన్నికలకు ముందు టిడిపి ఇచ్చిన హామీల్లో విశాఖ స్టీల్‌కు ఇనుప గనుల కేటాయింపు, సెయిల్‌లో విలీనం, రూ.18 వేల కోట్ల ప్యాకేజి ముఖ్యమైనవి. అధికారంలోకి వచ్చి ఆరు మాసాలైనా ఆ హామీల ఊసు లేదు. కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వంలో చేరిన టిడిపి, కేంద్ర ప్రభుత్వం వైజాగ్ స్టీల్‌ను దెబ్బతీస్తున్నా మౌనం దాల్చడం రాజకీయ అవకాశవాదం అనిపించుకుంటుంది. వైజాగ్ స్టీల్ పరిరక్షణ బాధ్యత టిడిపి-జనసేనలది. కేవలం 243 మంది పని చేసే పోరుగున్న కర్ణాటకలోని విశ్వేశ్వరయ్య ఉక్కు ఫ్యాక్టరీకి మోడీ ప్రభుత్వం రూ.15 వేల కోట్ల ప్యాకేజి ఇచ్చింది. మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి చేసి ప్రైవేటీకరణ సహా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని నిర్వీర్యం చేసే అన్ని చర్యలనూ టిడిపి కూటమి సర్కారు అడ్డుకోవాలి. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడటమంటే ఇదే.

# కఠిన చట్టాలతోనే ప్రజారోగ్య పరిరక్షణ



మనిషికి ఔషధాలు ప్రాణావసరం. తయారీదారులకు ఇవి కామధేనువులు. వైద్యులకు కల్పతరువులు. ప్రజారోగ్య పరిరక్షణలో ఔషధ తయారీ పరిశ్రమలు, వైద్య, ఆరోగ్య సిబ్బంది కీలకపాత్ర పోషించాలి. ఔషధ నియంత్రణలో ప్రమాణాలన్నింటినీ నిర్దిష్టంగా పాటించాలి. అప్పుడే ప్రజారోగ్యానికి భద్రత. ఈ మూడింటి మధ్య అనుసంధానంలో ఎక్కడ లింకు తెగినా, అంతరాయాలేర్పడినా, వారు కట్టుదాటినా అది ప్రజారోగ్య వ్యవస్థనే కుప్పకూలుస్తుంది. అలాంటి పరిస్థితులిప్పుడు ఫార్మా రంగ ప్రమాదకర పోకడల వల్ల ఏర్పడుతోంది. ఇండియా, ఖతార్, యూకేలకు చెందిన నూతన అధ్యయన బృందం ప్రచురించిన ఒక నివేదికలోని అంశాలు భారత్ ఫార్మా రంగంలోని ప్రమాదకర పోకడలను తేటతెల్లం చేసింది. భారత్‌లో అనుమతులు లేని, నిషేధించిన 'స్థిర మోతాదు మిశ్రమం' (ఫిక్స్ డోస్ కాంబినేషన్'-ఎఫ్‌ఎసీ)తో కూడిన యాంటీబయోటిక్స్ అమ్మకాలు అపరిమితంగా ఉన్నాయని ఆ పరిశోధనా బృందం ఆందోళన వ్యక్తం చేసింది. ఫార్మా ఎస్టీసీ డేటా ప్రకారం 2020లో 60.5 శాతం ఎఫ్‌ఎసీ బయోటిక్స్ (239 ఫార్ములేషన్) అనుమతులు లేనివి. మరో 9.9 శాతం (39 ఫాద్యులేషన్) నిషేధించి నప్పటికీ.. అమ్మకాలు జరుగుతూనే ఉన్నాయి. . వీటిలో అతి ప్రమాదకరమైన యాంటీ బయాటిక్స్, వీటిలో అధిక మోతాదులో యాంటీ బ్యాక్టీరియల్ మైక్రో బయోలైన్ నిరోధకాలు ('ఏఎంఆర్) ఉన్నాయి. ఈ ఎఫ్‌ఎసీ అనేది ఒకటికి మించిన స్థిర మోతాదు మిశ్రమం. ఇలాంటి సమ్మిళిత ఔషధాలవల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఎక్కువగా ఉంటున్నాయి. ఈ కారణంగా ఎఫ్‌ఎసీల ఉత్పత్తికి శాస్త్రీయ, నిర్ణీత అనుమతుల ప్రక్రియ సంక్లిష్టం అవుతున్నది. అయితే, మనదేశంలో ఈ పరిశ్రమకు ఈ ఎఫ్‌ఎసీ ఎంతో ఇష్టమైంది. కాసులు కురిపించే కల్పతరువు. ప్రజారోగ్యాన్ని ఆ పరిశ్రమలు పెద్దగా పట్టించుకోవు. ఔషధాల ఉత్పత్తి ధరల నియంత్రణలో విధానాలు, లోపాలు పరిశ్రమల యాజమాన్యాలకు తెలుసు. మనదేశంలో డ్రగ్ ప్రైస్ కంట్రోల్ ఆర్డర్ అనే చట్టం మందుల ధరలను నిర్దేశిస్తుంది. డీపీసీఓ పరిధిలో ఈ 'స్థిర డోస్ కాంబినేషన్' లేదు. ఈ అవకాశాన్ని ఈ రంగం ఉపయోగించుకుంటోంది. తమకు తోచిన కాంబినేషన్లలో ఎఫ్టీసీలను ఉత్పత్తి చేసి మార్కెట్ లోకి జొప్పిస్తోంది. ఎంత ముప్పు ఏర్పడినా విచారణకు ఆస్కారం ఉండదు. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ 1940 ఉన్నప్పటికీ, మహా అయితే మార్కెట్లో శాంపిల్స్ తీస్తే వాటిని నాణ్యత పరీక్షల కోసం తిరిగి తయారీదారులకే పరీక్ష నిమిత్తం పంపుతారు. ఏతావాతా వారి ఉత్పత్తులకు వాళ్లే తయారీ, పంపిణీ, శాంపిల్స్ తనిఖీ ప్రమాణాలన్నిటికి వారే సర్వాధికారులు. ఈ ఎఫ్‌ఎసీల ఉత్పత్తివల్ల ఆయా పరిశ్రమలకు మరో ప్రయోజనం ఉంది. వాటి ధరలను ఆయా సంస్థలు తమ ఇష్టానుసారం నిర్ణయించుకోవచ్చు. దండుకోవచ్చు. ఇలా రోగులను ఆరోగ్యపరంగానూ, ఆర్థికంగానూ పీల్చిపిప్పి చేస్తున్నారు. దీనిపై 1978లోనే మొదటి ప్రభుత్వ అధ్యయన కమిటీ అధ్యయనం చేసి సమస్య ఉన్నట్లు అంగీకరించింది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ 1940 ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి డ్రగ్స్ భద్రత, నాణ్యతకు సంబంధించి ఇండియాలో అమ్మకాలపై 1982 వరకూ ఎలాంటి నియంత్రణా లేదు. స్టేట్ డ్రగ్ కంట్రోలర్స్ ఆధీనంలో ఆయా రాష్ట్రాల్లో డ్రగ్స్ తయారీ లైసెన్స్, నాణ్యత ప్రమాణాలు వగైరాలు ఉండేవి. అయితే 1982లో మన పార్లమెంటు చట్టం చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వానికి అధికారాలు సంక్రమించాయి. అవి రోగ నివారణలో (థెరపీయూటిక్ వాల్యూ) న్యాయబద్ధంగా లేకుంటే వాటి తయారీని బహిష్కరించాలనేది. అనంతరం 1988లో కేంద్ర ప్రభుత్వం నిబంధనలను సవరించింది. నూతన డ్రగ్స్ తయారీలో కావలసిన, ఉండాల్సిన అవసరమైన షరతులు విధించింది. దీని పరిధిలోకి ఎఫ్‌ఎసీలను తెచ్చింది. భద్రతకు సంబంధించిన ఆధారాలు, డ్రగ్స్ లోని మూలకాల పనితీరులాంటి వివరాలను 'డ్రగ్స్ కంట్రోల్ జనరల్ ఆఫ్ 'ఇండియా' (డీజీసీఐ)కి సమర్పించాలి. దీని ప్రకారం స్టేట్ డ్రగ్ కంట్రోలర్స్ కొత్త డ్రగ్స్ తయారీ లైసెన్సు ఇవ్వరాదు. అవి డ్రగ్ కంట్రోల్ జనరల్ ఆఫ్ ఇండియా వారి భద్రత, నిర్దేశిత ప్రయోగాల అనంతరం సత్ఫలితాల్ని బట్టి డ్రగ్ కంట్రోల్ జనరల్ ఆఫ్ ఇండియా ప్రమాణాల అనుమతి మేరకే ఉత్పత్తి చేయాలి. చట్టం ఇంత స్పష్టంగా ఉన్నప్పటికీ %ొ%డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా తయారీ లైసెన్సులివ్వనప్పటికీ, స్టేట్ డ్రగ్స్ కంట్రోలర్స్ లైసెన్సులు ఇవ్వడం ఆశ్చర్యకరం.. వాస్తవానికి ఆయా చట్టాలను, నియమాలను ఉల్లంఘించినప్పుడు. డీసీజీఐ అనుమతి పొందకుండా ఉత్పత్తి చేసిన పరిశ్రమలను సాంకేతికంగా విచారించవచ్చు. ఈ క్రిమినల్ నేరాలన్నింటినీ. విచారించడానికి, తగు రీతిలో శిక్షించడానికి బదులు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోంది పైపెచ్చు చట్టంలోని సెక్షన్ 26వ సెక్షన్ అడ్డం పెట్టుకుని వీటి తయారీ బహిష్కరణకు అడ్డుతగులుతున్నది. వాస్తవానికి 2020లో 239 ఎస్జీసీ ఔషధాలకు అనుమతి లేకుండానే ఉత్పత్తి చేసినట్లు ఈ అధ్యయనం పేర్కొంది. ఈ సమస్య ఆరంభమైన 42 సంవత్సరాల తర్వాత కూడా డ్రగ్ నియంత్రణ చట్టం నిరుపయోగంగా ఉండటం బాధాకరం. ఇప్పటికైనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలి, ఆంక్షలు, నిబంధనల బంధనాలు వేయాలి. ప్రజారోగ్యం రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి. అందుకు తగ్గట్టు చట్టాలను కఠినతరం చేయాలి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com